www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ఆదివారం | 27-8-2017 | పేజీలు: 18 + 20 + 36 పేజీల ఆదివారం అనుబంధం | వెల: రూ.6.00 | సంపుటి: 58 సంచిక: 132 | శ్రీహేవళంబినామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షరుతువు, భాద్రపద, శుక్లపక్షం; తిథి: షష్ఠి రా. 10.42 తదుపరి సప్తమి; నక్షత్రం: స్వాతి సా. 5.45 తదుపరి విశాఖ; వర్జ్యం: రా. 11.55-1.41; దుర్ముహూర్తం: సా. 4.50-5.40; అమృతఘడియలు: ఉ. 8.15-9.59; రాహుకాలం: సా. 4.30-6.00; సూర్యోదయం: 6.05; సూర్యాస్తమయం: 6.30 | విజయవాడ సిటీ

Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tanuku | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad | Bangalore and Chennai

www.andhrajyothy.com
విజయవాడ సిటీ

ఆంధ్రజ్యోతి

ఆదివారం 27-8-2017



గుర్మీత్‌సింగ్ బాబా దోషే!

2002 నాటి అత్యాచారం కేసులో సీబీఐ కోర్టు తీర్పు.. రేపు శిక్ష ఖరారు



గుర్మీత్ భక్తుల ఆగ్రహ జ్వాలకు కాలిపోతున్న వాహనాల్లో తన బుల్లెట్‌ను కాపాడుకునే ప్రయత్నంలో ఓ యువకుడు; (పై చిత్రంలో) గుర్మీత్‌బాబాకు మద్దతుగా కర్రలు పట్టుకుని భారీ ఎత్తున రోడ్లపైకి వచ్చిన మహిళలు

భక్తుల విధ్వంసకాండ

- పంచకులలో గుర్మీత్ అనుచరుల వీరంగం
- 36 మంది మృతి.. 250 మందికి గాయాలు
- వందలాది కార్లు, మోటారు సైకిళ్లు దహనం
- అగ్నికి ఆహుతైన రెండు రైల్వే స్టేషన్లు
- అట్టుడికిన పంజాబ్, హరియాణా.. కర్ఫ్యూ
- ఢిల్లీ, యూపీ, రాజస్థాన్‌లకూ పాకిన హింస
- పోలీసుల కాల్పులు.. రంగంలోకి సైన్యం

మోదీ ఏం చేస్తున్నారు?

- ఆయన బీజేపీకి కాదు.. దేశానికి ప్రధానమంత్రి
- హరియాణా భారత్‌లో భాగం కాదా?
- హింసకు హరియాణా సర్కారే కారణం!
- రాజకీయ లబ్ధి కోసం పంచకులను తగలబెట్టేశారు
- గుర్మీత్‌కు దాసోహమన్నారు.. హైకోర్టు ఆగ్రహం

16,17

పుల్వామా పోలీస్ లైన్స్‌పై దాడి

పాకిస్థాన్ ఫిదాయీల ఘాతుకం

8 మంది జవాన్లు బలి

ఎదురుదాడిలో ముగ్గురు ఉగ్రవాదులు హతం

సరిహద్దులో ముగ్గురు పాక్ రేంజర్ల కాల్చివేత



ఉగ్రవాదుల దాడి సందర్భంగా పుల్వామా రహదారిపై సాయుధ జవాన్లు

శ్రీనగర్, ఆగస్టు 26: పాకిస్థాన్ ఉగ్రవాదులు మరోసారి బరితెగించారు. జమ్మూకశ్మీరు రాజధాని శ్రీనగర్‌కు 25 కిలోమీటర్ల దూరంలోని పుల్వామా జిల్లా కేంద్ర పోలీసు కార్యాలయంపై శనివారం ఆత్మాహుతి దాడికి పాల్పడ్డారు. దాడిలో నలుగురు సీఆర్‌పీఎఫ్ జవాన్లు సహా ఎనిమిది మంది భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. పోలీసుల ఎదురుదాడిలో మొత్తం ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. దాడి జరిగిన సమయంలో

మిగతా 11వ పేజీలో...



దారికి ఇరువైపునా జాతీయ జెండాలు చేతబట్టి వెంకయ్యకు ప్రజల స్వాగతం

ఈ నేలను మరవను

రాజకీయాలు చేయను.. అభివృద్ధి చేస్తా

- స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లైనా దేశంలో ఆకలి, అవిద్య తగ్గలేదు
- చట్టసభలపై ప్రజల్లో అసంతృప్తి.. చర్చలతో ఔన్నత్యాన్ని పెంచాలి
- ఉపరాష్ట్రపతి వెంకయ్య పిలుపు.. అమరావతిలో అపూర్వ సన్మానం
- ఎన్నటికీ మరవలేను: వెంకయ్య.. ఇకపైనా ఆశీస్సులుండాలి: బాబు
- జయహో వెంకయ్య.. లక్ష జాతీయ జెండాలతో అపూర్వ స్వాగతం

15

తెలుగు బిడ్డ వెంకయ్యకు అమరావతి అపూర్వ స్వాగతం పలికింది. ఉప రాష్ట్రపతి హోదాలో తొలిసారి వచ్చిన ఆయనకు జనం నీరాజనాలు పలికారు. 26 కిలోమీటర్ల మేర దారిపొడవునా నిలిచి ఘనంగా స్వాగతించారు. రాజధాని అమరావతిలో ప్రభుత్వం అపూర్వ రీతిలో పౌర సన్మానం చేసి, సత్కరించింది. జన స్పందన చూసి వెంకయ్య మురిసిపోయారు.



శనివారం కాకినాడలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు

బాహుబలులుగా మారండి

- అభివృద్ధి నిరోధకులకు ఓటుతో బుద్ధి చెప్పండి
- కాకినాడ ప్రజలకు బాబు పిలుపు.. జగన్ తీరుపై ఫైర్
- కాపులకు త్వరలోనే న్యాయం చేస్తానని ఉద్ఘాటన

14

నంద్యాలలో ఓట్ల లెక్కింపు రేపే 6

నేటి కల్లా అల్పపీడనం! 3

> ఎప్పుడుపడితే అప్పుడు, ఎలా పడితే అలా మూడుసార్లు తలాక్ అని చెప్పి విడాకులు ఇవ్వవచ్చునని ముస్లింలు పరమ పవిత్ర గ్రంథంగా భావించే ఖురాన్‌లో పేర్కొనలేదని సుప్రీం కోర్టు విచారణ సందర్భంగా మరోమారు రుజువైంది. అయినా పురుషాధిక్య సమాజంగా చెల్లుబాటు అవుతున్న ముస్లింలలో మహిళలకు ట్రిపుల్ తలాక్ పేరిట అన్యాయం చేస్తున్నారు. అదేమని ప్రశ్నించే వారిని ఖురాన్‌లో చెప్పారంటూ బుకాయిస్తూ వచ్చారు.




■ ఆర్కే RK

కొత్తపలుకు

> క్రైస్తవ మతాన్నే తీసుకుందాం. హిందువులలో పేదరికంలో ఉన్నవారిని గుర్తించి వారికి డబ్బులు ఇచ్చి క్రైస్తవ మతంలోకి మారుస్తున్నారు. ఇలా చేయడం వల్ల మతవ్యాప్తి చేస్తున్న వారికి ఉపాధి లభిస్తోంది. మత మార్పిడికి గురైన వారు ఎప్పుడైనా తిరిగి పాత మతంలోకి వెళ్లిపోతారేమోనన్న భయంతో వారిలో పూర్వ మతంపై ద్వేషం నూరిపోస్తుంటారు. ఈ కారణంగానే హిందూ మతం నుంచి క్రైస్తవ మతంలోకి మారినవాళ్లు హిందూ దేవుళ్లను, ప్రసాదాలను ద్వేషిస్తుంటారు.

గురువులకో దండం!

డేరా సచ్చా సౌదా సంస్థ అధిపతి గుర్మీత్ రామ్ రహీం సింగ్ తన శిష్యురాళ్లు ఇద్దరిపై అత్యాచారానికి పాల్పడ్డారని సీబీఐ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి నిర్ధారించడంతో పంజాబ్, హరియాణాలలో అల్లర్లు చెలరేగాయి. ఈ అల్లర్లలో 30 మందికి పైగా మరణించగా, కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులు కాలి బూడిద అయ్యాయి. ఈ సందర్భంగా టీవీ చానెళ్లలో ప్రసారం అయిన దృశ్యాలు చూసిన వారికి మనుషులు ఇంత దుర్బలురుగా ఎందుకు మారతారో అన్న ఆవేదన కలుగక మానదు. దేవుడైనా, మతమైనా మనలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించడానికి దోహదపడాలే గానీ, మూఢ విశ్వాసాలను ప్రోత్సహించడానికి కాదు. దేవుడు, మతం పేరిట కొంత మంది సాగిస్తున్న అరాచకాలకు బలవుతున్నవారు కూడా మనుషులే! ఆత్మ విశ్వాసం ఉండాల్సిన చోట మూఢ విశ్వాసం ప్రవేశిస్తే ఇలాంటి అల్లర్లే జరుగుతుంటాయి. డేరా సచ్చా సౌదా అధిపతి గుర్మీత్‌సింగ్ రామ్‌రహీం గురించి పంజాబ్, హరియాణ ప్రజలకు తప్ప మిగతా రాష్ట్రాల ప్రజలకు పెద్దగా తెలియదు. 1948లో మస్తానా బెలూచిస్థానీ అనే గురువు డేరా సచ్చా సౌదాను నెలకొల్పాడు. ఆయన బోధనలతో ప్రభావితులైన లక్షలాది మంది ప్రజలు ఇందులో చేరారు. కుల వివక్షకు అతీతమైన డేరా సచ్చా సౌదాలో పేద ధనిక అన్న తేడా కూడా ఉండదు.. అందరూ సమానమే! పంజాబ్, హరియాణలలో అగ్రకుల ఆధిపత్యం ఎక్కువ కాబట్టి సహజంగానే దళితులు, వెనుకబడిన వర్గాలు అధిక సంఖ్యలో ఈ సంస్థలో చేరారు. ఇందులో చేరిన సభ్యులకు సబ్సిడీతో కూడిన ఆహారాన్ని అందిస్తారు. ప్రాణాంతక వ్యాధులకూ ఇక్కడ ఉచితంగా చికిత్స జరుగుతుంది. ఇలాంటి ఎన్నో అంశాల రీత్యా సంస్థ పట్ల అత్యధిక ప్రజానీకం ఆకర్షితులయ్యారు. లౌకిక వాదం, సమానత్వాన్ని ప్రచారం చేయడంతో పాటు భౌతిక సంపదను ప్రోత్సహించకూడదు– ఆమోదించకూడదు అన్న లక్ష్యాలతో ఏర్పాటైన డేరా సచ్చా సౌదా సంస్థకు గుర్మీత్‌సింగ్ రామ్‌రహీం ప్రస్తుతం మూడవ అధిపతిగా ఉన్నారు. సంస్థ లక్ష్యాలతో సంబంధం లేకుండా ఈయనగారి జీవితం సాగుతూ వచ్చింది. భౌతిక సంపదకు దూరంగా ఉండటం సంస్థ లక్ష్యాలలో ఒకటి కాగా, గుర్మీత్ సింగ్ మాత్రం సంపద ప్రదర్శనకు ప్రాధాన్యం ఇచ్చేవారు. నిన్నటికి నిన్న కోర్టుకు వెళ్లడానికి 200 కార్లతో ర్యాలీగా బయలుదేరారు. వంటి మీద బంగారు ఆభరణాలు ధరించడం అంటే భౌతిక సంపద పట్ల మక్కువ పెంచుకోవడం అన్న మాటే కదా! ఇలాంటి గురువుకు కూడా లక్షల సంఖ్యలో అనుచరులు ఉండటం ఆశ్చర్యం కలిగిస్తుంది. తన వద్ద శిష్యురాళ్లుగా ఉన్న ఇద్దరిపై గుర్మీత్ సింగ్ అత్యాచారానికి పాల్పడ్డారన్న ఆరోపణలను సీబీఐ ప్రత్యేక కోర్టు శుక్రవారంనాడు నిర్ధారించింది. ఈ నేరానికి శిక్ష ఇంకా ఖరారు కావలసి ఉంది. తమ గురువుగారిని నేరస్తుడిగా నిర్ధారించడంతోనే శిష్య బృందం పూనకం వచ్చినట్టు ఊగిపోతూ దాడులకు పాల్పడింది. ఆయనగారికి శిక్ష ప్రకటిస్తే ఇంకెంత విధ్వంసం సృష్టిస్తారో తెలియదు. గుర్మీత్ సింగ్ ఏమి బోధిస్తున్నారని ఆయనకు ఇన్ని లక్షల మంది శిష్యులు ఉన్నారో తెలియదు. దేవుడి పేరు చెప్పి వెధవ వేషాలు వేయడం మన దేశంలో చాలామంది చేస్తున్నారు. వారిలో గుర్మీత్ సింగ్ పాపం ఇప్పుడు పండింది. భౌతిక సంపద పట్ల మక్కువ పెంచుకోవద్దని స్వాములైనా, సన్యాసులైనా, గురువులైనా బోధించాలి. కానీ ఆచరణలో అందుకు విరుద్ధంగా జరుగుతున్నది. ఎవరి వద్ద సంపద ఎక్కువగా ఉంటున్నదో వారే గొప్ప స్వామిగా, గురువుగా చలామణి అవుతున్నారు. ఆధ్యాత్మికతత్వాన్ని బోధించవలసినవారు మౌలిక సూత్రాన్ని విస్మరించి విలాస జీవితాలకు అలవాటు పడుతున్నారు. గురువులు, స్వాములు చేయవలసింది మనుషులలో సత్ప్రవర్తనను ప్రోత్సహించడమే కదా! అలాంటివారే కామ క్రోధ మద మాత్సర్యాలకు బానిసలవుతున్నారు. ఒకవైపు శిష్య బృందం– మరోవైపు సంపద పెరిగిపోవడంతో తామే దేవుళ్లమన్న భావనకు లోనవుతున్నారు. దీని ఫలితమే జరుగుతున్న అనర్థాలు. గుర్మీత్ సింగ్ పట్ల అన్ని లక్షల మంది ఎందుకు ఆకర్షితులయ్యారో తెలియదు. ఆయనేమీ దేవుడు కాదు. అతీంద్రియ శక్తులు ఉన్నట్లు కూడా దాఖలాలు లేవు. దైవత్వం ఉన్నవాడు అయితే ఏమి జరుగుతుందో ముందుగానే తెలియాలి కదా! లైంగిక నేరారోపణపై తనకు శిక్ష పడబోతున్నదన్న విషయాన్ని ముందుగానే తెలుసుకోలేకపోయిన ఈయన గారికి అన్ని లక్షల మంది శిష్య బృందం ఏమిటో అర్థం కాదు. న్యాయస్థానం విధించబోయే శిక్షకు గురవుతున్న గురువు తమను ఏమి కాపాడతారన్న ప్రశ్న కూడా ఆ శిష్య గణంలో కలుగకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. బలహీనతలు ఉన్న చోటే దోపిడీ కూడా ఉంటుంది. ఆ స్కీమ్‌లు, ఈ స్కీమ్‌లు పేరిట పలువురు మోసపోవడాన్ని మనం చూస్తూనే ఉన్నాం. చుక్క చెమట చిందించకుండా ఉన్న పళాన కోట్లు వచ్చిపడాలన్న స్వార్థం ఉన్నప్పుడు దాన్ని అలుసుగా తీసుకుని మోసం చేసేవారు ఉండకుండా ఎలా ఉంటారు? అలాగే ఫలానా దేవుడిని నమ్ముకుంటే, ఫలానా స్వామి దగ్గరకు వెళితే మంచి జరుగుతుందని అంటారు. ఇక్కడ మంచి అంటే లాభం. దేవుడు ఎక్కడైనా దేవుడే కదా! ఫలానా గుడి మాత్రమే ప్రశస్తమైనది ఎలా అవుతుంది? ఫలానా గుళ్లో ఉన్న దేవుడు చాలా పవర్‌ఫుల్ అని కూడా అంటారు. ఒకే దేవుడు ఒకచోట పవర్‌ఫుల్‌గా, మరోచోట బలహీనుడిగా ఎందుకుంటాడన్న ఆలోచన మనకు రాదు. ఎందుకంటే ఏదో లాభం కలుగుతుందన్న స్వార్థం మనలో ఉన్నందునే పవర్‌ఫుల్ దేవుళ్ల దగ్గరకే వెళతాం. అలాగే స్వాములు, గురువులు కూడా! శిష్యులకు ఎంతో కొంత లాభం చేకూర్చినప్పుడే స్వాములు, గురువుల పరపతి పెరుగుతూ ఉంటుంది. ఈ మొత్తం వ్యవహారంలో ఉభయపక్షాలకు లాభాపేక్షే ఉంటుంది. గుళ్లు– గోపురాలకు పాపులారిటీ పెరిగేకొద్దీ భక్తుల తాకిడి ఎక్కువై ఆదాయం పెరుగుతుంది. దీంతో పాలకవర్గాలకు సౌఖ్యాలు పెరగడంతో పాటు పరపతి కూడా పెరుగుతుంది. అలా పెరిగిన పరపతిని వ్యక్తిగత ప్రయోజనాలకు వాడుకుంటారు. తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ పదవి కోసం పలువురు పోటీపడటాన్ని మనం చూస్తున్నాం. వీళ్లల్లో పలువురు స్వామివారి సేవ కోసం కాకుండా, ఆ పదవి ద్వారా తమ వ్యక్తిగత పరపతిని పెంచుకుని తద్వారా లాభపడాలన్న ఉద్దేశంతోనే ఈ పదవిని కాంక్షిస్తున్నారు. గతంలో టీటీడీ చైర్మన్‌గా పనిచేసిన ఒకాయన ఉత్తరాదికి చెందిన పారిశ్రామికవేత్తలు, ఢిల్లీకి చెందిన ఉన్నతాధికారులు వచ్చినప్పుడు దగ్గరుండి మరీ దర్శనం చేయించి, వారి మనస్సులు చూరగొనేవారు. ఆ తర్వాత వ్యక్తిగత పైరవీలు చేసుకునేవారు. ఇందులో దైవ చింతన ఎక్కడుంది? అందుకే 'దేవుడు చేసిన మనుషుల్లారా... మనుషులు చేసిన దేవుళ్లారా' అనే పాటను ఎప్పుడో మహాకవి శ్రీశ్రీ 'దేవుడు చేసిన మనుషులు' సినిమా కోసం రాశారు. భక్తులు లేని గుళ్లు, శిష్యులు లేని స్వాములు– గురువులు వెలవెలబోతుంటారు. డేరా సచ్చా సౌదా అధిపతి గుర్మీత్ సింగ్ కూడా ఈ కోవకు చెందినవాడే! ఈయనగారు ఏకంగా రెండు చిత్రాలు నిర్మించి వాటిల్లో తానే హీరోగా నటించారు కూడా! సంస్థ లక్ష్యాలకు దూరంగా ఇలాంటి వికారాలు కలిగి ఉన్న వ్యక్తికి ఇన్ని లక్షల మంది శిష్యులు ఉండటం ఏమిటో అర్థం కాదు. ఇంట్లో వారికి ఏమైనా జరిగితే కొద్దిసేపు బాధపడి మర్చిపోయే మనుషులు తాము నమ్మే మతం కోసం, గురువుల కోసం మాత్రం చంపడానికైనా, చావడానికైనా సిద్ధపడటం విషాదం!



> దేవుడి పేరు చెప్పి వెధవ వేషాలు వేయడం మన దేశంలో చాలామంది చేస్తున్నారు. వారిలో గుర్మీత్ సింగ్ పాపం ఇప్పుడు పండింది. భౌతిక సంపద పట్ల మక్కువ పెంచుకోవద్దని స్వాములైనా, సన్యాసులైనా, గురువులైనా బోధించాలి. కానీ ఆచరణలో అందుకు విరుద్ధంగా జరుగుతున్నది. ఎవరివద్ద సంపద ఎక్కువగా ఉంటున్నదో వారే గొప్ప స్వామిగా, గురువుగా చలామణి అవుతున్నారు. ఆధ్యాత్మిక తత్వాన్ని బోధించవలసినవారు మౌలిక సూత్రాన్ని విస్మరించి విలాస జీవితాలకు అలవాటు పడుతున్నారు.

■ మాయమైపోతారు జాగ్రత్త!

శాస్త్రాలు, మత గ్రంథాలకు వక్రభాష్యం చెప్పి బతికేయడం మన దేశంలో మామూలు విషయమైపోయింది. సాంఘిక దురాచారాలన్నీ ఇందులోంచి వచ్చినవే! ఇలాంటివి అన్ని మతాలలోనూ ఉంటాయి. మనుషులలో ఉండే బలహీనతలతో మత గురువులు అనేవారు ఆడుకుంటుంటారు. ట్రిపుల్ తలాక్ వ్యవహారం కూడా ఇందులో భాగమే! ఎప్పుడుపడితే అప్పుడు, ఎలా పడితే అలా మూడుసార్లు తలాక్ అని చెప్పి విడాకులు ఇవ్వవచ్చునని ముస్లింలు పరమ పవిత్ర గ్రంథంగా భావించే ఖురాన్‌లో పేర్కొనలేదని సుప్రీంకోర్టు విచారణ సందర్భంగా మరోమారు రుజువైంది. అయినా పురుషాధిక్య సమాజంగా చెల్లుబాటు అవుతున్న ముస్లింలలో మహిళలకు ట్రిపుల్ తలాక్ పేరిట అన్యాయం చేస్తున్నారు. అదేమని ప్రశ్నించే వారిని ఖురాన్‌లో చెప్పారంటూ బుకాయిస్తూ వచ్చారు. విడాకులు అనేవి భార్యాభర్తల పరస్పర అంగీకారంతోనే జరగాలి. అట్లాంటిది ఏకపక్షంగా పురుషులు మాత్రమే విడాకులు ఇస్తున్నట్టు ప్రకటించడం చెల్లదని సుప్రీంకోర్టు చక్కటి తీర్పు ఇచ్చింది. ఈ తీర్పుతో ముస్లిం మహిళలకు ఎంతో ఊరట లభించినట్లయ్యింది. ఏ మతమైనా మనుషుల హితం కోరేదిగానే ఉండాలి. మతం పేరిట సాంఘిక దురాచారాలను ప్రోత్సహించేవారు అప్పుడూ, ఇప్పుడూ, ఎప్పుడూ ఉంటారు. హిందూ మతంలో కూడా ఇలాంటి దురాచారాలు ఎన్నో ఉండేవి. ఉంటున్నాయి. ఒకప్పుడు కన్యాశుల్కం, సతీ సహగమనం వంటి దురాచారాలు ఉండేవి. డబ్బున్న వృద్ధులు ముక్కుపచ్చలారని బాలికల తల్లిదండ్రులకు కన్యాశుల్కం పేరిట ఎదురు కట్నం ఇచ్చి పెళ్లి చేసుకునేవారు. కాలక్రమంలో హిందూ మతంలో ఈ రెండు దురాచారాలూ అంతమయ్యాయి. ఇప్పుడు హైదరాబాద్ పాతబస్తీకి చెందిన పేద ముస్లిం కుటుంబాలలో బాలికలను అరబ్ షేక్‌లుగా చలామణి అవుతున్న వృద్ధులు డబ్బు ఇచ్చి పెళ్లి పేరిట కొనుగోలు చేస్తున్నారు. పేదరికం, అవిద్య ఉన్నచోట ఇలాంటి దురాచారాలు, మూఢ నమ్మకాలు ఉంటూనే ఉంటాయి. ఇందుకు ఏ మతం కూడా మినహాయింపు కాదు. ఉదాహరణకు క్రైస్తవ మతాన్నే తీసుకుందాం. హిందువులలో పేదరికంలో ఉన్నవారిని గుర్తించి వారికి డబ్బులు ఇచ్చి క్రైస్తవ మతంలోకి మారుస్తున్నారు. ఇలా చేయడం వల్ల మతవ్యాప్తి చేస్తున్నవారికి ఉపాధి లభిస్తోంది. మత మార్పిడికి గురైనవారు ఎప్పుడైనా తిరిగి పాత మతంలోకి వెళ్లిపోతారేమోనన్న భయంతో వారిలో పూర్వ మతంపై ద్వేషం నూరిపోస్తుంటారు. ఈ కారణంగానే హిందూ మతం నుంచి క్రైస్తవ మతంలోకి మారినవాళ్లు హిందూ దేవుళ్లను, ప్రసాదాలను ద్వేషిస్తుంటారు. విదేశాలకు చెందిన క్రైస్తవులు మాత్రం ఇవేమీ పట్టకుండా హిందూ దేవాలయాలను సందర్శించుకుని పూజలు కూడా చేస్తారు. హిందూ దేవుడిని పూజించినా, దర్శించుకున్నా, ప్రసాదం తిన్నా పాపం తగులుతుందని ఇక్కడివాళ్లు కొత్తగా మతం మార్చుకున్నవారికి నూరిపోస్తుంటారు. కేన్సర్ వంటి రోగాలు కూడా ఏసు ప్రభువు దయతో నయం అవుతాయని ప్రచారం చేస్తుంటారు. అదే నిజమైతే క్రైస్తవ మతాన్ని ఆచరించే పాశ్చాత్య దేశాలలో ఆసుపత్రులు ఉండకూడదు కదా! మతంమత్తులో చిక్కుకున్న వారికి ఈ విచక్షణ ఉండదు. హిందూ మతంలో కూడా మంత్రాలతో రోగాలు నయం చేస్తామనే వాళ్లు, వారిని నమ్మి ప్రాణాలు పోగొట్టుకుంటున్న వారిని చూస్తున్నాం. 14 వందల సంవత్సరాల క్రితం ఇస్లాం మతం లేదు. 2017 సంవత్సరాల క్రితం క్రైస్తవ మతం లేదు. కొన్ని వేల సంవత్సరాల వెనక్కి వెళితే హిందూ మతం లేదు. మతాలను, దేవుళ్లను మనమే సృష్టించుకున్నాం. మనల్ని దేవుడు సృష్టించాడో లేదో తెలియదు. మనుషులలో సత్ప్రవర్తనను పెంపొందించడానికే మతాలు, శాస్త్రాలు, ఆచారాలు పెట్టి ఉంటారు. కాలక్రమంలో వాటికి వక్ర భాష్యాలు చెప్పేవారు పుట్టుకువచ్చారు. క్రైస్తవ మతంతో విభేదించినవారే ఇస్లాం మతాన్ని సృష్టించారని చెబుతారు. అందుకే కాబోలు ఈ రెండు మతాలకు చెందినవారి పేర్లలో కొన్నింటికి సారూప్యత ఉంటుంది. ఇబ్రహీం– అబ్రహాం, జాన్– జానీ వంటివి మచ్చుకు కొన్ని. ఏ మతంలోనైనా దాన్ని ఆచరించే వారి సంఖ్య పెరిగేకొద్దీ ఆధిపత్యం కోసం కొత్త వర్గాలు ఏర్పడతాయి. హిందూ మతంలో శైవులు, వైష్ణవులు ఉన్నట్టుగానే, క్రైస్తవ మతంలో రోమన్ క్యాథలిక్కులు, ప్రొటెస్టెంట్లు– ఇస్లాంలో షియాలు– సున్నీలు వంటి తెగలు ఏర్పడటం ఇందుకు నిదర్శనం! మత గ్రంథాలను రూపొందించినవారికి ఏ దురుద్దేశాలూ లేవు. విశ్వ మానవాళి సౌభ్రాతృత్వాన్నే ఆయా మత గ్రంథాలు ఆకాంక్షించాయి. కాల క్రమంలో మత పెద్దలుగా చెప్పుకొనేవారు రకరకాల దురాచారాలను, క్రతువులను ఆచరణలోకి తీసుకొచ్చారు. లింగ వివక్ష కూడా ఇందులో భాగమే! తెలుగునాట ఇటీవలి కాలంలో భక్తి అనేది వ్యాపారంగా మారిపోయింది. ఇదివరకు ఎన్నడూ లేని కొత్త కొత్త పూజా విధానాలను పుట్టించారు. రంగు రంగుల దుస్తులలో స్వాములు తయారవుతున్నారు. దీక్షలను సృష్టించారు. మనం మర్చిపోయిన యజ్ఞయాగాదులకు మళ్లీ పురుడు పోశారు. ఇదివరకు పెళ్లిళ్లలో ఒకే బ్రాహ్మణుడు పెళ్లి జరిపించేవాడు. ఇప్పుడు ఆర్థిక స్తోమత ఉన్నవారు డజన్ల కొద్దీ బ్రాహ్మణులతో పెళ్లిళ్లు జరిపిస్తున్నారు. పెళ్లి చేసుకుంటున్నవారికి గానీ, పెళ్లికి వచ్చిన వారికి గానీ సదరు బ్రాహ్మణులు చదివే మంత్రాలు అర్థం కూడా కావు. పెళ్లి అనేది ఇప్పుడు ఆడంబరం అయ్యింది. ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తా జిల్లాలలో ఎప్పుడుచూసినా ఏదో ఒకచోట క్రైస్తవ ప్రార్థనా కూటములు జరుగుతుంటాయి. పాశ్చాత్య దేశాలలో మాత్రం ఇలాంటి కూటములు పెద్దగా జరగవు. రాజ్య విస్తరణ కాంక్ష వలె మత విస్తరణ కాంక్ష కూడా పెరిగిపోతోంది. వీటన్నింటి వెనుక ఎవరి ప్రయోజనాలు వారికి ఉన్నాయి. రాముడు గానీ, క్రీస్తు గానీ, అల్లా గానీ తమను మాత్రమే ఆరాధించాలని చెప్పలేదు. ఆ మాటకొస్తే తాము దేవుళ్లమవుతామన్న విషయం వారికే తెలిసి ఉండదు. ఫలానా గుడికి, ఫలానా మసీదుకు, ఫలానా చర్చికి వెళితే మేలు జరుగుతుందనడం వెనుక ఎవరివో వ్యక్తిగత ప్రయోజనాలు ఇమిడి ఉంటున్నాయి. మతం పేరిట మంచి చేస్తున్నవారి కంటే, మనుషులను బలహీనులుగా చేసి చెడు చేస్తున్న వారి సంఖ్య ఎక్కువగా ఉంటోంది. శాస్త్ర– విజ్ఞాన– సాంకేతిక రంగాలలో ఎంతగా పురోగమిస్తున్నామో అంతే స్థాయిలో మనలో మూఢ నమ్మకాలు పెరిగిపోతున్నాయి. ఏ దేవుడైనా ఎంత మంది కోరికలు తీర్చగలడు? దేవుళ్లకు మాత్రం విశ్రాంతి ఉండవద్దా? 24 గంటలూ ఎక్కడో ఒకచోట పూజలు చేస్తూ విసిగిస్తే పాపం దేవుళ్ల పరిస్థితి ఏమిటి? మన స్వార్థపూరిత కోరికలు తీర్చలేక దేవుళ్లు కూడా ఎప్పుడో ఒకప్పుడు మాయమైపోతారు జాగ్రత్త!

> ఏ దేవుడైనా ఎంత మంది కోరికలు తీర్చగలడు? దేవుళ్లకు మాత్రం విశ్రాంతి ఉండవద్దా? 24 గంటలూ ఎక్కడో ఒకచోట పూజలు చేస్తూ విసిగిస్తే పాపం దేవుళ్ల పరిస్థితి ఏమిటి? మన స్వార్థపూరిత కోరికలు తీర్చలేక దేవుళ్లు కూడా ఎప్పుడో ఒకప్పుడు మాయమైపోతారు జాగ్రత్త!

■ ఒక దెబ్బకు రెండు పిట్టలు!

ఇప్పుడు మళ్లీ ట్రిపుల్ తలాక్ విషయానికి వద్దాం. మత గ్రంథాలకు వక్రభాష్యం చెప్పడం వల్లనే ఈ దురాచారం పుట్టుకొచ్చింది. ఈ అంశంపై సుప్రీంకోర్టు తాజాగా ఇచ్చిన తీర్పు వల్ల ముస్లిం మహిళలకు ఏ మేరకు మేలు జరుగుతుందో తెలియదు గానీ, కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీకి మాత్రం చాలానే మేళ్లు జరిగే అవకాశం ఉంది. ట్రిపుల్ తలాక్ విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో సెక్యులరిజం పేరిట చొక్కాలు చింపుకొంటున్న నాయకులు, పార్టీల నోటికి తాళం పడింది. ట్రిపుల్ తలాక్ వల్ల ముస్లిం మహిళలకు అన్యాయం జరుగుతున్నదని తెలిసి కూడా ముస్లిం పురుషులకు కోపం వస్తుందన్న భయంతో సెక్యులర్ పార్టీలు, నాయకులు ఇంతకాలం నోరు మెదపలేదు. శంఖంలో పోస్తే తీర్థం అవుతుందన్నట్టుగా ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పుతో ఈ సమస్యకు పరిష్కారం లభించింది. కాగల కార్యం గంధర్వులే నెరవేరుస్తారు అన్నట్టుగా ప్రధానమంత్రి కోరుకున్నది సుప్రీంకోర్టు తీర్పు రూపంలో వెలువడింది. దీంతో ప్రధాని మోదీకి బహుళ ప్రయోజనాలు నెరవేరాయి. సెక్యులరిజం అని అరిచే ప్రతిపక్షాల నోటికి తాళం వేయడంతో పాటు ముస్లిం మహిళల అభిమానాన్ని చూరగొనడం మోదీ సాధించిన విజయాలు. ట్రిపుల్ తలాక్‌కు వ్యతిరేకంగా నరేంద్ర మోదీ మాట్లాడటం మొదలుపెట్టిన నాటి నుంచి ముస్లిం మహిళల్లో ఆయన పట్ల ఆదరణ పెరుగుతున్న దాఖలాలు కనిపిస్తున్నాయి. ఉత్తరప్రదేశ్‌లో ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలే ఇందుకు నిదర్శనం. ముస్లింలు అధికంగా ఉన్న నియోజకవర్గాలలో కూడా అక్కడ భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు గెలుపొందడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేసింది. ఫలితాల తర్వాత ఏమి జరిగి ఉంటుందా? అని రాజకీయ విశ్లేషకులు ఆరా తీస్తే అసలు విషయం బయటపడింది. ముస్లిం మహిళలు పెద్దపెట్టున తమకు ఓట్లు వేయడం వల్లనే ఆయా నియోజకవర్గాలలో బీజేపీ అభ్యర్థులు గెలుపొందారంటూ ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ముస్లిం వ్యతిరేక పార్టీగా ముద్రపడిన భారతీయ జనతాపార్టీకి చెందిన ప్రధానమంత్రి అయిఉండీ ముస్లిం మహిళల మద్దతును కూడగట్టుకోగలిగారన్న మాట నిజమే అయితే అది నరేంద్రమోదీ సాధించిన రాజకీయ విజయాలలో అతి గొప్ప విజయంగా నిలుస్తుందని చెప్పవచ్చు. ఈ పరిణామాన్ని ఎవరూ ఊహించి ఉండరు. ఉత్తరప్రదేశ్ తరహాలో దేశవ్యాప్తంగా ముస్లిం మహిళలందరూ భారతీయ జనతా పార్టీకి మద్దతు ఇచ్చే ఆలోచన చేస్తే మోదీకి అంతకంటే కావలసింది ఏమి ఉంటుంది? అదే సమయంలో ముస్లింల ఓటు బ్యాంకుపై ఆధారపడి బతుకుతున్న రాజకీయ పార్టీలకు గొంతులో పచ్చి వెలక్కాయ పడినట్టు అయ్యింది. సుప్రీంకోర్టు తీర్పు పుణ్యమా అని నరేంద్ర మోదీకి ఒక దెబ్బకు రెండు పిట్టలను కొట్టిన అనుభూతి మిగిలింది. రాజకీయ కోణంలో చూస్తే ఇదంతా బాగానే ఉంది కానీ, ఈ దేశంలో ఉంటున్న ముస్లింలలో అభద్రతాభావం నానాటికీ పెరిగిపోతోంది. ఇటీవల ఒక ముస్లిం మిత్రుడిని ఎలా ఉన్నావు అని ప్రశ్నించగా.. 'ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతుకుతున్నాం' అని బదులిచ్చాడు. 'మా చెల్లెలి కూతురు పెళ్లి పక్క రాష్ట్రంలో జరుగుతోంది. పెళ్లి కోసం మాంసం తీసుకు రమ్మంటారా అని అడిగితే, వద్దు వద్దు మాంసం తీసుకుని మీరు రైల్లో వస్తే గోమాంసం అని భావించి ఎవరైనా మిమ్మల్ని చంపేయవచ్చునని మా చెల్లెలు భయంగా అంది' అని ఆ ముస్లిం మిత్రుడు చెప్పాడు. ముస్లిం మహిళల మనస్సు చూరగొనడానికి ప్రయత్నించినట్టుగానే.. పురుషులలో నెలకొన్న భయాందోళనలు పోగొట్టడానికి కూడా నరేంద్రమోదీ చర్యలను చేపడితే దేశానికి మంచిది!

యూట్యూబ్‌లో 'కొత్త పలుకు' కోసం
http://www.youtube.com/abntelugutv

బుగ్గ... కారులు!!

మనోవ్యాకులత

చుట్టూ అనేకమంది అంతేవాసులుంటారు. కానీ, ఎవర్నీ అంతగా నమ్మకోలేం.

పెద్ద కుర్చీ కులాసంగా కులుకుతుంది. కానీ, కాలు విరిగి కూలొచ్చనీ పలుకుతుంది.

పొడవైన కాన్వాయ్ కలిసి వెంట సాగుతుంది. కానీ కారు నిండా ఒంటరితనమే అలుముకుంటుంది.

అధికార దర్పం ఉట్టిపడుతుంది. కానీ ఆవెంటే భయం ఉలిక్కి పెడుతుంది.

నిన్నటిదాకా నీతో కలిసి పనిచేసిన వారే. కానీ, నేడు ముప్పులా, తప్పులా కనిపిస్తారు.

మనిషి ఎవరితోనో మాట్లాడుతుంటాడు. కానీ, మనసు మరేదో హెచ్చరిస్తుంటుంది.

శిఖరాగ్రానికి చేరినట్టే అనిపిస్తుంది. కానీ జారి పడే బేజారుతనం జడిపిస్తుంది.

అనుకుంటాంగానీ... అధికారం అంత కంఫర్టబుల్‌గా ఏమీ ఉండదు! అంతా నేనే, అంతా నాదే అనేది తలనిండా నిండితే అస్సలు కంఫర్టబుల్‌గా ఉండదు!!

చేసిందే రైటనిపిస్తుంది. తనకెదురే లేదని, ఎదురాడిన వారిదే తప్పనీ అనిపిస్తుంది. తన్ని తరిమేయాలనిపిస్తుంది. ఇంకా ఏదో కావాలనిపిస్తుంది. ఇంకేదో చేయాలనిపిస్తుంది. అధికారం మొట్టమొదట నేర్పేది.. అనుమానించడం, అవమానించడం, అహంకరించడం! తప్పని చెప్పే శత్రువులోనే కాదు; తప్పటడుగు వేస్తున్నావ్ అని హెచ్చరించే తనవారినీ తప్పుబట్టేంత తలతిక్క తత్వం తలకెక్కుతుంది. తప్పు ఎవరిదీ కాదు; అధికారానిది! అది చేసే మాయది, ఇచ్చే మత్తుది.

పదవంటే యోగ్యత. పదవంటే గురుతర బాధ్యత. కుర్చీ అంటే కుల మతాలకతీతంగా చూపాల్సిన సామరస్యత. కుర్చీపై కూర్చున్నవారి పని జవాబు చెప్పడం; ప్రశ్నించడం కాదు. ఎప్పుడూ, ఎల్లకాలమూ ఒకరే ప్రశ్నించలేరు కదా! అయినా ప్రశ్నించడాన్ని నేర్పిన వారే, ప్రశ్నించడాన్ని ప్రబోధించినవారే, ప్రశ్నించడాన్ని ప్రోత్సహించినవారే, ప్రశ్నించడాన్ని ప్రస్తుతించి, ప్రకీర్తించినవారే.. ఇప్పుడు తమనెవరూ ప్రశ్నించొద్దంటే ఎలా? ప్రశ్నించడమే ప్రమాదమని తీర్మానిస్తే ఎలా? ప్రశ్న వినగానే కోప్పడితే ఎలా? అంతకంతా ప్రతీకారం తీర్చుకోవాలనుకుంటే ఎలా? సహనంతో సమాధానం చెప్పాల్సిన వారే ప్రహసనం సృష్టిస్తే ఎలా? అయినా తప్పు ఎవరిదీ కాదు. అధికారం ఎదురులేనిదని అనుకోవడమే అసలు తప్పు.



> ఒకటి కావాలంటే మరోటి కోల్పోవాల్సిందే. అధికారం అంటే, అవసరార్థం రాజీ పడడం. ఒకసారి కాంప్రమైజ్ అంటూ అయ్యాక నేతులు తాగిన మూతుల వాసనలెవరికి కావాలి? జీవితాంతం పోరాడి సాధించుకున్నదే కావచ్చు ఆ ఇమేజ్! కానీ కుర్చీలో కూర్చోగానే కుచించుకుపోతుంది. ఇంకెన్నాళ్లో ఇమేజ్ (ప్రతిష్ఠ) చాటుమాటున అసలు ఇమేజ్‌ను (చిత్రాన్ని) దాచి ఉంచలేం. అధికారం కావాలా? ఇమేజ్ కావాలా? ఏదో ఒకటే మిగులుతుంది!

ముందువైపు రాజసం అబ్బాలంటే, వెనక వీపుపై విసిరికొట్టే వడిసెల రాళ్ల దెబ్బలు తినాల్సిందే. అలంకృత కిరీటం మకుటాయమానంగా అమరాలంటే, ఆ లోపలివైపున్న ముళ్లనూ భరించాల్సిందే. బుగ్గకారు చేసే కుయ్ కుయ్ ధ్వనుల్లో, మనసు పెట్టే కుయ్యోమొర్రోలను మౌనంగా కలిపేయాల్సిందే! తప్పదు. ఒకటి కావాలంటే, ఇంకోటి భరించాల్సిందే!

ఒకటి కావాలంటే మరోటి కోల్పోవాల్సిందే. అధికారం అంటే, అవసరార్థం రాజీ పడడం. ఒకసారి కాంప్రమైజ్ అంటూ అయ్యాక నేతులు తాగిన మూతుల వాసనలెవరికి కావాలి? జీవితాంతం పోరాడి సాధించుకున్నదే కావచ్చు ఆ ఇమేజ్! కానీ కుర్చీలో కూర్చోగానే కుచించుకుపోతుంది. ఇంకెన్నాళ్లో ఇమేజ్ (ప్రతిష్ఠ) చాటుమాటున అసలు ఇమేజ్‌ను (చిత్రాన్ని) దాచి ఉంచలేం. అధికారం కావాలా? ఇమేజ్ కావాలా? ఏదో ఒకటే మిగులుతుంది!

ఇమేజ్ బాగున్నప్పుడు నిన్ను పిలిచినవారే, ఇప్పుడు తలవడం లేదంటే అర్థం అదే కదా! కుర్చీతో కోలాటం మొదలైన నాడే, అసలు పేరు కూడా ఆవిరై పోతుంది. పెద్దాయన పిలవలేదనీ, ఆర్నెల్లుగా కలవలేదనీ, కనబడినా క్షణం నిలవలేదనీ, పదమైనా మాట్లాడలేదనీ, మనసు మనసులో లేదనీ ఆవేదన చెందితే ఏం లాభం. నీ స్థాయిలో నీకు, ఆయన స్థాయిలో ఆయనకు అధికారంతో పాటు అహంభావమూ అందలమెక్కుతుంది కదా!!

అయినా అధికారం తీరే అంత. తనకెవరూ ఎదురు మాట్లాడవద్దనిపిస్తుంది. తన ముందు నిలబడే తాహతే ఎవరికీ లేదనిపిస్తుంది. తాను

మూడేళ్లు వెనక్కి తిరిగి చూడండి. మనమంతా అక్కణ్నుంచే, ఒక్కచోటు నుంచి వచ్చినవాళ్లమే కదా! ఆ కింది నుంచి, ఆ మట్టిగోడల నుంచి, ఆ ఊరి అరుగుల నుంచి, ఆ వర్సిటీ బురుజుల నుంచి, ఆ ఉద్యమాల నుంచి, ఉద్వేగాల నుంచి, వేధింపుల నుంచి, విమర్శల నుంచి, విద్వేషాల నుంచి, విద్యార్థుల నుంచి, జర్నలిస్టుల నుంచే కదా మన జర్నీ సాగింది! మూడేళ్లలోనే మూలాలను మరచిపోతే ఎలా? వందల మంది తరఫున పోరాడిన వారు, వందనాలు అందుకున్నవారు, వంద్యులైన వారు ఇప్పుడు నింద్యులైతే ఎట్లా? అయినా తప్పు వారిది కాదు; అధికారానిది. దాన్ని ప్రశ్నించేవారిది! ప్రశ్నకు జవాబు లేనప్పుడే, ప్రశ్నకు పరిష్కారం దొరకనప్పుడే అధికారానికి కోపం వస్తుంది... శేషం కోపేన పూరయేత్ అన్నారు కదా!!

ప్రశ్నించే హక్కు కోసం దేశవ్యాప్త ఉద్యమం రావాలేమో!!


దేశంలో, రాష్ట్రంలో ప్రశ్నను, ప్రశ్నించడాన్ని ప్రతిఘటిస్తున్న వాళ్లందరికీ ప్రేమతో!!

■ కృ.తి.

kruthi1972@gmail.com

విశ్వ మహాకావ్యానికి నీరాజనం

కన్యాశుల్క నాటకమొక మహాకావ్యం. దాని సృజనకారుడు గురజాడ (1862–1915). ఆయన సాహిత్య తాత్వికతా మూలాల నేపథ్యమేమిటి? గిడుగు, గురజాడలు విజయనగరంలోని మహారాజావారి ఉన్నత పాఠశాలలో సహపాఠులు. ఆ ఇద్దరు మిత్రులూ ఆంగ్లం, సంస్కృతం, చరిత్రలను అమిత శ్రద్ధతో అధ్యయనం చేసారు. ఆంగ్ల, సంస్కృత భాషల ద్వారా ప్రపంచ సాహిత్యాన్ని ప్రాచీన భారతీయ సాహిత్యాన్ని గురజాడ చదివారు. చదివాడంటే మామూలు అర్థంలో కాదు. విస్తృతార్థంలో – ఇంకా ఎంతో చూసాడు. మానవ మూల ప్రతినే పరిశీలించారు.



> రష్యన్ రచయితలైన గొగోల్, చెహోవ్‌లు ఆధునిక నాటక సృజన చేసారు. పాశ్చాత్య దేశాల్లో మహా మహా నాటక కర్తలున్న సమయంలోనే తెలుగునేల మీద గురజాడ అప్పారావు ఉన్నాడు. కన్యాశుల్కం ఈ మహామహుల రచనలు వేటికీ తీసిపోదు సరికదా ఏ దృష్టితో చూసినా వాటిల్లో మిన్న అనే చారిత్రక సత్యం ఈనాడు మనకు కన్పిస్తున్నది. 'కన్యాశుల్కం' కేవలం నాటకం కాదు విశ్వ మహాకావ్యం. మానవ జీవన లక్షణాల సమాహార దర్పణం.

గురజాడకున్న గ్రంథ పరిచయమెంతటిదంటే భారతీయ సాహిత్యంలో కానీ, ప్రపంచ సాహిత్యంలో గానీ డార్విన్ పరిణామ సిద్ధాంతం (1859)తో సహా ముఖ్యమైనదేదీ ఆయన దృష్టిని తప్పించుకోలేదు. పరిచయాలకొస్తే జాతీయ జీవనంలోని ప్రముఖులతో సంబంధం పెట్టుకున్నారు. ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడులోని భాషా శాస్త్రజ్ఞులతో, శాసన పరిశోధకులతో ఆయన సన్నిహిత సంబంధాలు ఏర్పరచుకున్నారు. అంతేకాకుండా ప్రపంచంలోని వివిధ నాగరికతల ఆవిర్భావ, పరివర్తన దశలలో అందరి సుఖాన్ని కాంక్షించడమే కాకుండా, మనిషిని మించినదేదీ లేదనే మానవతావాద ప్రవచనాలుగా వ్యక్తమైన 'సర్వేజనో సుఖినోభవంతు' 'నమనుష్యాత్ శ్రేష్ఠతరం హికించిత్' 'నహిజ్ఞానేన సదృశమిహ విద్యతే' (భారతీయ తత్వశాస్త్రాలు), Man is the measure of all things– (Protagoras), I am a man and nothing human is foreign to me (Terence) వంటి గొప్ప ఆకాంక్షలూ, ఆలోచనలు, సామాజిక ఆచరణా వైఫల్యం వలన ఏ పరిణామాలకు దారి తీసి సామాజిక జీవితం పతనమయిందో గురజాడ గ్రహించాడు. తనకంటే ముందు స్వేచ్ఛకు పీఠం వేసి, హేతువును ఆయుధంగా చేసుకొని, మూఢ విశ్వాసాల్ని ఘాటుగా విమర్శించి అమానవీయ విలువల్ని క్షీణ సంస్కృతిని ప్రతిఘటించిన వేమన నుంచి స్ఫూర్తినీ, పాశ్చాత్య సాహిత్యం, తత్వశాస్త్రాల నుంచి తాత్వికతనూ పొంది తానొక సుస్థిర మార్గాన్ని వేసుకున్న దార్శనికుడు. ఆ తాత్విక మానవతావాదం, హేతువాదం, ఆశావాదాల సమ్మేళనమే గురజాడ. 'పుష్కలమైన, అనంతమైన సంఘటనలతో నిండి వున్న ఎంతో గాంభీర్యమూ, వైవిధ్యమూ గల నేటి జీవితాన్ని వీక్షించక ప్రాచీన కాల్పనిక కథల నుంచి రచయితలు ఇతివృత్తాలను ఎందుకు స్వీకరిస్తారో అర్థంకాక నాకు ఆశ్చర్యం వేసింది. ఈ కారణాల వల్ల నేను వాస్తవిక జీవితం నుంచి సమకాలీన ఇతివృత్తాన్ని స్వీకరించి దానిని తెలుగున వాడుక భాషలో నాటకంగా రూపొందించాను' అని చెప్పుకున్నారు. ఆగస్తి కామే మానవవాదాన్ని, ఇబ్సెన్ పారిపర్య, అనువంశిక ప్రభావాల విశిష్టతనీ, షెల్లీ ప్రేమతత్వాన్నీ, బరన్స్ నాటుమాటల్లోని హాస్యాన్ని వ్యవహారిక భాషావాదాన్ని సంఘ సంస్కరణవాదాన్ని గురజాడ తన ఒక్కడిలోనే కలిపేసుకున్నారు. కాబట్టే ఇంత గొప్పనాటకాన్ని రాయగలిగాడు. బ్రిటీష్ ఆధునిక నాటకకర్త రాబర్ట్సన్ కాలం (1865) నుంచి వాడుక భాషలో వచ్చిన అన్ని ఆధునిక నాటకాలూ అనతి కాలంలోనే ప్రదర్శనకు దూరమై కనుమరుగయ్యాయి. ఈ నాటకంలోని సాంకేతిక సరంజామా ఇతరుల్లో గొప్ప సంస్కారాన్ని కలిగించడానికి ఉపయోగపడింది. దీనిలో ఆనాటి సామాజికరుగ్మతలైన కన్యాశుల్కం, వితంతు పునర్వివాహం, వేశ్యా జీవిత సామాజిక విశ్లేషణ మొదలైన అంశాలు సజీవంగా చర్చించబడి కన్యాశుల్కాన్ని ఒక అపూర్వ కళాఖండంగా తీర్చిదిద్దాయి.

'కన్యాశుల్కం' తెలుగు వాడుక భాషలో వచ్చిన ఆదికావ్యం. ఈ నాటకం మొదటి ప్రదర్శన జరిగి (1892 ఆగస్టు 13) వందేళ్లయింది. జగన్నాథ విలాసినీ నాటక సమాజం సహా అబ్బూరి రామకృష్ణారావు, స్థానం నర్సింహారావు, కె. వెంకటేశ్వరరావు, రామచంద్రకాశ్యప, సోమయాజులు, రమణమూర్తి, ఎ.ఆర్. కృష్ణ మొదలైన నాటక బృందాలవారు అనేక ఔత్సాహిక నాటక సమాజాల వారు వందలసార్లు ఈ నాటకాన్ని ప్రదర్శించారు. నేటికీ ఈ నాటక ప్రదర్శన జరుగుతూనే ఉంది. ఆరేడు తరాలుగా జనం చూస్తూనే ఉన్నారు. ఇంకా చూస్తారు. ఎందువలన? శ్రీశ్రీ అన్నట్లు 'మానవత్వ సమానత్వానికి 'కన్యాశుల్కం' ఒక నివాళి' (1976) 'సాహిత్యంలో వాస్తవికతను ఇంత సమగ్రంగా ప్రదర్శించిన నాటకం ఈనాటి మన దేశంలో లేనే లేదు' (1945) ఇది ఈనాటికీ సత్యం. అందుకే దానికంతటి ఆదరణ.

ఆధునిక ఆంగ్ల నాటకాన్ని మహోన్నత స్థాయికి తీసుకుపోయిన ఘనత జార్జి బెర్నార్డ్ షాకు దక్కుతుంది. ఆయన రాసిన మొదటి నాటకం 'విడోయర్స్ హౌసెజ్' (widowers houses) 1892 డిసెంబర్ 9న మొట్టమొదటిసారిగా ప్రదర్శించబడింది. కన్యాశుల్కం మొదటి ప్రదర్శన తరువాతే ఈ నాటక ప్రదర్శన జరగడం గమనార్హం. ఈ కాలంలోనే రష్యన్ రచయితలైన గొగోల్, చెహోవ్‌లు ఆధునిక నాటక సృజన చేసారు. పాశ్చాత్య దేశాల్లో మహా మహా నాటక కర్తలున్న సమయంలోనే తెలుగునేల మీద గురజాడ అప్పారావు ఉన్నాడు. కన్యాశుల్కం ఈ మహామహుల రచనలు వేటికీ తీసిపోదు సరికదా ఏ దృష్టితో చూసినా వాటిల్లో మిన్న అనే చారిత్రక సత్యం ఈనాడు మనకు కన్పిస్తున్నది. ఈ సందర్భంలో 'నేను చదివినంత మట్టుకు విశ్వ సాహిత్యంలో మధురవాణితో సరిపోల్చగలిగిన పాత్ర మరొకటి లేదు' అన్న శ్రీశ్రీ మాటలు గుర్తుకు తెచ్చుకోవాల్సిన అవసరం ఉంది. నూటపాతికేళ్లుగా ఇంతటి ప్రజాదరణతో ప్రదర్శించబడుతున్న నాటకం, ప్రపంచ నాటక రంగంలోనే లేదనడం అతిశయోక్తి కాదు. 'కన్యాశుల్కం' కేవలం నాటకం కాదు విశ్వ మహాకావ్యం. మానవ జీవన లక్షణాల సమాహార దర్పణం.

■ డాక్టర్ బి.వి.ఎ. రామారావునాయుడు
9441095961

(కన్యాశుల్కం 125 ఏళ్ళ ఉత్సవాల సందర్భంగా)

హైదరాబాద్‌ను ముంచేసిన వర్షం!



హైదరాబాద్ సిటీ, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): మాదాపూర్‌లో 12.8 సెం.మీ; బాలానగర్ 12.7 సెం.మీ; బండ్లగూడలో 11.6 సెం.మీ; బేగంపేటలో 11.3 సెంటీమీటర్లు; రామచంద్రాపురంలో 10.6 సెం.మీ! శుక్రవారం రాత్రి దాదాపు మూడున్నర గంటలపాటు ఏకధాటిగా వెల్లువెత్తిన వర్షమిది. ఈ కుంభవృష్టికి మహా నగరం చెరువైంది. ఐటీ కారిడార్‌గా గుర్తింపు పొందిన హైటెక్ సిటీ పరిసరాల్లోని పలు కాలనీలు, బస్తీలు వణికిపోయాయి. మియాపూర్‌లోని కాయదమ్మకుంట, ఈర్ల చెరువు, పటేల్ చెరువు, రేగులకుంట చెరువులు పొంగిపొర్లడంతో దీప్తిశ్రీనగర్, జనప్రియ నగర్ అపార్ట్‌మెంట్స్, మదీనాగూడ, ఆల్విన్ కాలనీ, తులసీ రాం చాంబర్స్, ఆదర్శ నగర్, శాంతి నగర్, కృష్ణదేవరాయ నగర్‌లోని అపార్ట్‌మెంట్లు, హేమదుర్గా ఎస్టేట్స్, సీబీఆర్ ఎస్టేట్స్, దుర్గా ఎస్టేట్స్ ప్రాంతాల్లోని 50 అపార్ట్‌మెంట్ల సెల్లార్లు, 20 కాలనీలు నీటమునిగాయి. సెల్లార్లలో కార్లు, ద్విచక్ర వాహనాలు నిలువెత్తు నీళ్లలో మునిగాయి.

వరికి ఊపిరి..



ప్రకాశం జిల్లా గిద్దలూరులో ప్రవహిస్తున్న సగిలేరు నది

ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్: రుతుపవనాల ప్రభావంతో రాష్ట్రంలో రెండు రోజులుగా వర్షాలు జోరందుకున్నాయి. ఉపరితల ద్రోణి ప్రభావంతో రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు ఊపందుకున్నాయి. ఫలితంగా ఖరీఫ్ పంటలకు ప్రయోజనకరంగా, ప్రత్యామ్నాయ పంటల సాగుకు అనుకూలంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. కర్నూలు జిల్లా అవుకులో అత్యధికంగా 20 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఈ వర్షం పత్తి, మిరప, కంది, మొక్కజొన్న తదితర పంటలకు అనుకూలంగా మారింది. కృష్ణా జిల్లాలో గడచిన రెండు రోజులుగా చెదురుమదురు వర్షాలు కురుస్తున్నాయి. ప్రకాశంలో అత్యధిక వర్షపాతం నమోదైనందున మొన్నటి దాకా పంటలు వేయని రైతులు ప్రత్యామ్నాయ సాగుకు ఆసక్తి చూపుతున్నారు. కడపలోనూ వర్షాలు ఆశాజనకంగానే కురిసినందున రైతులు ఊరట చెందారు. గత నెల వరకు వానలు లేక పంటలు వేయని రైతులు ఇప్పుడు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవచ్చని వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. రాయచోటిలో శుక్రవారం తెల్లవారుజామున గోడ కూలి నాలుగేళ్ల రిజ్వానా అనే బాలిక మృతి చెందింది. విజయనగరం జిల్లా ఎల్.కోట, జామి మండలాల్లో శనివారం పిడుగుపాటుకు ముగ్గురు రైతులు ప్రాణాలు కోల్పోయారు.

నృసింహుని సేవలో గవర్నర్

తెలుగు రాష్ట్రాల ఉమ్మడి గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ శనివారం మంగళాద్రి శ్రీలక్ష్మీనృసింహ స్వామి క్షేత్రాన్ని దర్శించారు. దిగువ సన్నిధిలోని రాజగోపురం వద్ద గవర్నర్‌కు ఆలయ అధికారులు, ధర్మకర్తలు ఘనస్వాగతం పలికారు.



ఆశీర్వచనం అందుకుంటున్న గవర్నర్

ఆ భావజాలాన్ని అందుకోలేకపోతున్నాం



సభలో మాట్లాడుతున్న 'ఆంధ్రజ్యోతి' సంపాదకులు కె.శ్రీనివాస్

- కనీస ప్రజాస్వామిక విలువలూ నేడు మృగ్యం
- 'ఆంధ్రజ్యోతి' సంపాదకులు కె.శ్రీనివాస్
- కన్యాశుల్కం 125 ఏళ్ల ఉత్సవాలు ప్రారంభం

విశాఖపట్నం, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): 'మతం పేరుతో మనల్ని మనం విడదీసుకుంటూ, పేదోళ్లను పక్కనపెట్టి సమాజాన్ని ఒక రకమైన సాంస్కృతిక ఫాసిజంవైపు నడిపిస్తున్న నేటి పరిస్థితుల్లో.. గురజాడ ప్రతిపాదించిన కనీస ప్రజాస్వామ్య విలువలను అందుకోగలుగుతున్నామా? ప్రచారం చేయగలుగుతున్నామా? అని ప్రతి ఒక్కరూ ఆలోచించాలి. ఆయన చెప్పిన ప్రాధాన్యాలను మననం చేసుకోవాలి.' అని 'ఆంధ్రజ్యోతి' దినపత్రిక సంపాదకులు కె.శ్రీనివాస్ అన్నారు. నూట పాతికేళ్ల గడిచినా గురజాడ భావజాలాన్ని నేటికీ అందుకోలేకపోతున్నామన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్లాటినం జూబిలీ హాలులో శనివారం 'గురజాడ కన్యాశుల్కం 125 ఏళ్ల జాతీయ ఉత్సవాలు' ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కె.శ్రీనివాస్ ప్రసంగిస్తూ వలసవాదానికి వ్యతిరేకంగా పోరాడే సంప్రదాయకమైన జాతి తన విముక్తి కోసం ఎటువంటి లక్ష్యాలను ఏర్పరుచుకుంటుందో ఆ లక్ష్యాల ప్రారంభ దశ గురజాడ పదజాలంలో కనిపిస్తుందని చెప్పారు. మానవ సంబంధాలు, స్త్రీ, హేతువాదం, మత సామరస్యం గురించి ఆధునిక భారతదేశం ఎలా ఉండాలన్న దానిపై గురజాడ ఆలోచనలను నేటికీ చేరుకోలేకపోయామని అన్నారు. బౌద్ధం గురించి ఆయన చెప్పిన విషయాలపై ఇంగ్లీషులో నేడు చర్చ జరుగుతున్నదని తెలిపారు. కన్యాశుల్కంలోని పాత్రల ద్వారా ఆంగ్ల విద్య ప్రభావాన్ని సమాజం ఎలా స్వీకరించిందనే విషయాన్ని స్పష్టంగా చెప్పారన్నారు. ప్రజాస్వామిక జాతీయవాద ఉద్యమంలో ఉండాల్సిన విలువల గురించి సాహిత్యం ద్వారా గొప్పగా చెప్పగలిగారని అన్నారు. ఏయూ వైస్‌చాన్సలర్ జి.నాగేశ్వరరావు మాట్లాడుతూ కన్యాశుల్కంలోని పాత్రలు ఇప్పటికీ సజీవంగానే ఉన్నాయన్నారు. ప్రస్తుతం సమాజంలో కన్యాశుల్కం లేకపోయినా.. మళ్లీ ఆరోజులు వస్తాయేమోనన్నారు. జీసీసీ ఎండీ-వైస్‌చైర్మన్ ఆకెళ్ల రవిప్రకాశ్ మాట్లాడుతూ కన్యాశుల్కంలో గురజాడ ప్రస్తావించిన దురాచారం నేడు లేదని, ఆయన ప్రవేశపెట్టిన వ్యవహారిక భాష నేటి రచనా భాష అయ్యిందని చెబుతూ.. ఈ రెండింటి విషయంలో ఆయన విజయం సాధించారన్నారు. గురజాడకు జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత చాగంటి తులసి అన్నారు. 'ముస్లిం మతంలో కన్యాశుల్కం ఇప్పటికీ మరో రూపంలో ఉంది. దానిని సంస్కరించడానికి మరో సంఘ సంస్కర్త రావాలి.' అని సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత సలీం ఆకాంక్షించారు. ఎల్ఆర్ స్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని ఏపీ భాషా, సాంస్కృతిక శాఖ, మొజాయిక్ సాహిత్య సంస్థ సంయుక్తంగా నిర్వహించాయి.

చర్చలతోనే 'డోక్లాం'కు పరిష్కారం

- నేపాల్ ప్రధాని షేర్ బహదూర్ దేవ్‌బా

తిరుమల, ఆంధ్రజ్యోతి: డోక్లాం సమస్యను భారత్, చైనా ద్వైపాక్షిక చర్చల ద్వారా పరిష్కరించుకుంటాయని నేపాల్ ప్రధాని షేర్ బహదూర్ దేవ్‌బా విశ్వాసం వ్యక్తం చేశారు. శనివారం తిరుమల శ్రీవారిని ఆయన దర్శించుకున్నారు. డోక్లాం సమస్య చర్చల ద్వారానే పరిష్కారమవుతుందనే నమ్మకం తనకు ఉందన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలి

- సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు

విశాఖపట్నం, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటు పరం కాకుండా కాపాడడమే నిజమైన దేశభక్తి అని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు అన్నారు. విశాఖ జీవీఎంసీ గాంధీవిగ్రహం వద్ద నిర్వహించిన 'సేవ్ పబ్లిక్ సెక్టార్- సేవ్ విశాఖ' సభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

మక్కాలో కర్నూలు వాసి మృతి

ఆంధ్రజ్యోతి గల్ఫ్ ప్రతినిధి: హజ్‌యాత్రకు వెళ్లిన కర్నూలు వాసి సౌదీలో కన్నుమూశాడు. నగరంలోని చిన్న మార్కెట్ ప్రాంతానికి చెందిన టెంట్ హౌస్ వ్యాపారి మహమ్మద్ షరీఫ్ తల్లిదండ్రులు, భార్యతో కలిసి.. మంగళవారం హైదరాబాద్ నుంచి సౌదీ చేరుకున్నాడు. మక్కా చేరుకున్న తర్వాత హఠాత్తుగా గుండెపోటు రావడంతో మరణించాడు. మక్కాలోనే అంత్యక్రియలు నిర్వహించారు.

ఆవుపై అమానుషం!

- మూత్ర ద్వారంలో ప్లాస్టిక్ పైపులు

జంగారెడ్డిగూడెం టౌన్, ఆగస్టు 26: మూగ జీవంపై పైశాచికత్వానికి పరాకాష్ట ఈ ఘటన!! ఆవుపై గుర్తు తెలియని వ్యక్తులు అత్యంత దారుణంగా దాడికి పాల్పడ్డారు. మూత్ర ద్వారంలో ప్లాస్టిక్ పైపులు పెట్టి.. దానికి రక్తస్రావం అవుతోంటే పైశాచికానందాన్ని పొందారు. పశ్చిమ గోదావరి జిల్లా నాగులగూడెంలో ఈ అమానవీయ ఘటన జరిగింది. గ్రామానికి చెందిన రైతు ఆంజనేయ రెడ్డి తన పొలంలో శుక్రవారం రాత్రి ఆవులను కట్టేసి వెళ్లాడు. శనివారం ఉదయం పొలంలోకి వచ్చినప్పుడు ఓ ఆవును చూసి అతడి ప్రాణం విలవిలలాడిపోయింది. ప్లాస్టిక్ పైపులను గుర్తు తెలియని వ్యక్తులు ఆవు మూత్ర ద్వారంలో పెట్టి హింసించారు. దీంతో తీవ్ర రక్తమై.. ఎటూ కదలలేని స్థితిలో ఆవు రోదిస్తోంది. దాని బాధను చూసిన రైతు వెంటనే పశువైద్యుని తీసుకొచ్చి చికిత్స చేయించాడు.



పోలీసులు స్వాధీనం చేసుకున్న పంచలోహ విగ్రహాలు

సన్యాసి ముసుగులో స్మగ్లింగ్!

- 12శిల్పాలు, 5పంచలోహ విగ్రహాలు స్వాధీనం

వేలూరు, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): ప్రజల కష్టాలు తీరుస్తానంటూ సన్యాసి వేషం వేసుకున్న ఓ ప్రబుద్ధుడు గుట్టుచప్పుడు కాకుండా పంచలోహ విగ్రహాలు, శిల్పాలను అక్రమ రవాణా చేస్తున్నాడు. ఇలా అడ్డదారిలో సంపాదించిన సొమ్ముతో బెంగళూరు లో పెద్ద షాపింగ్ కాంప్లెక్స్ కూడా నిర్వహిస్తున్నాడు. వేలూరు జిల్లా పేర్నాంబట్టులో గుట్టుగా సాగుతున్న ఈ వ్యవహారాన్ని పోలీసులు రట్టు చేశారు. సన్యాసి ఇంటిపై దాడి చేసి పంచలోహ విగ్రహాలు సహా 12 శిల్పాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తమిళనాడు-ఆంధ్ర సరిహద్దుల్లో ఉన్న బద్దలపల్లి గ్రామానికి చెందిన భవన నిర్మాణ మేస్త్రీ కుప్పన్ అలియాస్ కుప్పుస్వామి(50) సన్యాసిగా మారి ఏడేళ్ల కిందట బెంగళూరు వెళ్లిపోయాడు. కొద్దికాలం క్రితం పేర్నాంబట్టు చేరుకున్న కుప్పుస్వామి.. ప్రజల కష్టాలు తీరుస్తానం టూ ప్రచారం చేసుకున్నాడు. దీంతో చాలామంది భక్తులు అతని వద్దకు వచ్చివెళ్తున్నారు. ఈ నేపథ్యంలో కుప్పుస్వామిని కలిసేందుకు వచ్చిన ఓ వ్యక్తి ఆ ఇంట్లో శిల్పాలను గమనించి పోలీసు అధికారుల కు సమాచారం అందించాడు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

స్పెషల్ కలెక్టరు (భూసేకరణ) వారి కార్యాలయం,పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

రేఖా నం. సి1/465/17 తేది: 24.08.2017

ఫారం నెం.VI (ఎ)

(2013వ సంవత్సరం 30వ చట్టము వలన భూసేకరణ, పునరావాసం, పునస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్-11 (1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 19, సబ్‌రూల్ (1) ననుసరించి)

ప్రాథమిక ప్రకటన

ఈ దిగువ సుదహరించిన షెడ్యూలు దాఖలు భూములను పశ్చిమగోదావరి జిల్లా లింగపాలెం మండలం కొత్తపల్లి గ్రామం నందు ప్రజా ప్రయోజనముకై అనగా చింతలపూడి ఎత్తిపోతల పథకం కొరకు నిర్మాణము కొరకు భూమి కావలయునని స్పెషల్ కలెక్టరు (భూసేకరణ) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున, 2013వ సంవత్సరము, 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) నిబంధనలననుసరించి ఇందుకు సంబంధించిన యావన్మందికి ఇందుమూలంగా నోటీసు జారీచేయుబడినది.

చింతలపూడి ఎత్తిపోతల పథకంకు సంబంధించి అధ్యయనం చేయబడినది. ఈ భూసేకరణ వలన నిర్వాసితులైన కుటుంబాలు ఏమియు లేవు.

స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు పైన పేర్కొనిన చట్టంలో సెక్షన్ 12 క్రింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించి ప్రత్యేక ఉపకలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు కుడి ప్రధాన కాలువ యూనిట్-2, ఏలూరు వారికి వారి సిబ్బందికి మరియు పనివారలకు ఆ భూముల భూసేకరణకై పై సెక్షన్ క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించుటకు అధికారము ఇవ్వబడినది.

పై చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి, ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేదీ నుండి ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం / ప్రత్యేక ఉపకలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన కాలువ, యూనిట్-2 ఏలూరు వారి ముందస్తు అనుమతి లేనిదే ఏవ్యక్తి ప్రకటనలో తెలిపిన భూమిని ఏవిధమైన అమ్మకం/కొనుగోలు (క్రయ విక్రయములు) లేదా ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియజేయడమైనది.

పై చట్టంలో సెక్షన్ 15 ననుసరించి భూసేకరణ పై ఏమైనా అభ్యంతరములు / ఆక్షేపణలు ఉన్న యెడల సంబంధించిన వ్యక్తి/ వ్యక్తులు ఈ ప్రకటనలు ప్రచురించబడిన తేదీ నుండి 60 (అరువది) దినములలోగా ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం / ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన కాలువ, యూనిట్-2, ఏలూరు వారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకొనవచ్చును.

గ్రామం : కొత్తపల్లి **షెడ్యూలు** మండలం : లింగపాలెం

క్రమ సంఖ్య	సర్వే నెం	మొత్తం విస్తీర్ణం	భూసేకరణ విస్తీర్ణం	రైతు పేరు (తండ్రి / భర్త పేరు)	హద్దులు: తూర్పు	పడమర	ఉత్తరం	దక్షిణం	రిమార్కులు
1	211/1	1.540	0.014	జల్లా పుల్లారావు తండ్రి సోమయ్య	214	గ్రామసరిహద్దు	210	212	సాగుభూమి
2	211/2	1.080	0.050	భోగోలు లక్ష్మీపార్వతి భర్త లక్ష్మీ నారాయణ	214	గ్రామ సరిహద్దు	210	212	సాగుభూమి
3	211/3	1.550	0.049	(వేగుంట) కొఠారి నాగభూషణం తండ్రి మల్లయ్య	214	గ్రామ సరిహద్దు	210	212	సాగుభూమి
4	211/4	1.540	0.038	(వేగుంట) కొఠారి నాగభూషణం తండ్రి మల్లయ్య	214	గ్రామ సరిహద్దు	210	212	సాగుభూమి
5	212	9.120	0.312	భోగోలు రత్నమాణిక్యం తండ్రి వెంకటేశ్వరరావు మరియు ఇతరులు	213	గ్రామ సరిహద్దు	211	గ్రామ సరిహద్దు	సాగుభూమి
	మొత్తం		0.463						

సం/- సి.హెచ్.భాను ప్రసాద్, స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూ.గో.జిల్లా

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

స్పెషల్ కలెక్టరు (భూసేకరణ) వారి కార్యాలయం,పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

రేఖా నం. బి1/486/2017 తేది: 24.08.2017

ఫారం నెం.VI (ఎ)

(2013వ సంవత్సరం 30వ చట్టము వలన భూసేకరణ, పునరావాసం, పునస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్-11 (1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 19, సబ్‌రూల్ (1) ననుసరించి)

ప్రాథమిక ప్రకటన

ఈ దిగువ షెడ్యూల్లో చూపబడిన పశ్చిమగోదావరి జిల్లా పోలవరం మండలం రామయ్య పేట నందు భూమి ప్రజాహిత కార్యాలకు అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ముంపునకు గురయ్యే నిమిత్తం అవసరమైనట్లు స్పెషల్ కలెక్టరు (భూసేకరణ) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం తూర్పుగోదావరి జిల్లా వారు భావించినందున భూసేకరణ, నష్టపరిహారం, పునరావాస, పునరపాధి కల్పన చట్టము - 2013 నందలి 11వ విభాగపు 1వ ఉప విభాగములోని నిబంధనల ననుసరించి ఈ విషయం గురించి ఇందుకు సంబంధించిన యావన్మందికి ఎరుక నిమిత్తము ఇందుమూలముగా నోటీసు జారీచేయబడినది.

పోలవరం ఇరిగేషన్‌ప్రాజెక్టు సంబంధించి పర్యావరణం ప్రభావం మదింపు (ఇఐఎ) క్లియరెన్స్ భారత ప్రభుత్వం వారి అటవీ మరియు పర్యావరణ మంత్రిత్వశాఖ వారి లేఖ నెం.జె-12011/74/2005-1ఎ1, తేది.25-10-2005 ప్రకారం జారీ చేయబడినది. ఈ భూసేకరణ వలన సుమారు 38 కుటుంబాలు నిర్వాసితులగుదురు.

ఈ ప్రాజెక్టు వలన పైన పేర్కొన్న గ్రామం ముంపునకు గురి అగుటవలన అందలి 40 కుటుంబాలు నిర్వాసితులగుతున్నారు.

చట్టంలోని విభాగం 43(1) క్రింద ప్రాజెక్టు అధికారి, సంయుక్త కలెక్టరు, పశ్చిమగోదావరి జిల్లా వారిని బాధిత కుటుంబాలకు పునరావాస, పునరపాధి కల్పన కల్పించు నిమిత్తం కార్యనిర్వాహకునిగా నియమించుచూ ప్రభుత్వ జి.ఓ.ఎమ్.ఎస్.నెం.1 ఇరిగేషన్- సి.ఎ.డి (పిడబ్ల్యుఆర్-ఆర్.ఎ-2) డిపార్టుమెంటు తేది.2-01-2015 నందు ప్రకటించబడెను.

స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు చట్టంలోని విభాగము 12 క్రింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించేందుకు ప్రత్యేక కలెక్టరు, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు రాజమహేంద్రవరం / స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన కాలువ యూనిట్-1, కొవ్వూరు వారికి వారి సిబ్బందికి పనివారలకు ఇందుమూలముగా అధికారము ఇవ్వబడినది.

పై చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి, ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేదీ నుండి ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం / ప్రత్యేక ఉపకలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన కాలువ, యూనిట్-1 కొవ్వూరు వారి ముందస్తు అనుమతి లేనిదే ఏవ్యక్తి ప్రకటనలో తెలిపిన భూమిని ఏవిధమైన అమ్మకం/కొనుగోలు (క్రయ విక్రయములు) లేదా ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియజేయడమైనది.

పై చట్టంలో సెక్షన్ 15 ననుసరించి భూసేకరణ పై ఏమైనా అభ్యంతరములు / ఆక్షేపణలు ఉన్న యెడల సంబంధించిన వ్యక్తి/ వ్యక్తులు ఈ ప్రకటనలు ప్రచురించబడిన తేదీ నుండి 60 (అరువది) దినములలోగా ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం / స్పెషల్ డిప్యూటీ కలెక్టరు, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన కాలువ, యూనిట్-1, కొవ్వూరు వారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకొనవచ్చును.

జిల్లా : పశ్చిమగోదావరి మండలం : పోలవరం **షెడ్యూలు** గ్రామం : రామయ్య పేట

క్రమ సంఖ్య	సర్వే నెం. స.డి.నెం.	ప్లాట్ నెం.	సంబంధిత ఆసామి పేరు మరియు చిరునామా	సరిహద్దులు: ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు మరియు కట్టడముల వివరాలు	
1	2	3	5	6ఎ	6బి	6సి	6డి	7	
1	794	1	ఉప్పల వెంకట్రావు తండ్రి లక్ష్మణరావు	ప్లాట్‌నెం.9 పార్టు	ప్లాట్‌నెం.8 పార్టు	రోడ్డు	ప్లాట్‌నెం.10	తాటాకుల ఇల్లు	6.25 x 7.05
								వంట పాక	1 x 14
								పందిరి	6.5 x 2.55
								దూడ్లపాక	3 x 2.8
2	794	2	మేడూరి ముత్యాలరావు తండ్రి బాలబ్బాయి	ప్లాట్‌నెం.7 పార్టు	ప్లాట్‌నెం.6 పార్టు	ప్లాట్‌నెం.3	ప్లాట్‌నెం.6 పార్టు	తాటాకుల ఇల్లు	3.30 x 3.6
								వంట పాక	2.2 x 1.5
3	794	3	మిరియాల సుబ్రహ్మణ్యం తండ్రి చంద్రరావు	ప్లాట్.నెం.3	రోడ్డు	రోడ్డు	ప్లాట్ నెం.6 పార్టు	తాటాకుల ఇల్లు	5.20 x 5.6
4	794	4	మిరియాల చంద్రరావు తండ్రి పెదవెంకన్న	ప్లాట్.నెం.3	ప్లాట్ నెం.5 పార్టు	రోడ్డు	ప్లాట్ నెం.4 పార్టు	తాటాకుల ఇల్లు	4.65 x 8.9
5	794	5	పోతుల సూర్యప్రకాశరావు తండ్రి వెంకట్రావు	ప్లాట్.నెం.42	రోడ్డు	ప్లాట్ నెం.39,44	ప్లాట్ నెం.41 పార్టు	తాటాకుల ఇల్లు	7.30 x 7.2
6	794	6	సత్యం నాగరాజు తండ్రి రాజేశ్వరరావు	ప్లాట్‌నెం.19	ప్లాట్ నెం.17 పార్టు	ప్లాట్‌నెం.20	ప్లాట్ నెం.18	తాటాకుల పెంక	3.85 x 5.25
7	794	7	సత్యం శివరామకృష్ణ తండ్రి రాజేశ్వరరావు	ప్లాట్ నెం.17 పార్టు	రోడ్డు	ప్లాట్‌నెం.21	రోడ్డు	తాటాకు పెంక, బాయిలెట్	6.00 x 5.4
8	794	8	మిరియాల రాంబాబు తండ్రి లచ్చిరాజు	ప్లాట్ నెం.24 పార్టు	ప్లాట్ నెం.10,22	ప్లాట్ నెం.23	ప్లాట్‌నెం.20	తాటాకుల పెంక	6.15 x 5
9	794	9	చీడే శ్రీరాములు తండ్రి పోశియ్య	ప్లాట్ నెం.25	ప్లాట్ నెం.27 పార్టు	ప్లాట్ నెం.27 పార్టు	ప్లాట్ నెం.24 పార్టు	తాటాకుల పెంక	5.10 x 4.55
10	794	10	బందెల పురుషోత్తం తండ్రి అర్జున	ప్లాట్ నెం.110	ప్లాట్ నెం.112	ఖాళీస్థలం	రోడ్డు	తాటాకుల పెంక	5.30 x 5.7
11	794	11	దేశాబత్తుల పోశిరావు తండ్రి రామయ్య	ప్లాట్ నెం.35 పార్టు	రోడ్డు	ప్లాట్ నెం.34	ప్లాట్ నెం.36	తాటాకుల పెంక	4.45 x 3.9
12	794	12	మేడూరి కొండలరావు తండ్రి సుబ్బారావు	ప్లాట్ నెం.110	ప్లాట్ నెం.108	రోడ్డు	ప్లాట్ నెం.117 పార్టు	తాటాకుల పెంక	6.75 x 5.2
13	794	13	యండపల్లి అప్పిరాజు తండ్రి వీరవెంకటరావు	ప్లాట్ నెం.94	ప్లాట్ నెం.89,90	ప్లాట్ నెం.91,92	ప్లాట్ నెం.93 పార్టు	తాటాకుల పెంక	3.45 x 5.
14	794	14	ముత్యాలమ్మ వారి టెంపుల్	ఖాళీస్థలం	ఖాళీస్థలం	ఖాళీస్థలం	రోడ్డు	ఆర్.సి.సి	3.50 x 3.8
15	794	15	రామాలయం చివరి గుడి	ప్లాట్ నెం.207	ప్లాట్ నెం.228	రోడ్డు	ప్లాట్ నెం.222	ఆర్.సి.సి	4.65 x 7.32
16	794	16	రామాలయం-1 మధ్య రామాలయం	రోడ్డు	ప్లాట్ నెం.262	రోడ్డు	ప్లాట్ నెం.140	ఆర్.సి.సి	5.58 x 9.78
17	794	17	రామాలయం-1 వెలుపు పేట	రోడ్డు	ప్లాట్ నెం.101	రోడ్డు	ప్లాట్ నెం.99	ఆర్.సి.సి	5.48 x 8.2
18	794	18	దత్తి నాగలక్ష్మి భర్త వెంకటరమణ	రోడ్డు	ప్లాట్ నెం.124 పార్టు	ప్లాట్ నెం.124 పార్టు	రోడ్డు	తాటాకు పెంక, బాయిలెట్	5.2 x 6.7
19	794	19	మేడూరి లక్ష్మణరావు తండ్రి సత్యనారాయణ	ప్లాట్ నెం.116 పార్టు	ప్లాట్ నెం.154	ప్లాట్ నెం.125 పార్టు	ప్లాట్ నెం.124 పార్టు	తాటాకు పెంక, పశువుల పాక	6.35 x 7.6
								దూళ్ల పాక	4 x 3.7
20	794	20	చర్చి -1	ప్లాట్ నెం.125 పార్టు	ప్లాట్ నెం.153	ప్లాట్ నెం.126	ప్లాట్ నెం.125 పార్టు	బంగాళా పెంకుటిల్లు	5.38 x 9
								కాంపౌండ్ వాల్	29.35
21	794	21	కట్టబాల రమేష్ తండ్రి నాగేశ్వరరావు	రోడ్డు	ప్లాట్ నెం.127 పార్టు	ప్లాట్ నెం.128	ప్లాట్ నెం.126	ఎ.సి.సి	3 x 2.08
								తాటాకుల పెంక	4.80 x 3.16
22	794	22	చర్చి -2	ప్లాట్ నెం.135,136	ప్లాట్ నెం.150 పార్టు	ప్లాట్ నెం.149	ప్లాట్ నెం.151	ఎ.సి.సి	5 x 5.8
23	794	23	ముత్యాలమ్మ వారి గుడి	ప్లాట్ నెం.152 పార్టు	ప్లాట్ నెం.158	ప్లాట్ నెం.159	ప్లాట్ నెం.152 పార్టు	ఆర్.సి.సి	4.3 x 4.35
								పెంక	1.50 x 4
24	794	24	కోడి పోసిరావు తండ్రి బుల్లబ్బాయి	ప్లాట్ నెం.155 పార్టు	ప్లాట్ నెం.179,180	ప్లాట్ నెం.156	ప్లాట్ నెం.155 పార్టు	ఆర్.సి.సి	5.4 x 6.7
25	794	25	వెల్మా అప్పాజీ తండ్రి సింహాచలం	ప్లాట్ నెం.165	ప్లాట్ నెం.167	రోడ్డు	ప్లాట్ నెం.166 పార్టు	తాటాకుల పెంక	6.15 x 6.25
26	794	26	పైలపాటి రమణ భర్త పైడిరావు	ప్లాట్ నెం.206	రోడ్డు	రోడ్డు	ప్లాట్ నెం.207 పార్టు	తాటాకుల పెంక	2.6 x 35
27	794	27	పైలాల శ్యామలాదేవి భర్త కృష్ణకుమార్	ప్లాట్ నెం.195,196	రోడ్డు	ప్లాట్ నెం.199	ప్లాట్ నెం.192 పార్టు	తాటాకుల పెంక	4.1 x 3.7
28	794	28	మేడూరి శ్రీలక్ష్మి భర్త సత్యనారాయణ	రోడ్డు	ప్లాట్ నెం.191 పార్టు	ప్లాట్ నెం.193	ప్లాట్ నెం.190	తాటాకుల పెంక	3 x 5.15
29	794	29	కోపాల కొత్తయ్య తండ్రి లమ్మారయ్య	రోడ్డు	ప్లాట్ నెం.185 పార్టు	ప్లాట్ నెం.186	ప్లాట్ నెం.182	తాటాకు పెంక, పూరి	4.1 x 5.5
								బేస్‌మెంట్	5.5 x 7.6
30	794	30	చీమకుర్తి వివి పోశారావు తండ్రి రామారావు	ప్లాట్ నెం.184	ప్లాట్ నెం.183	ప్లాట్ నెం.186	ప్లాట్ నెం.183 పార్టు	తాటాకుల పెంక	6.7 x 7.3
31	794	31	కోటే దుర్గారావు తండ్రి నాగేశ్వరరావు	ప్లాట్ నెం.209	ప్లాట్ నెం.237 పార్టు	ప్లాట్ నెం.230	ప్లాట్ నెం.232	తాటాకుల పెంక	7.00 x 5.5
32	794	32	పైలా వివి రామారావు తండ్రి రామన్న	రోడ్డు	ప్లాట్ నెం.228 పార్టు	దారి	ప్లాట్ నెం.237	పశువుల పాక	4.20 x 7
33	794	33	బోదా కోటేశ్వరరావు తండ్రి కృష్ణ	ప్లాట్ నెం.236 పార్టు	ప్లాట్ నెం.239 పార్టు	ప్లాట్ నెం.237	ప్లాట్ నెం.235	పశువుల పాక	5.2 x 6.3
34	794	34	మిరియాల లక్ష్మణరావు తండ్రి వీరాస్వామి	గ్ర్య ప్లాట్ నెం.235	ఖాళీస్థలం	ప్లాట్ నెం.239 పార్టు	ఖాళీస్థలం	తాటాకుల పెంక	3.5 x 6.2
35	794	35	గొర్ల పైడిరాజు తండ్రి సత్యనారాయణ	ప్లాట్ నెం.241	ప్లాట్ నెం.240 పార్టు	ప్లాట్ నెం.234 పార్టు	ప్లాట్ నెం.238 పార్టు	ధాన్యం గిడ్డంగి	1.4 x 5.1
36	794	36	పైలా వివి సత్యనారాయణ తండ్రి రామారావు	ప్లాట్ నెం.258	ప్లాట్ నెం.258 పార్టు	రోడ్డు	ప్లాట్ నెం.256 పార్టు	ధాన్యం గిడ్డంగి	4.2 x 3.8
37	794	37	మేడూరి శ్రీను	ప్లాట్ నెం.257	ప్లాట్ నెం.258 పార్టు	రోడ్డు	ప్లాట్ నెం.256 పార్టు	తాటాకుల పెంక	4.00 x 5.25
								పందిరి	2.00 x 3.05
38	794	38	పైలా శ్రీనివాసరావు	ప్లాట్ నెం.257	ప్లాట్ నెం.258 పార్టు	రోడ్డు	ప్లాట్ నెం.256 పార్టు	తాటాకుల పెంక	6.00 x 6.1
39	794	39	కలపర్తి రాంబాబు తండ్రి సూర్యారావు	ప్లాట్ నెం.257	ప్లాట్ నెం.258 పార్టు	రోడ్డు	ప్లాట్ నెం.256 పార్టు	ధాన్యం గిడ్డంగి	1.50 x 4.2
40	794	40	రెడ్డి సన్యాసిరావు తండ్రి యర్రయ్య	ప్లాట్ నెం.257	ప్లాట్ నెం.258 పార్టు	రోడ్డు	ప్లాట్ నెం.256 పార్టు	ధాన్యం గిడ్డంగి	1.50 x 4.2

సం/- సి.హెచ్.భాను ప్రసాద్, స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూ.గో.జిల్లా



గోమాతకు జన్మదిన వేడుకలు

- **ముస్లిం రైతు భూతదయ**

నంబులపూలకుంట (అనంతపురం), ఆగస్టు 26: వ్యవసాయం చేసుకుంటూ జీవించే ఆ ముస్లిం రైతు గోమాత పట్ల తన ప్రేమను చాటుకున్నారు. 18 ఏళ్ల క్రితం తన ఇంటనే పుట్టి, సాగుంలో సాయమందిస్తూ.. పంటలు లేనప్పుడు పాడితో జీవనాధారమైన ఆవుకు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించాడు. అనంతరపురం జిల్లా నంబులపూలకుంటకు చెందిన యువరైతు ఇమామ్‌తుల్లా తనకు సేవ చేస్తున్న గోవుకు ఇలా కృత్ఞతలు తెలుపుకొన్నాడు.

నంద్యాల ఫలితం రేపే

- **ఉదయం 8కి లెక్కింపు మొదలు.. పదిన్నరకల్లా ఫలితం!**

కర్నూలు, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా ఉత్కంఠ రేపిన నంద్యాల ఉప ఎన్నిక ఫలితం సోమవారం ఉదయం పదిన్నరకల్లా తేలిపోనుంది. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల్లో నిక్షిప్తమైన ఓటర్ల తీర్పు.. మరికొన్ని గంటల్లో బహిర్గతం కానుంది. పోలింగ్ సరళిని బట్టి స్వీయ అంచనాలతో గెలుపుపై 2 ప్రధాన పార్టీల అభ్యర్థులు ఎవరికి వారే ధీమాగా ఉన్నా.. సర్వేల తీరుతో అభ్యర్థుల్లో ఆందోళన వెంటాడుతోంది. అంతేకాదు.. దీని ఫలితంపై కర్నూలు, కడప, గుంటూరు, అనంతపురం, ఉభయ గోదావరి జిల్లాలతో పాటు కర్ణాటక, తెలంగాణల్లో కూడా వందల కోట్ల మేర పందేలు కాసినవారికి కునుకు కరువైంది. నంద్యాల పాలిటెక్నిక్ కళాశాలలో ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపు సోమవారం ఉదయం 8 గంటలకు ప్రారంభం అవుతుంది. 255 పోలింగ్ కేంద్రాల్లో పోలైన ఓట్ల లెక్కింపుకు 14 టేబుళ్లను ఏర్పాటు చేశారు. మొత్తం 19 రౌండ్లలో కౌంటింగ్ పూర్తవుతుంది. సిబ్బందికి శనివారం కర్నూలులో కలెక్టర్ నేతృత్వంలో ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు.

స్టార్ క్యాంపెయినర్ల ఖర్చు టీడీపీ అభ్యర్థి ఖాతాలోకే: ఈసీ

న్యూఢిల్లీ, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి చేసిన ఎన్నికల వ్యయంపై కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ) కీలక నిర్ణయం తీసుకుంది. ఆయన తరపున ఆ పార్టీ అగ్రనేతల ప్రచారానికి అయిన ఖర్చును ఆయన ఖాతాలోనే వేయాలని నిర్ణయించింది. సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రచారంలో పాల్గొన్నారు. ప్రజాప్రాతినిధ్య చట్టంలోని 77వ సెక్షన్ ప్రకారం పార్టీ అగ్రనాయకుల ప్రచార ఖర్చును అభ్యర్థి ఖర్చుగా పరిగణించరు. ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయిన వారం రోజు ల్లో పార్టీ స్టార్ క్యాంపెయినర్ల(ప్రధాన ప్రచారకర్తలు) పేర్లతో కూడిన జాబితాను ఈసీకి అందించాలి. అయితే గడువులోగా ఈ జాబితాను టీడీపీ ఇవ్వలేకపోయింది. రెండు వారాల తర్వాత సమర్పించింది. దీంతో ఆ జాబితాను ఈసీ పరిగణనలోకి తీసుకోలేదు. గడువులోగా జాబితా ఇవ్వనందున వారి ఎన్నికల ఖర్చును అభ్యర్థి ఖాతాలో వేయాలని ఈసీ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి భన్వర్‌లాల్‌ను ఆదేశించింది. టీడీపీ స్టార్ క్యాంపెయినర్ల జాబితాను తొలగించాలని సూచించింది.

పెళ్లైన ఆరు నెలలకే ఆహుతి!

- **అత్తింట కోడలి అనుమానాస్పద మృతి**



నెల్లిమర్ల, ఆగస్టు 26: ఎన్నో కలలతో వైవాహిక జీవితంలో అడుగుపెట్టిన ఆవె ఆర్నెల్లకే అగ్నికి ఆహుతై పోయింది. విజయనగరం జిల్లా నెల్లిమర్లలో వివాహిత అనుమానాస్పద మృతి కలకలం రేపింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో నెల్లిమర్లకి చెందిన రామారావుతో, చీపురుపల్లి మండలం కుమరాం గ్రామానికి చెందిన రాజేశ్వరి(19) వివాహం జరిగింది. కొద్దిరోజులకే ఆమెను అత్తింటి వారు వేధింపులకు గురిచేయసాగారు. ఆ తర్వాత కొన్నాళ్లకే రాజేశ్వరి తల్లిదండ్రులు ఉపాధి రీత్యా విశాఖపట్నానికి మారడంతో ఆమె తరచూ వారి వద్దకు వెళ్లి వచ్చేంది. దీంతో భర్త, అత్త అనుమానం పెంచుకున్నారు. ఇది సాకుగా పెట్టుకుని ఆమెను నానా మాటలనే వారు, దాడికి దిగేవారు. దీంతో ఆమె శనివారం కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అమిత్ షా పర్యటన వాయిదా


హైదరాబాద్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా ఏపీ పర్యటన వాయిదా పడింది. ఈ నెలాఖరున కేంద్ర కేబినెట్ విస్తరణ నేపథ్యంలో అమిత్ షా పర్యటన వాయిదా పడింది. ఈ విషయాన్ని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కంభంపాటి హరిబాబు ధ్రువీకరించారు.

ఆ 2 రాష్ట్రాలు తోడేస్తున్నాయి

- **కేంద్రానికి కృష్ణా బోర్డు చైర్మన్ లేఖ**

హైదరాబాద్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): ఎగువన ఉన్న మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలు కృష్ణా నీటిని తోడేస్తున్నాయని, దీంతో దిగువ రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు నీటి కష్టాలు తప్పడం లేదని కృష్ణా నదీ యాజమాన్య బోర్డు చైర్మన్ డాక్టర్ ఎస్‌కే శ్రీవాస్తవ తెలిపారు. కృష్ణా నీటిపై నెలకొన్న తాజా పరిస్థితి గురించి కేంద్ర జలవనరుల శాఖ కార్యదర్శికి ఆయన లేఖ రాశారు. ఎగువన ఉన్న మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలు తమ ప్రాజెక్టుల ద్వారా మొత్తం నీటిని మళ్లిస్తున్నాయని, దిగువ రాష్ట్రాలకు ఏమాత్రం విడుదల చేయడం లేదన్నారు. "ఎగువ రాష్ట్రాల్లోని ఆలమట్టి, నారాయణపూర్, ఉజ్జయిని వంటి ప్రాజెక్టులు పూర్తిగా నిండి ఉన్నాయని తెలుగు రాష్ట్రాల అధికారులు తెలిపారు. ఆ ప్రాజెక్టుల్లోకి ఇన్‌ఫ్లో కూడా భారీగానే ఉందన్నారు. ఎఫ్‌ఆర్ఎల్‌కు మించి నిండిపోయిన ప్రాజెక్టుల నుంచి సాగుకు, ఇతర ప్రయోజనాలకు నీటిని మళ్లిస్తూ దిగువన ఉన్న శ్రీశైలం, నాగార్జున సాగర్ వంటి ప్రాజెక్టులకు నీటిని విడుదల చేయడం లేదన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం కనీసం తాగు నీటిని కూడా సరఫరా చేయలేని దుర్భర పరిస్థితి నెలకొంది" అని శ్రీవాస్తవ వివరించారు. "రుతుపవనాలకు నెల మాత్రమే మిగిలి ఉందని, ఇప్పటికీ తమ రాష్ట్రాల్లోని పంటలకు నీటిని అందించలేకపోతున్నామని, విషయాన్ని కేంద్రానికి వివరించాలని తెలుగు రాష్ట్రాల అధికారులు కోరారు. కృష్ణా బేసిన్‌లో కేటాయింపులకు అనుగుణంగా ఎగువ రాష్ట్రాలు కింది రాష్ట్రాలకు నీటిని విడుదల చేసేలా ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు.

భుజాన బిందెతో 5 నిమిషాల్లో
వంద గుంజీలు!



పెద్దవడుగూరు, ఆగస్టు 26: స్కూల్లో టీచర్ 100 గుంజీలు తీయమంటే చిన్న పిల్లలే వామ్మో మా వల్ల కాదు అనేస్తారు!! కానీ ఆయన వయసు 65 ఏళ్లు!! కేవలం ఐదు నిమిషాల్లోనే వంద గుంజీలు తీసేశాడు.. గుంజీలంటే మామూలుగా కాదు.. భుజంపై బిందె కూడా ఉంది!! అనంతపురం జిల్లా పెద్దవడుగూరుకు చెందిన కుమ్మెత పాండురంగారెడ్డి (65) గ్రామంలోని గణపతి మండపంలో తన ఘనతను చాటుకున్నాడు. అరవైల్లోనూ కుర్రాడిలా వేగంగా గుంజీలు తీశాడు. గతంలో శబరిమలై, తిరుపతి కొండను కూడా వేగంగా ఎక్కి అబ్బురపరిచాడు. కళ్లకు గంతలు కట్టుకొని ద్విచక్రవాహనాలు నడపడం వంటి విన్యాసాలు కూడా చేశాడు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

స్పెషల్ కలెక్టరు (భూసేకరణ) వారి కార్యాలయం,పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

రేఖా నం. సి1/479/2017 తేది: 24.08.2017

ఫారం నెం.VI (ఎ)

(2013వ సంవత్సరం 30వ చట్టము వలన భూసేకరణ, పునరావాసం, పునస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్-11 (1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 19, సబ్‌రూల్ (1) ననుసరించి)

ప్రాథమిక ప్రకటన

ఈ దిగువ సుదహరించిన షెడ్యూలు దాఖలు భూములను పశ్చిమగోదావరి జిల్లా పెదవేగి మండలం రాయన్నపాలెం గ్రామం నందు ప్రజా ప్రయోజనముకై అనగా చింతలపూడి ఎత్తిపోతల పథకం కొరకు నిర్మాణము కొరకు డి-18 ఆర్ @కి.మి.23.725 ఆఫ్ మేజర్ -3 ఆఫ్ టి.ఐ.బి.సి. నుండి కి.మి 0.902 నుండి కి.మి 2.400 వరకు భూమి కావలయునని స్పెషల్ కలెక్టరు (భూసేకరణ) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున, 2013వ సంవత్సరము, 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) నిబంధనలననుసరించి ఇందుకు సంబంధించిన యావన్మందికి ఇందుమూలంగా నోటీసు జారీచేయబడినది.

చింతలపూడి ఎత్తిపోతల పథకంకు సంబంధించి అధ్యయనం చేయబడినది. ఈ భూసేకరణ వలన నిర్వాసితులైన కుటుంబాలు ఏమియు లేవు.

స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు పైన పేర్కొనిన చట్టంలో సెక్షన్ 12 క్రింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించి ప్రత్యేక ఉపకలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు కుడి ప్రధాన కాలువ యూనిట్-2, ఏలూరు వారికి వారి సిబ్బందికి మరియు పనివారలకు ఆ భూముల భూసేకరణకై పై సెక్షన్ క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించేందుకు అధికారము ఇవ్వబడినది.

పై చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి, ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేదీ నుండి ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం / ప్రత్యేక ఉపకలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన కాలువ, యూనిట్-2 ఏలూరు వారి ముందస్తు అనుమతి లేనిదే ఏవ్యక్తి ప్రకటనలో తెలిపిన భూమిని ఏవిధమైన అమ్మకం/కొనుగోలు (క్రయ విక్రయములు) లేదా ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియజేయడమైనది.

పై చట్టంలో సెక్షన్ 15 ననుసరించి భూసేకరణ పై ఏమైనా అభ్యంతరములు / ఆక్షేపణలు ఉన్న యెడల సంబంధించిన వ్యక్తి/ వ్యక్తులు ఈ ప్రకటనలు ప్రచురించబడిన తేదీ నుండి 60 (అరువది) దినములలోగా ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం / ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన కాలువ, యూనిట్-2, ఏలూరు వారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకొనవచ్చును.

గ్రామం : రాయన్నపాలెం **షెడ్యూలు** మండలం : పెదవేగి

క్రమ సంఖ్య	సర్వే.నెం	మొత్తం విస్తీర్ణం	భూసేకరణ నందు విస్తీర్ణం	రైతు పేరు (తండ్రి / భర్త పేరు)	హద్దులు: తూర్పు	పడమర	ఉత్తరం	దక్షిణం	రిమార్కులు
1	20/20	25.91	0.64	మోట సుబ్బారావు	5	24	21	17	సాగుభూమి
2	20/423	14.66	1.17	మోట సుబ్బారావు	5	24	21	17	సాగుభూమి
3	20/424	11.82	0.81	మోట సుబ్బారావు	5	24	21	17	సాగుభూమి
4	20/425	15.40	0.30	మోట సుబ్బారావు	5	24	21	17	సాగుభూమి
5	189	25.38	0.12	బూరుగుపల్లి కృష్ణారావు	191	218	195	188	సాగుభూమి
6	196/1	1.89	0.62	నేతిపైన త్రిమూర్తులు తండ్రి గంగరాజు నేతిపైన పూర్ణచంద్రరావు తండ్రి గంగరాజు	198	200	199	194	సాగుభూమి
7	199/1	2.76	0.07	విదురల శ్రీరంగనాటి భర్త వాగేశ్వరరావు మరియు ఇతరులు	16	198	17	196	సాగుభూమి
8	199/2	2.76	0.83		16	198	17	196	సాగుభూమి
మొత్తం			4.53						

సం/- సి.హెచ్.భాను ప్రసాద్, స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూ.గో.జిల్లా

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

స్పెషల్ కలెక్టరు (భూసేకరణ) వారి కార్యాలయం,పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

రేఖా నం. బి1/485/2017 తేది: 24.08.2017

ఫారం నెం.VI (ఎ)

(2013వ సంవత్సరం 30వ చట్టము వలన భూసేకరణ, పునరావాసం, పునస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్-11 (1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 19, సబ్‌రూల్ (1) ననుసరించి)

ప్రాథమిక ప్రకటన

ఈ దిగువ షెడ్యూల్లో చూపబడిన పశ్చిమగోదావరి జిల్లా పోలవరం మండలం పైడిపాక గ్రామం నందలి భూమి ప్రజాహిత కార్యాలకు అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ముంపునకు గురయ్యే నిమిత్తం అవసరమైనట్లు స్పెషల్ కలెక్టరు (భూసేకరణ) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం తూర్పుగోదావరి జిల్లా వారు భావించినందున భూసేకరణ, నష్టపరిహారం, పునరావాస, పునరపాధి కల్పన చట్టము - 2013 నందలి 11వ విభాగపు 1వ ఉప విభాగములోని నిబంధనలననుసరించి ఈ విషయం గురించి ఇందుకు సంబంధించిన యావన్మందికి ఎరుక నిమిత్తము ఇందుమూలముగా నోటీసు జారీచేయబడినది.

పోలవరం ఇరిగేషన్‌ప్రాజెక్టు, సంబంధించి పర్యావరణం ప్రభావం మదింపు (ఇఐఎ) క్లియరెన్స్ భారత ప్రభుత్వం వారి అటవీ మరియు పర్యావరణ మంత్రిత్వశాఖ వారి లేఖ నెం.జె-12011/74/2005-1ఎ1, తేది.25-10-2005 ప్రకారం జారీ చేయబడినది. ఈ భూసేకరణ వలన సుమారు 29 కుటుంబాలు నిర్వాసితులగుదురు.

ఈ ప్రాజెక్టు వలన పైన పేర్కొన్న గ్రామం ముంపునకు గురి అగుటవలన అందలి 27 కుటుంబాలు నిర్వాసితులైనారు.

చట్టంలోని విభాగం 43(1) క్రింద ప్రాజెక్టు అధికారి, సంయుక్త కలెక్టరు, పశ్చిమగోదావరి జిల్లా వారిని బాధిత కుటుంబాలకు పునరావాస, పునరపాధి కల్పన కల్పించు నిమిత్తం కార్యనిర్వాహకునిగా నియమించుచూ ప్రభుత్వ జి.ఓ.ఎమ్.ఎస్.నెం.1 ఇరిగేషన్- సి.ఎ.డి (పిడబ్ల్యుఆర్.ఆర్.ఎ-2) డిపార్టుమెంటు తేది.2-01-2015 నందు ప్రకటించబడెను.

స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు చట్టంలోని విభాగము 12 క్రింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించేందుకు ప్రత్యేక కలెక్టరు, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు రాజమహేంద్రవరం / స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన కాలువ యూనిట్-1, కొవ్వూరు వారికి వారి సిబ్బందికి పనివారలకు ఇందుమూలముగా అధికారము ఇవ్వబడినది.

పై చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి, ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేదీ నుండి ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం / ప్రత్యేక ఉపకలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన కాలువ, యూనిట్-1 కొవ్వూరు వారి ముందస్తు అనుమతి లేనిదే ఏవ్యక్తి ప్రకటనలో తెలిపిన భూమిని ఏవిధమైన అమ్మకం/కొనుగోలు (క్రయ విక్రయములు) లేదా ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియజేయడమైనది.

పై చట్టంలో సెక్షన్ 15 ననుసరించి భూసేకరణ పై ఏమైనా అభ్యంతరములు / ఆక్షేపణలు ఉన్న యెడల సంబంధించిన వ్యక్తి/ వ్యక్తులు ఈ ప్రకటనలు ప్రచురించబడిన తేదీ నుండి 60 (అరువది) దినములలోగా ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం / స్పెషల్ డిప్యూటీ కలెక్టరు, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన కాలువ, యూనిట్-1, కొవ్వూరు వారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకొనవచ్చును.

జిల్లా : పశ్చిమగోదావరి మండలం : పోలవరం **షెడ్యూలు** గ్రామం : పైడిపాక

క్రమ సంఖ్య	సర్వే నెం స.డి.నెం.	ప్లాట్ నెం.	సంబంధిత ఆసామి పేరు మరియు చిరునామా	సరిహద్దులు: ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు మరియు కట్టడముల వివరాలు	
1	2	3	5	6ఎ	6బి	6సి	6డి	7	
1	76	1	పేరుబోయిన నాగేశ్వరరావు తండ్రి నరసింహమూర్తి	ఖాళీస్థలం	దారిమార్గం	ఖాళీస్థలం	దారిమార్గం	ఎసిసి రూఫ్	5.38 x 5.82
								ఎసిసి రూఫ్ టాయిలెట్స్	1.50 x 2.18
2	76	2	రాపాక వెంకట్ తండ్రి చినకొండయ్య	ఖాళీస్థలం	ఖాళీస్థలం	ఖాళీస్థలం	ఖాళీస్థలం	ఎసిసి రూఫ్	3.25 x 5.25
3	76	3	బొట్టా అప్పారావు తండ్రి వెంకటకృష్ణారావు	ఖాళీస్థలం	ఖాళీస్థలం	ఖాళీస్థలం	దారిమార్గం	అప్ టు ప్లింత్ బేస్‌మెంట్	5.85 x 5.85
								కాంపౌండ్ వాల్	5.8 ఆర్‌యం
								పశువుల పాక	4.32 x 3.50
4	76	4	ఖండవల్లి చంటిబాబు తండ్రి బుల్లబ్బాయి	ఖాళీస్థలం	ఖాళీస్థలం	ప్లాటు నెం.9	ఖాళీస్థలం	బంగాళా పెంకుటిల్లు	2.94 x 4.4
5	76	5	నూకి రామసీత భర్త ముసలయ్య	ఖాళీస్థలం	ఖాళీస్థలం	దారిమార్గం	ఖాళీస్థలం	ఆర్.సి.సి స్లాబ్ టాయి లెట్స్	1.70 x 1.45
								బేస్‌మెంట్	7.75 x 9.17
								టాయిలెట్ రూఫ్	5.10 x 4.2
6	76	6	ఎలుబండి పోశేశ్వరరావు తండ్రి సత్యనారాయణ	దారిమార్గం	దారిమార్గం	ఖాళీస్థలం	దారిమార్గం	తాటాకుల పైకప్పు	4.70 x 5.6
7	76	7	ఉక్కునూరి నిరోష భర్త పోశిబాబు	ఖాళీస్థలం	ఖాళీస్థలం	ఖాళీస్థలం	ఖాళీస్థలం	తాటాకుల పైకప్పు	4.7 x 5.0
8	76	8	కుంచే వెంకట రాజేష్ కుమార్ తండ్రి వెంకటరత్నం	ఖాళీస్థలం	ఖాళీస్థలం	ఖాళీస్థలం	ఖాళీస్థలం	ఆర్.సి.సి స్లాబ్ టాయి లెట్స్	1.70 x 2.3
								కాంపౌండ్‌వాల్	55.50 ఆర్‌యం
9	76	9	వీర్నాల జాన్ కృష్ణ తండ్రి భీమరాజు	ఖాళీస్థలం	ఖాళీస్థలం	ఖాళీస్థలం	ప్లాటు నెం.4	ఎసిసి	2.60 x 5.75
10	76	10	వీర్నాల నాగవెంకట రత్నం తండ్రి సత్యనారాయణ	ఖాళీస్థలం	ఖాళీస్థలం	ఖాళీస్థలం	ఖాళీస్థలం	ఎసిసి రూఫ్	3.20 x 3.7
11	76	11	గోలి అశోక్ కుమార్ తండ్రి అభిమన్యు	ఖాళీస్థలం	దారిమార్గం	ఖాళీస్థలం	ఖాళీస్థలం	తాటాకుల పైకప్పు	3.15 x 3.3
12	76	12	కప్పల పాప భర్త రాజేంద్రవరప్రసాద్	ఖాళీస్థలం	ఖాళీస్థలం	ఖాళీస్థలం	ఖాళీస్థలం	ఆర్‌సిసి	1.73 x 2.05
								కాంపౌండ్‌వాల్	12.45 ఆర్‌యం
13	48	13	రాపాక చిన వెంకటేష్ తండ్రి మనోహర్	ఖాళీస్థలం	దారిమార్గం	ఖాళీస్థలం	రోడ్డు నెం.45	తాటాకుల పైకప్పు	4.00x 4.1
14	76	14	పుట్టిక వరలక్ష్మి భర్త చౌదరి	ఖాళీస్థలం	ఖాళీస్థలం	ఖాళీస్థలం	ఖాళీస్థలం	తాటాకుల పైకప్పు	4.80x 4.80
15	76	15	మిరియాల ముసలయ్య తండ్రి బ్రాహ్మణుడు	ఖాళీస్థలం	ఖాళీస్థలం	ఖాళీస్థలం	ఖాళీస్థలం	ఎసిసి రూఫ్	7.90x 7.90
16	76	16	మిరియాల రామకృష్ణ తండ్రి ముసలయ్య	ఖాళీస్థలం	ఖాళీస్థలం	ఖాళీస్థలం	ఖాళీస్థలం	తాటాకుల పైకప్పు	5.60x 5.60
17	76	17	కర్రి తిరుపతిరావు తండ్రి సత్యనారాయణ	దారిమార్గం	దారిమార్గం	ఖాళీస్థలం	ఖాళీస్థలం	తాటాకుల పైకప్పు	5.10x 5.10
18	76	18	కోట్ల చిన్న తండ్రి నాగేశ్వరరావు	దారిమార్గం	దారిమార్గం	ఖాళీస్థలం	ఖాళీస్థలం	ఎసిసి పెంక	2.70 x 5.78
								తాటాకుల పైకప్పు	4.70 x 3.75
								పందిరి	5.20 x 5.20
19	76	19	మల్లపురెడ్డి వెంకటరమణ తండ్రి పడుకొండలు	దారిమార్గం	ఖాళీస్థలం	ఖాళీస్థలం	ఖాళీస్థలం	తాటాకుల పైకప్పు	5.00x 4.30
20	76	20	అంబటి ధనలక్ష్మి భర్త శ్రీను	దారిమార్గం	దారిమార్గం	దారిమార్గం	దారిమార్గం	ఆర్‌సిసి	2.85x 3.19
21	76	21	బందెల చంటి బాబు నాగేశ్వరరావు	ఖాళీస్థలం	ఖాళీస్థలం	ఖాళీస్థలం	ఖాళీస్థలం	ఎసిసి రూఫ్	4.17x 5.44
								సిసి ఫ్లోరింగు	1.78x 4.80
								బేస్‌మెంట్	4.17x 5.44
22	76	22	ఉప్పల చిరంజీవి తండ్రి సంకురయ్య	ఖాళీస్థలం	దారిమార్గం	దారిమార్గం	ఖాళీస్థలం	తాటాకుల పైకప్పు	4.80x 6.45
23	76	23	వెంగల బుల్లియ్య తండ్రి నాజాజ	దారిమార్గం	ఖాళీస్థలం	ఖాళీస్థలం	ఖాళీస్థలం	తాటాకుల పైకప్పు	5.30x 5.60
24	48	24	పీర్నాల శ్రీను తండ్రి ముసలయ్య	ఖాళీస్థలం	దారిమార్గం	ఖాళీస్థలం	ప్లాటు నెం.45	తాటాకుల పైకప్పు	4.10x 4.00
25	76	25	గుండు సత్తియ్య తండ్రి నీలయ్య	ఖాళీస్థలం	ఖాళీస్థలం	దారిమార్గం	ఖాళీస్థలం	తాటాకుల పైకప్పు	4.00x 6.25
26	76	26	వెంగల రాజేష్ తండ్రి చిట్టియ్య	ఖాళీస్థలం	దారిమార్గం	ఖాళీస్థలం	ఖాళీస్థలం	తాటాకుల పైకప్పు	4.30x 4.25
27	76	27	వెంగల రాంబాబు తండ్రి చిట్టియ్య	దారిమార్గం	దారిమార్గం	ఖాళీస్థలం	ఖాళీస్థలం	దూడ్లపాక	5.25x 5.65
28	76	28	గట్టు సత్యనారాయణ	ఖాళీస్థలం	దారిమార్గం	ఖాళీస్థలం	ఖాళీస్థలం	తాటాకుల పైకప్పు	4.2x 5.7
29	76	29	గట్టు పెద్దఅప్పారావు	ఖాళీస్థలం	దారిమార్గం	ఖాళీస్థలం	ఖాళీస్థలం	తాటాకుల పైకప్పు	4.5x 6.2

సం/- సి.హెచ్.భాను ప్రసాద్, స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూ.గో.జిల్లా



శ్రియను చూసీ చూడగానే మన పక్కింటి అమ్మాయే గుర్తుకొస్తుంది. ఇంకా చెప్పాలంటే మన ఇంట్లో అమ్మాయి లానే అనిపిస్తుంది. తెలుగు, తమిళంలో దాదాపు అగ్రహీరోలందరి సరసనా ఆడిపాడిన నటి శ్రియ. 'ఇష్టం'తో తెలుగు తెరకు పరిచయమై వెండితెరను ఏలిన ఈ హరిద్వార్ సుందరి, 'మనం'తో మళ్ళీ అగ్రహీరోల సినిమాల్లో నటిస్తున్నారు. తాజాగా 'పైసా వసూల్'లో జర్నలిస్ట్ పాత్రలో తెరపైకి వస్తున్న శ్రియ 'నవ్య'తో చెప్పిన మనసులోని మాటలు.. ఈ వారం ప్రత్యేకం.



ఆ విషయాలు ఎందుకు చెప్పాలి?

❖ **ఈ మధ్య మా పని మీరు చేస్తున్నారని తెలిసింది?**

ఓహో.. (నవ్వుతూ)! 'పైసా వసూల్'లో జర్నలిస్ట్ కేరక్టర్ చేశాననేనా?

❖ **ఎలా ఉంది జర్నలిజం?**

ఇంట్రస్టింగ్‌గా ఉంది. నేను పోర్చుగల్‌లో ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్ట్‌ని తెలుసా (నవ్వులు)

❖ **హోమ్ వర్క్ ఏమైనా చేశారా?**

రిపోర్టర్స్‌ని గమనిస్తూనే ఉంటా.. నాకూ కొందరు జర్నలిస్ట్ మిత్రులున్నారు. అయినా నేను ఎవరినీ ఇమిటేట్ చేయలేదు. చాలా నేచురల్‌గా చేశాను. అలా చేస్తేనే పూరి గారికి ఇష్టం. షాట్‌లోకి వెళ్లగానే తొలి పెర్ఫార్మెన్స్ చాలా నేచురల్‌గా ఉంటుందని పూరిగారి నమ్మకం. 'పైసా వసూల్'లో అదే చేశాం. అందంగా, ఆసక్తికరంగా, అమాయకంగా, తెలివిగా.. ఇన్ని రకాలుగా బాలయ్య పక్కన కనిపిస్తా.

❖ **బాలకృష్ణ పక్కన మూడో సారి నటించడం ఎలా అనిపించింది?**



ఏమాటకి ఆమాట చెప్పుకోవాలి. 'చెన్నకేశవరెడ్డి' షూటింగ్ చేసేటప్పుడు నాకు 18 ఏళ్లు. ఇప్పుడున్నంత కాన్ఫిడెంట్‌గా అప్పుడు లేను. అందుకే అప్పుడు ఎలా చేశానో కూడా గుర్తులేదు. కానీ ఆ సమయంలో నన్ను బాలయ్య, దర్శకుడు వినాయక్ నమ్మారు. వాళ్లకు కావాల్సింది చెప్పి చేయించుకున్నారు. చాలా జాగ్రత్తగా చూసుకున్నారు. ఎందుకంటే నేను పెరిగిందంతా హరిద్వార్ అనే టౌన్‌లో. అప్పటికి ఢిల్లీలో 2,3 ఏళ్లున్నా.. నాకు సిటీ కల్చర్ అంత గొప్పగా తెలియదు. అలాంటిది నేను ఇక్కడికి వచ్చినప్పుడు వాళ్లింటి అమ్మాయిలా జాగ్రత్తగా చూసుకున్నారు. ఆ రోజులను నేను అంత తేలిగ్గా మర్చిపోలేను. ఇప్పటికీ బాలయ్య పక్కనుంటే చాలా ప్రొటెక్టివ్‌గా అనిపిస్తుంది.

మేమిద్దరం కలిసి చేసిన రెండో చిత్రం 'గౌతమిపుత్ర శాతకర్ణి'. ఈ సినిమా విషయంలో నాకు దర్శకుడు క్రిష్ చాలా ఇన్‌పుట్స్ ఇచ్చారు. నేను చేసిన అన్ని పాత్రల్లోకీ వాశిష్టీ దేవి పాత్ర క్లిష్టమైంది. శాతకర్ణిగా బాలయ్యను చూడటానికి రెండు కళ్లు చాలవు. ఆయన డైలాగులు చెబుతుంటే అసలు నేను ఈ లోకంలో ఉన్నాననే విషయాన్నే మర్చిపోయేదాన్ని. పూర్తిగా వేరే వేషధారణలో, పదునైన డైలాగులు చెబుతూ నటిస్తుంటే ఆయన్ని చూసి చాలా స్ఫూర్తిపొందేదాన్ని.

తాజాగా 'పైసావసూల్'లో మా జంట చాలా ఫ్రెష్‌గా అనిపిస్తుంది. గత రెండు చిత్రాలకన్నా భిన్నమైన సినిమా ఇది. ఇందులో బాలయ్య ఎనర్జీ పవర్‌హౌస్‌ను తలపిస్తుంది. ఎన్ని సినిమాలు చేసినా, ఆయనతో పనిచేయడం చాలా ఆనందంగా ఉంటుంది. రెడీ టేక్ అనే సౌండ్ వినిపించగానే బాలయ్య సిద్ధంగా ఉంటారు. ఎక్కడా భేషజాలకు పోరు.

చిరాకుపడటం నేను చూడలేదు. ఆయనే కాదు... వాళ్ల కుటుంబసభ్యులందరూ అంతే ప్రేమగా, ఆప్యాయంగా ఉంటారు.

❖ **బాలకృష్ణగారి కుటుంబంతో కలిసి తిరుమలకు కూడా వెళ్లినట్టున్నారుగా?**

అవునండీ. వాళ్ల ఇద్దరమ్మాయిలు నాతో చాలా బాగా ఉంటారు. బాలకృష్ణగారి భార్య వసుంధర మేడమ్ చాలా సింపుల్ మనిషి. అంత గొప్ప కుటుంబం నుంచి వచ్చినా ఇసుమంతైనా గర్వం లేకుండా, అంత సింపుల్‌గా ఎలా ఉంటారా? అని ఆశ్చర్యపోయాను. నేను ఎక్కడి నుంచో వచ్చాను. నాతో వాళ్లు అంత బాగా మాట్లాడాల్సిన అవసరం లేదు. అయినా వసుంధర మేడమ్ నన్ను చాలా బాగా చూసుకున్నారు. ఒకసారి వాళ్లతో నేను, మా అమ్మ తిరుపతికి వెళ్లాం. మాకు ఫ్లైట్‌కి టైమ్ అవుతోందని వసుంధర మేడమ్ తెలుసుకుని, వాళ్లకన్నా ముందు మాకు దర్శనం చేయించారు. అలా స్వామి వారి దర్శనాలను ఇతరుల కోసం ఎవరు వదులుకుంటారు చెప్పండి? వాళ్ల గురించి నేను ఎంత చెప్పినా తక్కువే. నాకు నచ్చిన అందమైన కుటుంబం వాళ్లది.

ఎంతో కొంత నేర్చుకున్నా!

సినిమాల కోసం ప్రత్యేకంగా ఎప్పుడూ ఏమీ నేర్చుకోలేదు. కానీ మా దర్శకులు శంకర్, దీపా మెహతా, విక్రమ్, క్రిష్.. ఏ ఒక్కరో, ఇద్దరో కాదు.. 'ఇష్టం' నుంచి నేను పనిచేసిన ప్రతి దర్శకుడి దగ్గరా ఎంతో కొంత నేర్చుకున్నా. అలాగే చిరంజీవిగారు, వెంకటేశ్, బాలయ్య, పవన్ కల్యాణ్, మహేశ్, ప్రభాస్.. వాళ్లందరితో పనిచేయడం వల్ల కూడా నటిగా, వ్యక్తిగా చాలా ఎదిగా. అంత పేరు, ప్రతిష్ఠలు ఉన్నప్పటికీ సినిమా పట్ల వాళ్లు ప్రదర్శించే ప్యాషన్ చూసి స్ఫూర్తి పొందుతుంటాను.

❖ **మూడు సినిమాలు చేసిన మీరు బాలకృష్ణగారిలో నేర్చుకున్న విషయాలేమైనా ఉన్నాయా?**

బాలయ్యలాగా కన్నతండ్రిని గౌరవించే, ప్రేమించే, ఆరాధించే వ్యక్తిని నేను ఇప్పటిదాకా చూడలేదు. ఏమాత్రం ఖాళీ దొరికినా వాళ్ల నాన్నగారి విషయాలే చెబుతుంటారు. బాలయ్యతో పరిచయం అయ్యాక నేను పెద్దల్ని గౌరవించే తీరులో చాలా మార్పు వచ్చింది. ఈ ప్రపంచంలో మన ఉనికి ఉందంటే అందుకు కారణం తల్లిదండ్రులు. అందుకే మన వంశవృక్షాన్ని ఎప్పుడూ మర్చిపోకూడదని నా ఫ్రెండ్స్‌తోనూ చెబుతుంటా. ఆయనలో నేను నేర్చుకున్న ఇంకో విషయం సంకల్పబలం. ఎప్పుడూ పాజిటివ్‌గా ఉంటే అంతా మంచే జరుగుతుందనే విషయాన్ని తెలుసుకున్నా. ఈ పాజిటివ్ ఎనర్జీని మా 'స్పా'లో పనిచేసే దివ్యాంగుల దగ్గర కూడా చాలా గమనించా.

❖ **ట్రావెలింగ్‌ను బాగా ఇష్టపడతారట కదా?**

నిజమే. ఏ మాత్రం చిన్న గ్యాప్ దొరికినా బ్యాగ్ సర్దుకుని ఎక్కడో ఓ చోటుకి వెళ్తాను. నాకు ఫేవరెట్ ప్లేస్‌లు ఉండవు. నాకు జర్నీ ఇష్టం. ప్రయాణం శారీరకంగా అలసటను కలిగిస్తుందేమో కానీ, మానసికంగా ఉల్లాసాన్ని కలిగిస్తుంది. తెలివితేటలు పెరగడానికి ఎక్కువగా సహకరిస్తుంది. నటిని కావడం వల్ల చాలా మంది చూడలేని, చూడని ప్రదేశాలను కూడా చూడగలిగాను. అదే సగటు మహిళగా ఉంటే, ఇన్ని ప్రదేశాలను చూసేదాన్నో, లేదో నాకు తెలియదు. ట్రావెలింగ్ అనగానే ఫారిన్ లొకేషన్స్‌నే ఊహించుకోవద్దు. స్లమ్స్‌లో చేసిన షూటింగ్‌ను కూడా నేను పరిగణనలోకి తీసుకుంటా.

❖ **అలా ప్రయాణించడం వల్ల నేర్చుకున్న విషయాలను మాతో పంచుకుంటారా?**

అలా చెప్పమంటే ఏం చెప్పాలి..? మ్... నాకు నాటకాలంటే ఇష్టం. అందులోనూ సంగీత ప్రధానమైన నాటకాలను చాలా ఇష్టపడతా. ప్రస్తుతం ఓ నాటకానికి స్క్రిప్ట్ రాసే పనిలో ఉన్నా. ఇదంతా నా జర్నీ వల్లనే సాధ్యమైంది. కొత్తకొత్తగా ఎలా రాయవచ్చో కూడా తెలుసుకుంటున్నా. మరో వైపు నూతన్ పట్వర్ధన్‌గారి దగ్గర కథక్‌ను నేర్చుకుంటున్నా.

❖ **ఇంతకు ముందే మీరు కథక్ నేర్చుకున్నట్టున్నారు..?**

చిన్నతనంలో కథక్, రాజస్థానీ ఫోక్ డ్యాన్స్ నేర్చుకున్నా. అయినా ఇప్పుడు మరలా మెరుగులు దిద్దుకుంటున్నా. త్వరలో బెల్లీడ్యాన్స్ కూడా నేర్చుకుంటా.

❖ **షూటింగ్‌లో ఎప్పుడూ ఏదో ఒక పుస్తకంతో కనిపిస్తారని అంటారు.. నిజమేనా?**

నిజమేనండీ. నాకు కెమిస్ట్రీ అంటే భయం కానీ, పుస్తకాలంటే కాదు (నవ్వుతూ). కొత్త పుస్తకం ఏం కనిపించినా వెంటనే చదివేస్తా. కానీ ఫేవరేట్ రైటర్ ఎవరు అని అడిగితే టక్కున చెప్పలేను. ఎందుకంటే రాసే ప్రతి ఒక్కరూ ఎంతో జ్ఞానాన్ని సేకరించి, గుదిగుచ్చి ఇస్తుంటారు. అందుకే నేను ప్రతి రచయితనూ గౌరవిస్తుంటా.

❖ **మీ అందం రహస్యం చెప్పమంటే..?**

అమ్మా నాన్నల వల్లే అని చెప్తా. ఉదయం నిద్ర లేవగానే ప్రశాంతంగా 'ఓమ్' మంత్రాన్ని వింటా. ప్రతి రోజూ జిమ్‌కి వెళ్తా. యోగా, విపాసన మెడిటేషన్ చేస్తా. సమయం ఎక్కువగా ఉంటే స్నేహితులని కలుస్తా. లేకుంటే నేను నటిస్తున్న సినిమా, అందులోని పాత్ర గురించి ఆలోచిస్తా. అనవసరమైన ఆందోళనను దరిచేరనివ్వను. వీలైనంత వరకు ఇంట్లో వండిన పదార్థాలే తింటాను. వంటింట్లో నుంచి వచ్చే ప్రతి వాసనా నన్ను కట్టిపడేస్తుంది. నాకు ఇండియన్ ఫుడ్ ఇష్టం. మన దగ్గరున్నన్ని వెరైటీ డిషెస్ ప్రపంచంలో ఎక్కడా ఉండవని నా నమ్మకం. అందులోనూ నార్త్ టు సౌత్ నేను చాలా వెరైటీలను టేస్ట్ చేశాను.

ష్... ఇది సీక్రెట్!

నేను ఏ దేశం వెళ్లినా ఓ మాగ్నెట్ కొంటాను. అక్కడ నా గదిలో ఉన్న ఫ్రిజ్‌కి పెట్టేస్తాను. ఉదయాన్నే లేచి ఫ్రిజ్ తెరచినప్పుడు ఆ రోజు చేయాల్సిన పనులన్నిటినీ నాకు ఆ మాగ్నెట్ గుర్తు చేస్తుంది. అంటే అది నేరుగా వచ్చి చెబుతుందని కాదు. నాకు దాన్ని చూడగానే అన్నీ గుర్తుకు వస్తాయని అర్థం. సినిమాల్లోకి వచ్చినప్పటి నుంచి నాకు అది అలవాటైంది. ఎవరిని చూసి నేర్చుకున్నాను? నాకు ఈ అలవాటు ఎలా వచ్చిందో మాత్రం అడక్కండి. సమాధానం నాక్కూడా తెలియదు.

❖ **నటనలో అనుభవం ఉన్నప్పటికీ హోమ్ వర్క్ అవసరమేనంటారా?**

చాలా అవసరం. అనుభవానికి, హోమ్ వర్క్‌కీ సంబంధం ఉండదు. దేని రూటు దానిదే. ఎంత అనుభవం ఉన్నప్పటికీ ఏ రోల్‌కి ఆ రోల్ కొత్తగానే ఉంటుంది కాబట్టి హోమ్ వర్క్ చేయాల్సిందే. వాయిస్ మాడ్యులేషన్ కోసం నిరంతరం సాధన చేస్తూనే ఉండాలి. కాస్ట్యూమ్స్ గురించి, మేకప్ గురించి.. రకరకాలుగా అప్‌డేట్ అవుతూనే ఉండాలి.

❖ **దాదాపు 17 ఏళ్లుగా నాయికగా కొనసాగుతున్నారు.. ఎత్తుపల్లాలుంటాయి.. అలాంటప్పుడు మిమ్మల్ని మీరు ఎలా మోటివేట్ చేసుకునేవారు?**

మీరేమీ అనుకోనంటే ఒక మాట చెప్పనా? 16, 17అంటూ పరిశ్రమలో ఎన్నేళ్లున్నామన్న లెక్క అవసరమేనంటారా? పదహారేళ్లా? ఇరవయ్యా? అని ఏళ్ల ఎప్పుడూ లెక్కపెట్టుకోవాల్సిన అవసరం లేదు. ఆ మాటకొస్తే ఇలా లెక్కలు తీసే వాళ్ల అత్యధిక శాతం నాకు ఎదురైన వాళ్లలో మహిళా జర్నలిస్ట్‌లే ఉన్నారు. మేల్ జర్నలిస్టులు 'ఎన్నేళ్ళు' అని ఆరా తీయడంలో కాసింత తగ్గే ఉంటారు. 'ఇన్నిన్నేళ్లు ఎలా సర్వైవ్ కాగలుగుతున్నారు' అనే ప్రశ్నను హీరోలను చూసి ఎందుకు అడగడం లేదు? నిజజీవితంలో 35-40 ఏళ్లున్న మహిళలు తమ భర్తలతో మరలా ప్రేమలో పడరా? ఒకవేళ దురదృష్టవశాత్తూ 35 ఏళ్ల మహిళ తన భర్తను పోగొట్టుకుంటే, మరలా జీవితాన్ని వెతుక్కోదా? కొత్త జంటను ప్రేమించదా? 40 ఏళ్లలోనూ ప్రేమలోనూ పడవచ్చు కదా... నాకు ఎదురయ్యే ప్రశ్నల్లో ఇలాంటిదే మరో ప్రశ్న... 'ఎప్పుడు పెళ్లి చేసుకుంటారు?' అని. అసలు ఆ ప్రశ్నను ఎందుకు అడగాలనిపిస్తుందో నాకు అర్థం కాదు. సినిమాలకు ఏమాత్రం సంబంధం లేకుండా ఈ పరిశ్రమ మీద ఇష్టంతో ఇక్కడికి వచ్చి సెటిల్ అయి, సక్సెస్ కావడం అంత తేలిక కాదు.

అలా వచ్చిన మమ్మల్ని కెరీర్ టాప్‌లో ఉండగానే 'ఎప్పుడు పెళ్లి చేసుకుంటారు?' అని ఎందుకు అడుగుతారో అర్థం కాదు. వీటన్నిటికీ బదులు నేను చేసిన ఏదో ఒక మంచి పాత్ర గురించి మాట్లాడవచ్చు కదా? అయినా పెళ్లి గురించి ఎందుకు? పెళ్లి చేసుకున్నంత మాత్రాన సినిమాలకు దూరం కావాలనే రూల్ ఉందా? అసలు పెళ్లికి, నటనకు సంబంధం ఉందా? పెళ్లయిన అమ్మాయిలు సెక్సీగా ఉండరని ఎవరైనా చెప్పారా? ఆ మాటకు వస్తే భర్తలకు తమ భార్యలు హాట్‌గా కనిపించరా? అసలు పెళ్లయిన వాళ్లు సెక్సీగా ఉండనప్పుడు వాళ్ల కాపురాలు ఎలా సాగుతున్నాయి? పిల్లలు ఎలా పుడుతున్నారు? పిల్లలు స్వర్గం నుంచి నేరుగా ఊడిపడుతున్నారా? సారీ.. మిమ్మల్ని ఉద్దేశించి కాదు.. ఎప్పటి నుంచో నా మనసులో ఉన్న మాటలివి.

❖ **అంటే ప్రేమ గురించి, పెళ్లి గురించి చెప్పుకోవడానికి ఇష్టపడరా?**

అసలు ఆ ప్రస్తావన ఎందుకు అని అంటున్నా. నా వ్యక్తిగత విషయాలను ఎవరితోనూ పంచుకోవడానికి ముమ్మాటికీ ఇష్టపడను.

❖ **మీకు నచ్చే అబ్బాయిలో ఎలాంటి లక్షణాలుంటాయి?**

ఎదుటివ్యక్తికి స్పేస్ ఇవ్వడం తెలిసిన వాళ్లంటే నాకు ఇష్టం. మరీ ముఖ్యంగా అంశాల పట్ల నిర్దిష్టమైన అవగాహన ఉన్నవారు నచ్చుతారు. స్వయంకృషితో వృద్ధిలోకి వచ్చిన వారిని గౌరవిస్తాను. బాగా ప్రయాణాలు చేసే వారన్నా ఇష్టమే. హార్డ్ వర్కింగ్ నేచర్ ఉన్నవారిని ఇట్టే గుర్తుపట్టేయగలను.

❖ **మీకు ఫ్రైడే ఫీవర్ ఉంటుందా?**

ఫీవర్ అని అనను కాదు. ఓ కరకమైన నెర్వస్‌నెస్ తప్పకుండా ఉంటుంది. నిర్మాత కోట్లు పెడతారు. నటీనటులు, సాంకేతికనిపుణులు అత్యంత విలువైన సమయాన్ని



మనసుతో చూడాలి!

స్క్యూబా డైవింగ్‌ను అమితంగా ఇష్టపడతాను. ఆ మధ్య మాల్దీవుల్లో కూడా డైవ్ చేశా. షార్క్‌తో డైవింగ్ చాలా థ్రిల్లింగ్‌గా ఉంటుంది. ఎలాంటి హాని కలగదు. డైవ్‌ను చాలా ఎంజాయ్ చేశా. సీ లైఫ్‌ని చూడాలనుకునేవారిని నేను విన్నవించుకునేది ఒక్కటే. సీ లైఫ్‌ని, అక్వేరిక్ లైఫ్‌ని ఓషన్ పార్కుల్లోనో, పెద్ద అక్వేరియంలోనో చూడాలనుకోవద్దు. మనల్ని జైల్లో వేస్తే ఎలా ఉంటుందో, పాపం జలచరాలను తీసుకొచ్చి పెద్ద అక్వేరియంలలో బంధిస్తే వాటికి కూడా అలాగే ఉంటుంది. కాబట్టి సీ లైఫ్ అందాలను కళ్లతో చూడాలనుకోవడంలో తప్పు లేదు, మనసుతో వాటి బాధను కూడా అర్థం చేసుకోవాలి.

పరిస్థితులకు భయపడరు

నాకు 15 ఏళ్లున్నప్పుడు హరిద్వార్‌లో అంధుల పాఠశాలకు వెళ్లేదాన్ని. ఖాళీ సమయాల్లో అక్కడికి వెళ్లి వారితో కలిసి పనిచేసేదాన్ని. వారికి చేతనైనంత సాయం చేయాలని నాకు ఎప్పటి నుంచో ఉంది. అదే స్ఫూర్తితో ఓ ఎన్జీఓ మొదలుపెట్టి 'స్పా' ఏర్పాటు చేశాను. మామూలుగా చూపున్న వారితో మసాజ్‌లు చేయించుకోవడానికి చాలా మంది ఇబ్బంది పడతారు. కానీ వీరి దగ్గర చాలా సౌకర్యంగా భావిస్తారు. నేను మా స్టాఫ్ నుంచి నేర్చుకున్న కీలకమైన అంశం ఏంటంటే - పాజిటివ్ థింకింగ్. ప్రపంచాన్ని మిగిలినవాళ్లు చూసే దృష్టి వేరు. వాళ్లు చూసే దృష్టి వేరు. చిన్న చిన్న విషయాలకు అబద్ధాలు చెప్పడం వాళ్లకు చేతకాదు. పరిస్థితులను చూసి వాళ్లు భయపడరు. ఒకవేళ ఇబ్బందులు ఎదురైనా వాటి నుంచి బయటపడటం వాళ్లకు చాలా బాగా తెలుసు.



ఎప్పుడు కలిసినా 'ఈ రోజు ఎంతో బావుంది. ఇవాళ చాలా మంచి రోజు.. మానసికంగా ప్రశాంతంగా ఉంది. నిన్న బ్యూటీఫుల్ సినిమా చూశాను..' వంటి పాజిటివ్ మాటలే చెబుతారు. సినిమాను వాళ్లు చూడలేరు. కానీ వింటారు. అందులోని సౌందర్యాన్ని ఆస్వాదిస్తారు. కానీ అన్నీ ఉన్న మనం లోపాలు వెతుకుతుంటాం. వాళ్లతో మాట్లాడిన ప్రతిసారీ నాకు కొత్త ప్రదేశాన్ని చూసినట్టుగా, ఈ లోకంలో మళ్లీ పుట్టినట్టుగా అనిపిస్తుంటుంది.











దృశ్యం

స్టార్ పాలిటిక్స్

దక్షిణాది రాష్ట్రాల్లో ఇప్పుడు పొలిటికల్ 'స్టార్' వార్ నడుస్తోంది. ఇప్పటికే క్రియాశీల రాజకీయాల్లోకి వచ్చిన వాళ్లు, వస్తామని చెబుతున్నవాళ్లు, వచ్చే అవకాశాలు ఉన్నాయని సంకేతాలు వెల్లడిస్తున్నవాళ్లతో రాజకీయ రంగం వేడెక్కుతోంది.

పొలిటికల్ స్టార్ స్టంట్!


రజనీకాంత్


కమల్‌హసన్

చరిత్రనోసారి పరికించి చూస్తే.. భారత రాజకీయాలపై.. ప్రత్యేకించి దక్షిణ భారత రాజకీయాలపై సినిమా స్టార్ల ప్రభావం స్పష్టం. తమిళనాట ఎంజీఆర్, తెలుగునాట ఎన్టీఆర్ రాజకీయాలను శాసించిన తర్వాత రాజకీయ రంగానికీ, సినిమా రంగానికీ మధ్య విడదీయలేని బంధం ఏర్పడింది. ప్రధానంగా సినీ స్టార్లు రాజకీయాల్లోకి రావడం ఒక ట్రెండుగా మారింది ఎన్టీఆర్ వల్లేననేది నిస్సందేహం. కన్నడ కంఠీరవ రాజ్‌కుమార్ క్రియాశీల రాజకీయాల్లోకి రాకపోయినా, రాజకీయంగా ప్రజల్ని ప్రభావితం చేస్తూ వచ్చారు. కన్నడ భాషోద్యమంలో ఆయన పోషించిన పాత్ర వల్లే కర్ణాటకలో కన్నడ భాషను విద్యాబోధనలో తప్పనిసరి చేశారు. ఇక కేరళలో లెజండరీ యాక్టర్ ప్రేమ్ నజీర్ కాంగ్రెస్ పార్టీలో క్రియాశీల పాత్ర పోషించారు.

ప్రత్యక్ష ఎన్నికలకు పవన్

తెలుగునాట అగ్ర కథానాయకుడైన బాలకృష్ణ ఇప్పటికే తెలుగుదేశం పార్టీలో క్రియాశీలంగా వ్యవహరిస్తూ ప్రజాప్రతినిధిగా బాధ్యతలు నిర్వర్తిస్తుండగా, యువతలో అమితమైన క్రేజ్ సంపాదించుకొని, 'పవర్‌స్టార్'గా అభిమానుల చేత నీరాజనాలు అందుకుంటోన్న పవన్ కల్యాణ్ అనూహ్యంగా క్రియాశీల రాజకీయాల్లో కాలుమోపి 2014లో సొంతంగా 'జనసేన' పార్టీని స్థాపించారు. ఇప్పటివరకూ ఎన్నికల్లో పోటీ చేయకపోయినా, తెలుగుదేశం-బీజేపీ సంకీర్ణానికి మద్దతు ప్రకటించి, ఆంధ్రప్రదేశ్‌లో గత ఎన్నికల్లో ప్రజలను ప్రభావితం చేశారు. 2019 అసెంబ్లీ ఎన్నికలను లక్ష్యంగా చేసుకొని, పార్టీని బలోపేతం చేయడానికి చర్యలు చేపట్టారు. తన అన్నయ్య చిరంజీవి 'ప్రజారాజ్యం పార్టీ' పెట్టి, స్వల్ప కాలంలోనే దాన్ని కాంగ్రెస్ పార్టీలో కలిపేయడాన్ని జీర్ణించుకోలేకపోయిన ఆయన 'అవినీతి రహిత రాజకీయాలే' లక్ష్యంగా 'జనసేన'ను ఏర్పాటు చేశారు. పార్టీని నడపాలంటే ఆషామాషీ కాదు. అంగ బలం, అర్థ బలం తప్పనిసరి. అసెంబ్లీ నియోజక వర్గాల నుంచి స్థానిక సంస్థల వరకు కేడర్‌ను విస్తృతం చేసుకోవాలి. ఆ దిశగానే ఇప్పుడు పవన్ అడుగులు వేస్తున్నారు. ప్రస్తుతం కార్యకర్తల సంఖ్యను పెంచే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మరోవైపు ఆర్థిక వనరుల కోసం సినిమాల్లో నటిస్తున్నారు. ఇప్పటికే అంగీకరించిన సినిమాలను పూర్తి చేసి, రాజకీయాలకు పూర్తి సమయం కేటాయించి, అసెంబ్లీ ఎన్నికలకు సమాయత్తం కావాలని యోచిస్తున్నారు. ప్రజా సమస్యలపై గళం విప్పి, ప్రజలను ఆకట్టుకొనే ప్రయత్నాలు చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో ఆయన తెలుగుదేశం పార్టీతో అవగాహన కుదుర్చుకొని కొన్ని సీట్లలోనే 'జనసేన'ను పోటీకి నిలుపుతారా, లేదా ఒంటరిగా అన్ని స్థానాల్లో పోటీ చేస్తారా.. అనేది ఇంకా తేలలేదు. ఏదేమైనా ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ రాజకీయాల్లో పవన్ కల్యాణ్ ప్రభావం ఉంటుందనేది నిస్సందేహం. ఇక తెలంగాణ రాజకీయాల్లో స్టార్ యాక్టర్ల జాడ లేదు.

తలైవా వర్సెస్ ఉలగ నాయకన్

తమిళనాట ప్రస్తుతం రాజకీయాలు రసవత్తరంగా నడుస్తున్నాయి. ఎంజీఆర్ తర్వాత తమిళనాడుకు ముఖ్యమంత్రి అయిన ఫిల్మ్ స్టార్‌గా జయలలిత చరిత్రకెక్కిన విషయం తెలిసిందే. అనారోగ్యంతో ఆమె మృతి చెందడంతో అక్కడ పాలన గాడి తప్పిందనే విమర్శలు ఎక్కువయ్యాయి. ముఖ్యమంత్రిగా ఎడప్పాడి పళనిస్వామి క్లిష్ట పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో అక్కడి రాజకీయాలను ఇద్దరు సూపర్ స్టార్లు వేడెక్కిస్తున్నారు. ఒకరు 'తలైవా' రజనీకాంత్ కాగా, మరొకరు 'ఉలగ నాయకన్' కమల్ హాసన్. కొద్ది కాలంగా వారి నోటి నుంచి వస్తున్న పంచ్ డైలాగ్‌లు, వారి చర్యలు.. వారి రాజకీయ రంగ ప్రవేశాన్ని సూచిస్తున్నాయని చాలా మంది భావిస్తున్నారు. ఈ ఏడాది మే నెలలో అభిమానులతో సమావేశాలు ఏర్పాటుచేసిన రజనీ 'దేవుని ఆశీస్సులు ఉంటే మరో పాత్ర పోషించడానికి సిద్ధ'మని ప్రకటించి ఊహాగానాలకు తెరలేపారు. "నేను రాజకీయాల్లోకి అడుగుపెట్టే పరిస్థితే వస్తే, ధన రాజకీయాలు చేసేవాళ్లను నా దరిదాపుల్లోకి కూడా రానివ్వను" అని కూడా ఆయనన్నారు. అయితే రజనీ విమర్శకులు ఆయనను 'బయటివాడు'గా పరిగణిస్తుంటారు. అలాంటి వాళ్లకు "నేను కర్ణాటకలో ఇరవై మూడేళ్లు ఉంటే, తమిళనాడులో నలభై మూడేళ్ల నుంచీ ఉంటున్నా. నేను కర్ణాటక నుంచి వచ్చినప్పటికీ, మీరు స్వాగతించారు. అసలైన తమిళునిగా మార్చారు" అని సమాధానమిచ్చారు.

రాజకీయ వాతావరణంలో కమల్ హాసన్ అడుగుపెట్టడమే కొత్త మలుపు. తయన రజనీ తరహా మనిషి కాదు. రాజకీయ అంశాలపై నిర్మొహమాటంగా, ధైర్యంగా తన అభిప్రాయాలు వ్యక్తం చేయడం ఆయన నైజం. జల్లికట్టును సమర్థించడంలో కానీ, 2015లో ప్రజా జీవితాన్ని ఛిన్నాభిన్నం చేసిన చెన్నై వరదల సమయంలో ప్రభుత్వం వ్యవహరించిన తీరును ఎండగట్టడంలో కానీ ఆయన వైఖరి తేటతెల్లం. ఇప్పుడు ఆయన స్వరం మరింత పదునెక్కింది. "ప్రతి డిపార్ట్‌మెంటూ అవినీతితో నిండిపోయింది" అంటూ ప్రస్తుత అన్నాడీఎంకే ప్రభుత్వాన్ని ఇరకాటంలో పడేశారు. విమర్శించడం కాదు, రాజకీయాల్లోకి వచ్చి చూడమని అన్నాడీఎంకే నాయకులు విసిరిన సవాలుకు "తొలిసారి ఓటు వేసినప్పట్నించే నేను రాజకీయాల్లో ఉన్నా. '60ల మధ్యలోనే హిందీ వ్యతిరేకోద్యమంలో పాల్గొన్నా" అని స్పందించారు కమల్.


ఉపేంద్ర

భావజాల పరంగా రజనీ, కమల్ భిన్న తరహా వ్యక్తులు. ఆధ్యాత్మికవాది అయిన రజనీ ఫిలాసఫీకీ, తమ పార్టీ ఫిలాసఫీకీ సారూప్యత ఉంది కాబట్టి, ఆయనను ఎలాగైనా తమ పార్టీలోకి వచ్చేట్లు చేయాలనేది బీజేపీ ఆలోచన. కమల్ నాస్తికుడనే విషయం ప్రపంచానికంతటికీ తెలిసిందే. హిందూ మతతత్త్వవాదులకు ఆయన దూరం. ఆసక్తికరమైన విషయమేమంటే అన్నాడీఎంకే కూడా రజనీకి వ్యతిరేకంగా మాట్లాడటం లేదు. కమల్‌ను లక్ష్యంగా చేసుకొని విమర్శిస్తోంది. అయితే స్వతహాగా మృదుస్వభావి కావడంతో పాటు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజల పక్షాన గట్టిగా మాట్లాడని, రాజకీయాలపై దాటవేత ధోరణిని అవలంబించే రజనీకాంత్ కంటే ఏ విషయంపైన అయినా కుండబద్దలు కొట్టే కమల్ హాసన్ అయితేనే నేటి రాజకీయ వ్యవస్థకు సరిగ్గా సరిపోతాడనేది రాజకీయ విశ్లేషకుల మాట. ప్రస్తుతం 'బిగ్ బాస్' తమిళ గేమ్ షో ప్రయోక్తగా కమల్ ప్రజాదరణ పొందారు. ఈ షో వల్ల చిన్న చిన్న పట్టణాలు, గ్రామాల్లోని వారికీ ఆయన చేరువయ్యారు. ఆయన రాజకీయ రంగ ప్రవేశానికి ఇదే సరైన సమయమని విశ్లేషకులు అంటున్నారు. భావజాల పరంగా భిన్న ధ్రువాలైన ఈ ఇద్దరూ ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తారా? వచ్చే అవకాశాలున్నాయా?.. అనేదే ఇప్పుడు అందరి మెదళ్లనూ తొలుస్తున్న ప్రశ్న.


పవన్‌కల్యాణ్

ఉపేంద్ర.. 'ఉత్తమ ప్రజా పార్టీ'

కర్ణాటకలో రాజకీయ వాతావరణం మారనుందా? అక్కడ ప్రస్తుతం కాంగ్రెస్, బీజేపీ.. నువ్వా? నేనా? అన్నట్లు తలపడుతున్న విషయం తెలిసిందే. దేవెగౌడ సారథ్యంలోని జనతాదళ్ ప్రభావం తగ్గిపోయాక.. అయితే కాంగ్రెస్, లేదంటే బీజేపీ.. అన్నట్లు కొంత కాలంగా అక్కడ అధికారాన్ని చలాయిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రత్యామ్నాయ పార్టీ పెడతానని ప్రకటించి అందర్నీ ఆశ్చర్యంలో ముంచెత్తారు కన్నడ స్టార్ యాక్టర్ ఉపేంద్ర. 'రియల్ స్టార్'గా అభిమానులు పిలుచుకొనే ఆయన కొద్ది రోజుల క్రితమే 'ఉత్తమ ప్రజా పార్టీ'ని స్థాపించారు. దీనికి ప్రజల నుంచి భారీ స్పందన లభించింది. సామాజిక మాధ్యమాల్లో ఆయన పార్టీకి మద్దతు వెల్లువెత్తింది. పార్టీ పేరుకు తగినట్లు ప్రజా సమస్యల్ని పరిష్కరించే ఆలోచనలు, సామర్థ్యాలు కలిగిన ప్రతిభావంతులకు ఒక వేదికగా ఈ పార్టీని తీర్చిదిద్దుతానని ఆయన చెప్పారు. "మేం 'జన నాయక' (పీపుల్స్ లీడర్) లేదా 'జన సేవక' (పబ్లిక్ సర్వెంట్)లను కోరుకోవట్లేదు. మాకు 'జన కార్మిక' (పీపుల్స్ వర్కర్) కావాలి. నేను కూడా 'జన కార్మిక'నే. నాతో సహా పార్టీ కార్యకర్తలందరూ ఖాకీ దుస్తులే ధరిస్తాం" అని ఉపేంద్ర తెలిపారు. రాజకీయాలంటే ధన బలం, కండ బలం, కుల బలం అనుకొనే భావజాలానికి తన పార్టీ విరుద్ధమని ఆయనంటారు. ఇప్పటికే కార్యకర్తలను చేర్చుకొనే ప్రక్రియను ఆయన ఆరంభించారు. ఆయన కార్యాచరణను కాంగ్రెస్, బీజేపీలు జాగ్రత్తగా గమనిస్తున్నాయి. ఈ నేపథ్యంలో వచ్చే ఏడాది జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో 'ఉత్తమ ప్రజా పార్టీ' ప్రభావం ఏ మేరకు ఉంటుందనేది ఆసక్తికరం.


మొత్తంగా మునుపెన్నడూ లేని రీతిలో దక్షిణ భారతావనిలోని మూడు ప్రధాన సినీ పరిశ్రమల్లోని టాప్ స్టార్స్ పొలిటికల్ ఫీవర్‌ను పెంచడం ఆసక్తి రేపుతోంది. ఈ బాక్సాఫీస్ తారలు ఇక బ్యాలెట్ బాక్స్ స్టార్స్ కూడా అవుతారేమో వేచి చూడాలి.

● బుద్ధి యజ్ఞమూర్తి


మోహన్‌లాల్

రాజకీయాలకు దూరం

దక్షిణాదిలోని మిగతా మూడు రాష్ట్రాలతో పోలిస్తే.. ప్రస్తుతం కేరళలో అగ్ర నటులెవరూ ప్రత్యక్ష రాజకీయాల్లో లేరు. కొన్నేళ్ల క్రితం పోలీసాఫీసర్ పాత్రలతో ప్రేక్షకాదరణ పొందిన సురేశ్‌గోపి మాత్రమే బీజేపీ తరపున నామినేటెడ్ సభ్యుడిగా రాజ్యసభకు వెళ్లారు. ఇద్దరు సీనియర్ సూపర్ స్టార్లు.. మమ్ముట్టి, మోహన్‌లాల్ క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉన్నారు. అయితే మొదట్నించీ మమ్ముట్టి.. వామపక్ష భావజాలం కలిగిన వ్యక్తిగా కమ్యూనిస్ట్ పార్టీలకు సన్నిహితంగా ఉంటున్నారు. ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చే ఆలోచన లేదని ఆయన స్పష్టం చేశారు. మరోవైపు.. గత ఏడాది చివరలో కేంద్రం పెద్ద నోట్లను రద్దు చేయడాన్ని బహిరంగంగా సమర్థించారు మోహన్‌లాల్. డబ్బుల కోసం బ్యాంక్ బయట క్యూలో నిల్చోవడానికి తాను సిద్ధమని ప్రకటించారు. ఈ విషయంలో ఆయనపై కమ్యూనిస్ట్ నాయకులు విమర్శలు గుప్పించారు. మొదట్నించీ రాజకీయ చైతన్యం ఎక్కువైన కేరళలో వచ్చే సార్వత్రిక ఎన్నికల నాటికి మలయాళీ స్టార్స్‌లో ఎవరైనా బరిలోకి దిగుతారేమో చూడాలి.


మమ్ముట్టి



డబ్బు కోసం కాదు..!

"నాకు నటనంటే ప్రాణం. పెళ్లయినా, పిల్లలు పుట్టినా నటిస్తూనే ఉంటాను. పాటలు పాడి, ఆటలు ఆడుతూ అందరినీ వినోదపరుస్తూ ఉండటం నాకు చాలా ఇష్టం. అలా చేస్తుంటే, గుండెల్లో వెయ్యి దీపాలు ఒకేసారి వెలిగించినట్టుగా, గుడి గంటలన్నీ వరుసగా మోగించినట్టుగా.. చాలా ఆనందంగా ఉంటుంది. నేనేం చేసినా ఆనందం కోసమే కానీ, డబ్బు కోసమో, కీర్తి కోసమో కాదు" అని చెప్పారు నటి శ్రుతీ హాసన్. ఆమె తన కాలేజీ రోజుల గురించి మాట్లాడుతూ "నేను మ్యూజిక్ కాలేజీలో చదివే సమయంలో ఎవరైనా 'బావున్నారండీ.. నచ్చారండీ' అని అంటే 'అలాగా.. థాంక్సండీ' అని చిరునవ్వు నవ్వి వెళ్లిపోయేదాన్ని. ఎప్పుడూ ఎవరినీ సీరియస్‌గా తీసుకోలేదు. అసలు రిలేషన్‌షిప్స్ మీద నాకు ధ్యాసే ఉండేది కాదు. అప్పుడు నా దృష్టి మొత్తం కెరీర్ మీదే ఉండేది. కెరీర్ అంటే యాక్టింగ్ అనుకునేరు. కానే కాదు.. మ్యూజిక్ కాలేజీకి హాజరయ్యేటప్పుడు నా డిక్షనరీలో యాక్టింగ్ అనే పదమే లేదు. అందుకే సంగీత దర్శకత్వం చేయాలా? దర్శకత్వం చేయాలా? అనే ఆలోచనలే చుట్టుముట్టేవి" అని చెప్పారు శ్రుతీహాసన్.


జాయ్.. ఎంజాయ్!

తీరిక దొరికితే చాలు ఫ్యామిలీతో గడపడానికి ఫిక్స్ అయిపోతారు అల్లు అర్జున్. భార్య స్నేహ, పిల్లలు అయాన్, అర్హలే ఆయన ప్రపంచం. బయటి పార్టీలకు, ఇతర ఫంక్షన్స్‌కు ఆయన వెళ్లడం తక్కువ. పిల్లలతో ఆడుకోవడం, వాటికి సంబంధించిన ఫొటోలను అభిమానులతో షేర్ చేసుకోవడం అర్జున్‌కి ఓ సరదా. ఇటువంటిదే ఈ ఫొటో కూడా. భార్య పిల్లలు స్కూటర్ మీద వెళుతుంటే , ఆ స్కూటర్‌ని పట్టుకొని తను గాల్లో ఎగురుతున్న ఫొటోని తాజాగా సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేశారు అర్జున్. ఈ ఫొటోని అల్లు అభిమానులే కాదు అందరూ ఆసక్తిగా తిలకించారు.
















వారాహి చలన చిత్రం
A SAI KORRAPATI PRODUCTION
SAI SHIVANI PRESENTS
యుద్ధం శరణం
DIRECTED BY KRISHNA RV MARIMUTHU
PRODUCED BY RAJANI KORRAPATI
CINEMATOGRAPHER NIKETH BOMMI MUSIC VIVEK SAGAR ART RAMAKRISHNA
LINE PRODUCER SS KARTHIKEYA EDITOR KRIPAKARAN DIALOGUES ABBURI RAVI
STORY DAVID NATHAN STUNTS KING SOLOMON COSTUME DESIGNER PALLAVI SINGH
AUDIO RELEASING TODAY


AKS ENTERTAINMENT
శరభ
THE GOD
ASHWANI KUMAR SEHDEV SURESH KAPADIA N NARASIMHA RAO
RAMANA SALWA KOTI SAI MADHAV BURRA KOTAGIRI VENKATESWARA RAO RAM-LAXMAN
KIRAN KUMAR MANNE LAKSHMINARAYANAN.A.S SEAN FOOT (NEW ZEALAND) VAMSI - SHEKAR
COMING SOON



8 మంది జవాన్లు బలి

(మూడో పేజీ తరువాయి)

పోలీస్ లైన్స్‌లో వందల మంది పోలీసులు, వారి కుటుంబ సభ్యులు, సీఆర్‌పీఎఫ్ జవాన్లు ఉన్నారు. శనివారం తెల్లవారు జామున చీకట్ల లోంచి విదేశీ ఉగ్రవాదులుగా భావిస్తున్న ముగ్గురు సాయుధులు భారీఎత్తున ఆయుధాలు, మందు గుండుతో గ్రెనేడ్లు విసురుతూ, కాల్పులు జరుపుతూ పోలీస్ లైన్స్ ప్రాంగణంలోకి చొరబడ్డారు. పోలీసు కుటుంబాలు ఉండే క్వార్టర్ల వైపు చొచ్చుకు వెళ్లే ప్రయత్నం చేశారు. దాంతో జవాన్లు తమ ప్రాణాలను లెక్క చేయకుండా దడికట్టి కాల్పులు జరుపుతూ ఉగ్రవాదుల్ని ముందుకు కదలకుండా చేశారు. అదే సమయంలో ప్రాంగణంలో ఉన్న పోలీసు కుటుంబాలకు చెందిన మహిళలు, పిల్లలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఈ క్రమంలో ఆరుగురు జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. ముగ్గురు ఉగ్రవాదులను మట్టుబెట్టారు. ఆపరేషన్ పూర్తయ్యాక.. ఉగ్రవాదులు అమర్చిన పేలుడు పదార్థాలను నిర్వీర్యం చేసే ప్రయత్నంలో పేలుడు సంభవించి ఇద్దరు సీఆర్‌పీఎఫ్ జవాన్లు బలయ్యారు. ఉగ్రదాడిని రక్షణ మంత్రి అరుణ్ జైట్లీ, సీఎం మెహబూబా ముఫ్తీ ఖండించారు.

అప్పారావు ప్రతీకారం తీరింది


జమ్మూ ప్రాంతంలో ముగ్గురు పాక్ రేంజర్లను బీఎస్ఎఫ్ జవాన్లు శనివారం మట్టుబెట్టారు. శుక్రవారం మంచినీళ్లు తాగుతున్న భారత జవాన్ కేకే అప్పారావుపై పాక్ కాల్పులు జరపగా.. ఆయన చెవి కింద నుంచి బుల్లెట్ దూసుకుపోయింది. శుక్రవారం రాత్రే ఆపరేషన్ చేశారు. దానికి భారత జవాన్లు శనివారం ప్రతీకారం తీర్చుకున్నారు.

రోహింగ్యా వార్.. 89 మంది హతం

77 మంది రోహింగ్యాలు.. 12 మంది బలగాలు మృతి.. మయన్మార్‌లోకి చొచ్చుకొచ్చిన 150 మంది తీవ్రవాదులు

మాంగ్డా(మయన్మార్), ఆగస్టు 26: మయన్మార్ సరిహద్దుల్లో మరోసారి రోహింగ్యా తీవ్రవాదులు చొరబటుకు యత్నించారు. తుపాకులు, బాంబులతో సుమారు 150 మంది చొరబాటుదారులు సరిహద్దుల్లోని 20 పోలీస్ పోస్టులపై దాడులకు పాల్పడ్డారు. దీంతో పోలీసులు, సైన్యం సంయుక్తంగా వారిపై ఎదురుదాడికి దిగాయి. ఈ దాడిలో 77 మంది రోహింగ్యా తీవ్రవాదులు, 12 మంది భద్రతాబలగాలు సహా 89 మంది మరణించారు. శుక్రవారం తెల్లవారు జామున రఖైన్ స్టేట్‌కు ఉత్తరంగా రోహింగ్యా ముస్లింలు చొరబాటుకు ప్రయత్నించారని మయన్మార్ అధికారులు తెలిపారు. తీవ్రవాదులను సైన్యం, పోలీసులు ప్రతిఘటిస్తున్నారని కమాండర్ ఇన్ చీఫ్ మిన్ ఆంగ్ లెయింగ్ తెలిపారు. రాత్రంతా తుపాకుల చప్పుళ్లు వినపడుతూనే ఉన్నాయని, ఇళ్లు వదిలి బయటకు రావాలంటే భయంభయంగా ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వారం రోజులుగా రఖైన్ స్టేట్‌లోని రథేడాంగ్‌ను బలగాలు మోహరించడంతో తీవ్రవాదులు వారిపై దాడి చేసి చొచ్చుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని అధికారులు అంటున్నారు. ఇక, గత అక్టోబరులో బంగ్లాదేశ్ సరిహద్దున గల మే యూ పర్వత శ్రేణుల గుండా మయన్మార్‌లో చొరబాటుకు ఆరకాన్ రోహింగ్యా సాల్వేషన్ ఆర్మీ (ఆర్సా) పేరిట ఓ గ్రూపును ఏర్పాటు చేశారు. ట్విటర్‌లోనూ అకౌంట్ ఓపెన్ చేశారు. ఈ గ్రూపులోని సభ్యులు విదేశాల్లో జిహాదీ శిక్షణ తీసుకుంటున్నారని, అయితే, ఆ నెట్‌వర్క్ ఎంత పెద్దదన్నది తెలియదని మయన్మార్ ప్రభుత్వం ప్రకటించింది. కాగా, శుక్రవారం జరిగిన చొరబాటు ఘటనతో దాదాపు లక్ష మంది రోహింగ్యా శరణార్థులు బంగ్లాదేశ్‌లోకి ప్రవేశించేందుకు శనివారం ప్రయత్నించారు. రోహింగ్యాలు నివసించే గ్రామాల్లో సైనికుల దాడులు పెరుగుతున్నాయని, ఇళ్లు తగలబెట్టేస్తున్నారని రోహింగ్యా ముస్లిం తెగకు చెందిన ప్రతినిధులు చెప్పడంతో.. అప్పటికప్పుడు రోహింగ్యాలు గ్రామాలను ఖాళీ చేసి బంగ్లాదేశ్ సరిహద్దుల వెంబడి బారులు తీరుతున్నారు. దాదాపు లక్ష మంది రోహింగ్యాలు బంగ్లాదేశ్ సరిహద్దు వెంట బారులు తీరారని బంగ్లాదేశ్ కాక్స్ జిల్లాలోని రోహింగ్యా శరణార్థుల క్యాంపు లీడర్ మహ్మద్ నూర్ చెప్పారు. మరోవైపు ఒక్క రోహింగ్యా ముస్లిమును కూడా ప్రవేశించనివ్వబోమని బంగ్లాదేశ్ ప్రకటించింది. ఇప్పటికే ఉన్న 4 లక్షల మంది మయన్మార్ రోహింగ్యా ముస్లింల వల్ల దేశంలో భారీ సామాజిక, ఆర్థిక, పర్యావరణ సమస్యలు తలెత్తాయని పేర్కొంది. శనివారం ఢాకాలోని మయన్మార్ దౌత్య కార్యాలయానికి నోటీసులిచ్చిన బంగ్లాదేశ్ విదేశాంగ శాఖ.. వారి చొరబాటుపై తీవ్రమైన ఆందోళన వ్యక్తం చేసింది.

ఏరియల్ సర్వే ద్వారా బిహార్‌లో వరద పరిస్థితిని అంచనా వేస్తున్న ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి నితీశ్. ఈ సందర్భంగా ప్రధాని.. బిహార్‌కు రూ.500 కోట్ల సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. దీనికి తోడు మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. ఈ వరదల్లో 418 మంది చనిపోగా.. 19 జిల్లాల్లో 1.67 కోట్ల మంది బాధితులుగా మిగిలారు.



పనిని డ్యూటీగా చూడొద్దు

- **మార్పులు తెచ్చేందుకు పనిచేయాలి.. అధికారులకు మోదీ పిలుపు**

న్యూఢిల్లీ, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): 'ఫైళ్లు క్లియర్ చేయడం వరకు మాత్రమే పరిమితం కావద్దు. నిర్ణయం తీసుకునేటప్పుడు క్షేత్రస్థాయికి వెళ్లి ప్రభావాన్ని అర్థంచేసుకోవాలి' అని అధికారులకు ప్రధాని మోదీ సూచించారు. శుక్రవారం ఆయన ఢిల్లీలో వివిధ శాఖల్లో పని చేస్తున్న 80 మంది సంయుక్త కార్యదర్శులు, అదనపు కార్యదర్శులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ... 2001లో గుజరాత్‌ను భూకంపం కుదిపేసిన తర్వాత రాష్ట్ర పునర్నిర్మాణం కోసం అధికారులు పనిచేసిన అనుభవాన్ని గుర్తు చేశారు. 'పనిని కేవలం డ్యూటీగా చూడవద్దు. దేశ పరిపాలనలో భాగమయ్యి సానుకూల మార్పు సాధించడానికి వచ్చిన అవకాశంగా భావించాలి' అని సూచించారు. ఈ సందర్భంగా పరిపాలనలో నూతన ఆవిష్కరణలు, వ్యర్థాల నిర్వహణ, పర్యావరణ, నీటి కాలుష్యం, పారిశుధ్యం, అటవీకరణ, వాతావరణ మార్పులు, వ్యవసాయం, విద్యా, నైపుణ్యాభివృద్ధి తదితర రంగాల్లో తమ అనుభవాలను ప్రధానితో అధికారులు పంచుకున్నారు.

కేంద్ర కేబినెట్‌లోకి ఫడణవీస్!

- **రైల్వే మంత్రి దినేశ్ త్రివేది**
- **నేను ఫిట్‌గానే ఉన్నా: సుష్మ**
- **విస్తరణపై మోదీ-షా మంతనాలు**
- **అమిత్‌షా ఏపీ పర్యటన వాయిదా**


ఫడణవీస్

న్యూఢిల్లీ, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): కేంద్ర కేబినెట్ విస్తరణకు ముహూర్తం దగ్గర పడింది. ప్రధాని మోదీ 3 నుంచి విదేశీ పర్యటన చేయనున్నందున ఆ లోపే విస్తరణ జరిగే అవకాశాలున్నాయని బీజేపీ నేతలు భావిస్తున్నారు. శుక్రవారం ప్రధాని మోదీ, బీజేపీ జాతీయాధ్యక్షుడు అమిత్‌షా కేబినెట్ విస్తరణపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ప్రధానిని కలిసిన విదేశాంగ మంత్రి సుష్మాస్వరాజ్.. తనకు ఆరోగ్యం బాగానే ఉందని, కేంద్ర మంత్రిగా బాధ్యతలను నిర్వర్తించడంలో ఎలాంటి ఇబ్బందులు లేవని చెప్పినట్లు తెలిసింది. సుష్మ వివరణకు మోదీ సంతృప్తి చెందారని, ఆమెను ఆ శాఖ నుంచి మార్చే అవకాశాల్లేవని సమాచారం. నిజానికి సుష్మను తొలగించి ఆ స్థానంలో రాం మాధవ్‌ను ఉంచాలని మోదీ గతంలో భావించారు. కేబినెట్‌లోకి బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంలలో కొంతమందిని తీసుకురావాలని మోదీ-షా ద్వయం భావిస్తున్నట్లు తెలిసింది. మహారాష్ట్ర సీఎం ఫడణవీస్ ఇప్పటికే తన అంగీకారం తెలిపారని, అంతా సవ్యంగా జరిగితే ఆ రాష్ట్ర సీఎంగా ఫడణవీస్ స్థానంలో చంద్రకాంత్ పాటిల్‌ను నియమించే అవకాశాలున్నాయి. కాగా, ఎన్సీపీ కూడా మంత్రివర్గంలో చేరే దిశగా.. ఇరు పార్టీల నేతల మధ్య మంతనాలు జరుగుతున్నాయి. శరద్‌పవార్ కుమార్తె సుప్రియా సూలే లేదా కేంద్ర మాజీ మంత్రి ప్రఫుల్ పటేల్ కేబినెట్‌లో చేరవచ్చు. ఇక యూపీలో రైలు ప్రమాదాలకు నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామాకు సిద్ధపడ్డ సురేశ్‌ప్రభు స్థానంలో తృణమూల్ ఎంపీ దినేశ్ త్రివేదిని రైల్వే మంత్రి చేయాలని మోదీ భావిస్తున్నారు. అవసరమైతే టీఎంసీకి రాజీనామా చేసి బీజేపీలో చేరడానికి త్రివేది సిద్ధంగా ఉన్నారు. విస్తరణపై కసరత్తు చేస్తున్నందు వల్లనే అమిత్‌షా.. ఏపీ పర్యటన వాయిదా వేసుకున్నట్లు నేతలు తెలిపారు.

ఆధార్ డేటా సీఐఏ చేతుల్లోకి?

చెన్నై, ఆగస్టు 26: అమెరికా గూఢచారి సంస్థ- సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ(సీఐఏ) భారత్ ఆధార్ డేటాబేస్‌ను ఇప్పటికే చౌర్యం చేసిందా?- అంటూ వికిలీక్స్ పేల్చిన బాంబు కలవరం రేపుతోంది. అమెరికాకు చెందిన క్రాస్ మ్యాచ్ టెక్నాలజీ సంస్థ రూపొందించిన సాధనాల సహాయంతో ఆధార్ డేటాబేస్‌ను సీఐఏ కాజేసిందన్నది వికిలీక్స్ కథనం. ఇదే సంస్థ యూఐడీఏఐకు బయోమెట్రిక్ సొల్యూషన్స్ అందిస్తుండడం వికిలీక్స్ వాదనకు బలం చేకూరుస్తోంది. కాగా, ఆధార్ సమాచారం చౌర్యానికి గురైందనడం ఆధారరహితం, అవాస్తవమని యూఐడీఏఐ పేర్కొంది.

జియోఫోన్ ప్రీ బుకింగ్స్ తాత్కాలికంగా నిలిపివేత

హైదరాబాద్: రిలయన్స్ జియో తన 4జి ఫీచర్ ఫోన్ ప్రీ బుకింగ్స్‌ను తాత్కాలికంగా నిలిపివేసింది. లక్షలాది మంది జియోఫోన్ కోసం బుకింగ్ చేసుకున్నారని, ఇందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు తన వెబ్‌సైట్‌లో కంపెనీ పేర్కొంది. ఎప్పుడు బుకింగ్స్‌ను మళ్లీ పునరుద్ధరించేది తెలియజేయనున్నట్టు ఇందులో తెలిపింది. ఈ ఫోన్ పట్ల ఆసక్తి ఉన్న వారు రిజిస్టర్ చేసుకునే అవకాశం కల్పించింది. గత గురువారం సాయంత్రం 5.30 గంటల నుంచి జియోఫోన్ ప్రీ బుకింగ్స్ ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ ఫోన్‌కు పెద్ద ఎత్తున బుకింగ్స్ జరగడంతో జియో వెబ్‌సైట్ క్రాష్ అయిపోయింది. మైజియో యాప్ ద్వారానూ బుకింగ్స్ చేసుకోవడం కష్టంగా మారింది. అయితే రిలయన్స్ ఊహించిన దానికన్నా ఎక్కువగానే ఆర్డర్లు వచ్చినట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో బుకింగ్స్‌ను తాత్కాలికంగా నిలిపివేసినట్టు సమాచారం.





ఇన్ఫోసిస్ నాన్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన వెంటనే నందన్ నీలేకని మిషన్ మోడ్‌లో పనులు ప్రారంభించారు. సంక్షోభంలో ఉన్న కంపెనీని చక్కదిద్దేందుకు ఇన్వెస్టర్లు, బోర్డు సభ్యులు, నారాయణ మూర్తితో సహా కంపెనీ సహ వ్యవస్థాపకులను కలుపుకొని పోయే ప్రయత్నాలు చేపట్టారు. కొత్త సిఇఒ ఎంపికతోపాటు ఏకాభిప్రాయంతో అందరితో కలిసి కంపెనీకి మళ్లీ పూర్వ వైభవం తేవడమే తన కర్తవ్యమని ప్రకటించారు.

ఇక పూర్తిగా కొత్త వ్యూహం..

త్వరలో కొత్త సిఇఒ ఎంపిక ప్రక్రియ • ఇన్ఫోసిస్ నాన్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ నందన్ నీలేకని

బెంగళూరు: ఇన్ఫోసిస్ నాన్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన వెంటనే నందన్ నీలేకని కంపెనీని గాడిలో పెట్టే చర్యలు చేపట్టారు. విశాల్ సిక్కా స్థానంలో కొత్త సిఇఒ ఎంపిక తన ముందున్న ప్రథమ కర్తవ్యమన్నారు. నిర్వహణాపరంగా కంపెనీకి మళ్లీ పూర్వ వైభవంతేవడం, వ్యాపార స్థిరత్వం కోసం కంపెనీ దీర్ఘకాలిక నిర్వహణ వ్యవస్థను గాడిలో పెట్టడం, సహ వ్యవస్థాపకుల్లో ఒకరైన నారాయణ మూర్తి-బోర్డు మధ్య తలెత్తిన విభేదాలను చక్కదిద్దడం కూడా తన ముందున్న తక్షణ కర్తవ్యాలని తెలిపారు. శుక్రవారం ఇన్ఫోసిస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన వెంటనే మీడియా, ఇన్వెస్టర్ల సమావేశాల్లో ఈ విషయాలు స్పష్టం చేశా రు. ఆ వెంటనే కంపెనీ డైరెక్టర్ల బోర్డు సమావేశంలోనూ పాల్గొన్నారు. భిన్న వాతావరణ పరిస్థితుల్లోనూ సమస్యలు పరిష్కరిస్తారని తనకున్న పేరే తనను మళ్లీ ఇన్ఫోసిస్‌కు తీసుకువచ్చినట్టు నీలేకని చెప్పారు. ఏకాభిప్రాయ సాధనలో తనకున్న నైపుణ్యాలూ ఇందుకు దోహదం చేశాయన్నారు. చైర్మన్ శేషసాయితోపాటు మరో ముగ్గురు ఇన్ఫోసిస్ బోర్డు నుంచి తప్పుకున్నాకే నీలేకని కంపెనీ కొత్త చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. 'నా మొదటి లక్ష్యం స్థిరత్వం తేవడం, ఇన్వెస్టర్లు, బోర్డు సభ్యులు అందరూ కలిసికట్టుగా పని చేసేటట్టు చేయడం' అన్నారు.

కొత్త సిఇఒ కోసం కమిటీ

ఇన్ఫోసిస్ కొత్త సిఇఒ ఎంపిక కోసం ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ బయటి వ్యక్తులతోపాటు ఇన్ఫోసిస్‌కు చెందిన వారిని కూడా సిఇఒ పదవి కోసం ఎంపిక చేసే అవకాశం ఉందని నిలేకని తెలిపారు. దీర్ఘ కాలంలోనూ డైరెక్టర్ల బోర్డు కంపెనీని ఉన్నత ప్రమాణాలతో నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఇందు కోసం వచ్చే అక్టోబర్‌లోగా నామినేషన్ కమిటీ ఒక నివేదిక ఇవ్వాలని కోరారు. కంపెనీ వ్యాపారాలకు సంబంధించిన వ్యూహాలను సమీక్షించి బోర్డుకు నివేదిక ఇవ్వనున్నట్టు చెప్పారు. అయితే 2021 నాటికి కంపెనీ టర్నోవర్‌ను 2,000 కోట్ల డాలర్ల పెంచాలని సిక్కా నిర్దేశించిన లక్ష్యాన్నీ సమీక్షిస్తారా? అనే ప్రశ్నకు నీలేకని సమాధానం చెప్పలేదు. ఇజ్రాయెల్‌కు చెందిన స్టార్టప్ కంపెనీ 'పనాయా' కొనుగోలుకు సంబంధించిన నివేదికను బయట పెట్టేదీ లేనిదీ కూడా వెల్లడించలేదు. ఈ కంపెనీ కొనుగోలుతోనే నారాయణ మూర్తి-సిక్కా నాయకత్వంలోని బోర్డు మధ్య విభేదాలు తీవ్రమయ్యాయి.

మూర్తి మేరు నగధీరుడు



కంపెనీ వ్యవస్థాపకుల్లో ఒకరైన ఎన్ఆర్ నారాయణ మూర్తిపై నీలేకని ప్రశంసల వర్షం కురిపించారు. దేశంలో కంపెనీల నిర్వహణ(కార్పొరేట్ గవర్నెన్స్)కు సంబంధించి మూర్తి మేరు నగధీరుడన్నారు. ఇన్ఫోసిస్ నిర్వహణకు సంబంధించి మూర్తి-బోర్డు మధ్య తలెత్తిన విభేదాలనూ చక్కదిద్దుతానని చెప్పారు. మీడియా, ట్విటర్‌లో వచ్చే వార్తల ఆధారంగా తాను కంపెనీని నిర్వహించనన్నారు. ఎంత కాలం అవసరమైతే అంత కాలం పాటు ఇన్ఫోసిస్‌కు తన సేవలు అందించాలని భావిస్తున్నట్టు చెప్పారు. కొత్తగా ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేలా కంపెనీని ముందుకు నడిపించడమే తన కర్తవ్యమన్నారు.

నాడు 26... నేడు 62

నీలేకని 26 ఏళ్ల వయసులో సహ వ్యవస్థాపకుడిగా ఇన్ఫోసిస్‌లో చేరారు. ఇప్పుడు మళ్లీ 62 ఏళ్ల వయసులో కంపెనీని చక్కదిద్దే పనిని భుజానికెత్తుకున్నారు. తాము స్థాపించి పెద్ద చేసిన కంపెనీ సంక్షోభంలో ఉన్నా, ఎవరూ బాధ్యత తీసుకునేందుకు ముందుకు రాకపోవడం వల్లనే ఈ వయసులో తానీ బాధ్యతలు స్వీకరించాల్సి వచ్చిందని ఆయన అన్నారు. 'ఇన్ఫోసిస్‌లో 26 ఏళ్ల వయసులో చేరా. మళ్లీ 62 ఏళ్ల వయసులో చేరుతున్నా. జీవితం పూర్తిగా మారిపోతోంది' అని ట్వీట్ చేశారు. 2002-2007 మధ్య నీలేకని ఇన్ఫోసిస్ సిఇఒగా కూడా పని చేశారు. 2009 జూలైలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆయను దేశ ప్రజలందరికి విశిష్ట గుర్తింపు సంఖ్య ఇచ్చే 'ఆధార్' ప్రాజెక్టు చైర్మన్‌గా నియమించారు. ఇన్ఫోసిస్ నుంచి తప్పుకున్నాక నీలేకని కాంగ్రెస్ టిక్కెట్‌పై బెంగళూరు లోక్‌సభా స్థానానికి పోటీ చేశారు. అయితే అక్కడ ఓటమి పాలైనా టెక్నాలజీ రంగంలో ఆయనకి ఉన్న సత్తాని గుర్తించి ప్రధాని నరేంద్ర మోదీ ఆర్థిక వ్యవస్థలో నగదు లావాదేవీలు తగ్గించేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టు ఇన్‌చార్జిగా నియమించారు. ఇప్పుడు తాము స్థాపించిన ఇన్ఫోసిస్ నిర్వహణపరమైన సమస్యల్లో చిక్కుకోవడంతో వాటిని సరిదిద్దేందుకు నాన్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా మళ్లీ కొత్త బాధ్యతలు చేపట్టారు. ఈ విషయంలోనూ నీలేకని విజయం సాధించాలని కేంద్ర ఐటి మంత్రి రవిశంకర్ ప్రసాద్, టెక్ మహీంద్రా ఎండి, సిఇఒ గుర్నానీ, మహీంద్రా గ్రూప్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ ఆనంద్ మహీంద్రా ట్వీట్ చేశారు.



ఇన్ఫోసిస్ నాన్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ నందన్ నీలేకనితో బోర్డు సభ్యులు రవి వెంకటేషన్, డిఎన్ ప్రహ్లాద్, సిఇఒ ప్రవీణ్ రావ్, సిఎఫ్ఒ రంగనాథ్

అందరికీ విశ్వాసం ఉంది



నందన్ నీలేకని ఇన్ఫోసిస్‌ను కష్ట కాలం నుంచి బయటపడేస్తారని, ఆయనపై అందరికీ విశ్వాసం ఉందని కంపెనీ ఇండిపెండెంట్ డైరెక్టర్ కిరణ్ మజుందార్ షా పేర్కొన్నారు. అందుకే ఆయనను ఏక గ్రీవంగా కంపెనీ నాన్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా నియమించినట్టు చెప్పారు. ఆయన విశ్వసనీయ నాయకత్వానికి ఇదే నిదర్శనమని తెలిపారు.

పట్టుకు వేలాడటం సరికాదు



నందన్ నీలేకని ఇన్ఫోసిస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత కూడా తాను కంపెనీని పట్టుకుని వేలాడటం సరికాదని నిర్ణయించుకున్నానని, అందుకే తక్షణమే కంపెనీని వదిలిపెట్టినట్టు కంపెనీ మాజీ సిఇఒ విశాల్ సిక్కా పేర్కొన్నారు. కంపెనీ వ్యూహాత్మక దిశ ముక్కుసూటిగా ఉందన్నారు. తాత్కాలిక సిఇఒగా యుబి ప్రవీణ్ రావ్ ఉన్నందు వల్ల ఇప్పటికిప్పుడు ఎలాంటి అవాంతరాలు ఎదురయ్యే అవకాశం లేదని చెప్పారు. నారాయణ మూర్తికి వ్యతిరేకంగా తానేమీ వ్యాఖ్యలు చేయలేదన్నారు. కొంత మంది పనిగట్టుకుని ప్రచారం చేస్తున్నారని, ఇలాంటి వాటి వెనుక ఎవరు ఉన్నారో వారిని గుర్తించాలన్న ఆసక్తి తనకేమీ లేదని చెప్పారు. హ్యూలెట్ పాకార్డ్ ఎంటర్‌ప్రైజ్‌లో సిటిఒగా ఉన్నారని వస్తున్న వార్తలను ఆయన ఖండించారు. ఇందులో వాస్తవం లేదని చెప్పారు. ఇప్పుడు కుటుంబంతో కలిసి ఎక్కువ సమయం కేటాయించాలనుకుంటున్నట్టు చెప్పారు.

రూ.200 నోట్ల సరఫరా పెంపు: ఆర్‌బిఐ

ముంబై: ఆర్‌బిఐ కొత్తగా చలామణిలోకి తెచ్చిన 200 రూపాయల నోటు కోసం జనాలు ఎగబడ్డారు. ఆర్‌బిఐ కార్యాలయాల వద్ద పెద్ద ఎత్తున క్యూలైన్లలో నిలబడి ఈ నోట్లను సొంతం చేసుకున్నారు. ఎంపిక చేసిన ఆర్‌బిఐ కార్యాలయాలు, బ్యాంకుల ద్వారానే ఇవి శుక్రవారం నుంచి అందుబాటులోకి వచ్చాయి. రానున్న కాలంలో వీటి సరఫరాను పెద్ద ఎత్తున పెంచనున్నట్టు ఆర్‌బిఐ వెల్లడించింది. ఇటీవలే కొత్త రూపు, మరిన్ని భద్రతా ఫీచర్లతో 50 రూపాయల నోటును కూడా ఆర్‌బిఐ తెచ్చిన విషయం తెలిసిందే. దీనికి కూడా ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది.

నానో ఉత్పత్తి నిలిపివేయం

• **టాటా మోటార్స్**

కోల్‌కతా: చిన్న కారు నానో అమ్మకాలు క్రమంగా తగ్గిపోతున్న నేపథ్యంలో ఈ కారుకు సంబంధించిన ప్రత్యామ్నాయ ప్రణాళికలపై దృష్టిసారించినట్టు టాటా మోటార్స్ సిఒఒ సతీష్ బోర్వాంకర్ తెలిపారు. ఈ కారు ఉత్పత్తి గిట్టుబాటు కావడం లేదన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో నానో ఎలక్ట్రానిక్ వెర్షన్ కూడా తీసుకురావాలన్న యోచన చేస్తున్నట్టు ఆయన చెప్పారు. ఈ కారు ఉత్పత్తి గిట్టుబాటు వ్యవహారం కానప్పటికీ దీంతో సెంటిమెంట్ ముడిపడి ఉన్నందు వల్ల ఉత్పత్తిని నిలిపివేసే ప్రసక్తే లేదని ఆయన తెలిపారు.

బులియన్

బంగారం (10 గ్రాములు)	హైదరాబాద్	విజయవాడ	ప్రొద్దుటూరు	ముంబై	చెన్నై
24 క్యారెట్లు	30,020	--	29,850	29,060	--
క్రితం ముగింపు	30,020	30,100	29,850	29,060	--
22 క్యారెట్లు	29,420	--	27,730	28,910	27,740
క్రితం ముగింపు	29,420	27,800	27,680	28,910	27,640
వెండి (కిలో)	40,000	--	40,100	38,710	--
క్రితం ముగింపు	40,100	40,200	40,100	38,710	--

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్

హైదరాబాద్	82.00	గోదావరి	84.00
కరీంనగర్	82.00	విజయవాడ	84.00
వరంగల్	82.00	గుంటూరు	84.00
మహబూబ్‌నగర్	82.00	ఒంగోలు	86.00
కర్నూలు	82.00	చిత్తూరు	83.00
విశాఖపట్నం	79.00	నెల్లూరు	83.00

రిటైల్ (ఒక గుడ్డు) ధర రూ. 4.15 నెక్ (100 గుడ్లు)

హైదరాబాద్	355.00	వరంగల్	357.00
విజయవాడ	359.00	చెన్నై	397.00
గోదావరి	359.00	నమక్కల్	387.00
బెంగళూరు	382.00	చిత్తూరు	390.00
విశాఖపట్నం	362.00	ముంబై	400.00

మూలికా వైద్యమే 'అంబికా'కు మూలం


అంబికా కృష్ణ

భగవంతునికి భక్తునికి అనుసంధానమైనది అంటూ మార్కెట్లోకి దూసుకుపోయింది అంబికా దర్బార్‌బత్తీ. ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరులో పుట్టిన అంబికా దర్బార్ బత్తీ.. తెలుగు రాష్ట్రాలతోపాటు తమిళనాడు, ఒడిశా, మహారాష్ట్ర, బెంగాల్ రాష్ట్రాలకు విస్తరించింది. ఆలపాటి రామచంద్రరావు ఆవిష్కరించిన ఈ ప్రొడక్ట్‌తో వారి ఇంటిపేరే అంబికాగా మారిపోయింది. ఈ కుటుంబంలో రెండోతరానికి చెందిన అంబికా కృష్ణ. ఎపిఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా కూడా ఉన్న ఈయన బిజినెస్, సినిమా, రాజకీయాల్లో ఏక కాలంలో రాణిస్తూ, తన వారసులు రామచంద్ర, రామాంజనేయులను కూడా వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దారు. ఎబిఎన్ ఆంధ్రజ్యోతి **'బెస్ట్ ఇన్ ది బిజినెస్'**తో ఈ ముగ్గురూ ముచ్చటించారు.

అగర్‌బత్తీతో ఇంత పెద్ద వ్యాపారం చేస్తున్నారు.. ఇదెలా సాధ్యమైంది ?

కృష్ణ: ఇది అగర్‌బత్తీ కాదండి.. ఇది దర్బార్‌బత్తీ. వనమూలికలతో కలిపి తయారు చేసిన ప్రత్యేకమైన ఉత్పత్తి ఇది. మా తాత గారు.. ఆయుర్వేద వనమూలికల డాక్టర్. ఆయన దగ్గరికి ఆస్తమా, దగ్గు రోగులు వచ్చినప్పుడు నాలుగు మూలికలు తీసి నిప్పులు మీద వేసి పీల్చమని చెప్పేవారట. మా నాన్న రామచంద్రరావుగారు దీన్ని చిన్నప్పుడు చూసేవారు. తాతగారు కాలం చేసిన తర్వాత రోగులు ఇంటికి వస్తుంటే మా నాన్న గారు వైద్యం మొదలుపెట్టారు. అయితే మూలికలు ఇచ్చి కాల్చుకోమనే బదులు మనమే ఒక అగర్‌బత్తీ రూపంలో ఇస్తే ఎలా ఉంటుందనే ఆలోచన మా నాన్న గారికి వచ్చింది. అప్పుడే దర్బార్‌బత్తీ తయారు చేయటమనే ఆలోచన. ఆ ఆలోచన నిరంతరం విస్తరిస్తూ భారీ వ్యాపారంగా మారింది.

ఉమ్మడి కుటుంబంలో వ్యాపార పరంగా ఎవరెవరికి ఎలాంటి బాధ్యతలు అప్పజెప్పారు?

మా పెద్ద కుమారుడు రామాంజనేయులు.. ఉత్పత్తి వ్యవహారాలు చూస్తుంటారు. ఆయుర్వేద వనమూలికలు, ముడిసరుకులకు సంబంధించిన వ్యవహారాలు పర్యవేక్షిస్తుంటారు. మార్కెటింగ్ వ్యవహారాలు రామచంద్రరావు చూస్తుంటారు. సోదరుడి కుమారుడు శివ ఉత్పత్తి వ్యవహారాలను చూస్తుంటారు. ఉద్యోగులు మా కుటుంబ సభ్యులుగా ఉంటారు. ఒక ఉద్యోగి పదిహేనేళ్ల పాటు మా సంస్థలో పనిచేశారంటే వారికి 150 గజాల స్థలాన్ని ఉచితంగా అందిస్తున్నాం. ఈ రంగంలో మహిళలే ఎక్కువగా ఉంటారు. హ్యాండ్ రోల్డ్ అగర్‌బత్తీలు అంబికా స్పెషాలిటీ.

రామాంజనేయులు గారు.. మీరు బాధ్యతలు ఏవిధంగా ఉంటాయి?

రామాంజనేయులు : కొన్ని ముడి సరుకులు విదేశాల నుంచి, మరికొన్ని వనమూలికలు హిమాచల్ ప్రదేశ్ హిమాలయాల నుంచి వస్తాయి. ఇవన్నీ సీక్రెట్ మెటీరియల్స్. హోమాల్లో వేసే దినుసుల్లో ప్రతి ఒక్కటి మా అగర్‌బత్తీలో ఉంటుంది. అన్ని అగర్‌బత్తీల కంటే అంబికా భిన్నమైనదని వినియోగదారులు గుర్తించారు. మేం అదే క్వాలిటీని 70 ఏళ్లుగా కొనసాగిస్తూ వస్తున్నాం.

" భగవంతునికి భక్తునికి అనుసంధానమైనది..", "అమ్మను మర్చిపోలేము.. అంబికాను మర్చిపోలేము " అనే క్యాప్షన్స్ ఎవరు తయారు చేశారు ?

భగవంతునికి భక్తునికి అనుసంధానమైనది అనే క్యాప్షన్‌ను మా నాన్నగారు 1961లో పెట్టారు. 2006లో 60 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆ స్లోగన్‌కు అదనంగా అమ్మను మర్చిపోలేము.. అంబికాను మర్చిపోలేము అని చేర్చాం. ఎవరు ఉపయోగించకుండా ఈ రెండు క్యాప్షన్లను రిజిస్టర్ కూడా చేశాం. అగర్‌బత్తీల మార్కెట్లో కర్ణాటక మేటిగా ఉన్నప్పటికీ, దర్బార్ బత్తీ కారణంగా అంబికా ప్రత్యేక బ్రాండ్‌గా నిలబడింది. మా మార్కెట్ ప్రధానంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, తమిళనాడు, బెంగాల్, మహారాష్ట్ర సహా మరికొన్ని రాష్ట్రాలపై ఉంది.

రామచంద్ర గారు మీరు ఈ బిజినెస్‌లో ఎప్పుడు భాగస్వాములయ్యారు?

రామచంద్ర: ఈ బిజినెస్‌లోకి అడుగుపెట్టి దాదాపు ఇరవై ఏళ్లు అయింది. అంబికా దర్బార్ బత్తీని హెర్బల్ పరిమళంతో ఉత్పత్తి చేస్తున్నాం. బాబా హారతి, అతిశయ ధూప్, అంబికా హెవెన్ బ్రాండ్‌తో ప్రత్యేకమైన ఉత్పత్తులను మార్కెట్ చేస్తున్నాం. గోపూజ అనే అగర్‌బత్తీని పంచకంతో తయారు చేస్తు న్నాం. ఇప్పటివరకు ఎవరు ఇలాంటి ఉత్పత్తిని చేయలేదు. గ్రీన్ పేరుతో సంపూర్ణమైన సహజ అగర్‌బత్తీని ఉత్పత్తి చేస్తున్నాం. ఇది ప్యూర్లీ నేచురల్ ప్రొడక్ట్... గ్రీన్‌కు ఇప్పటికే పేటెంట్ తీసుకున్నాం. అంబికా కర్పూరం, అంబికా పంచతంత్ర ఆయిల్‌ను ఉత్పత్తి చేస్తున్నాం.


రామచంద్ర, రామాంజనేయులు

కృష్ణ గారు.. అంబికా అగర్ బత్తీస్ టర్నోవర్ ఎంత? మీ కుటుంబం వాటా ఎంత ? మీ ఇతర వ్యాపారాలు ఏంటీ ?

కృష్ణ : అంబికా అగర్‌బత్తీస్ టర్నోవర్ సుమారు 100 కోట్ల రూపాయలకు పైగా ఉంది. కంపెనీలో మా వాటా 85 శాతం ఉంది. 1975లోనే మాకు థియేటర్స్ ఉండేవి. ఆ అనుబంధంతో సినిమాల్లోకి ప్రవేశించాం. ఇవివి సత్యనారాయణతో కలిసి తొలుత కన్యాదానం సినిమా తీశాం. ఆ ప్రయాణం అలా కొనసాగుతూ ఏడెనిమిది సినిమాల వరకు తీశాం. విశాఖపట్నంలో ఒక మల్టీప్లెక్స్ కట్టడానికి ప్లాన్ చేస్తున్నాం. విశాఖలో ఇప్పటికే సీ గ్రీన్ పేరుతో ఒక హోటల్‌ను నిర్వహిస్తున్నాం. ఏలూరులో ఉన్న థియేటర్‌ను మా కుమారులు మూడు థియేటర్స్‌గా మార్చివేసి మల్టీప్లెక్స్ స్థాయిలో నిర్వహిస్తున్నారు. మద్రాస్, విశాఖపట్నంలో హోటల్స్ ఏర్పాటు చేశాం. వ్యాపారం కొంత బాగానే ఉంది. పర్యావరణానికి అనుకూలంగా ఉండాలనే ఉద్దేశంతో కర్ణాటకలో సౌర విద్యుదుత్పత్తి ప్లాంట్‌ను నెలకొల్పాం.

ఎపిఎఫ్‌డిసి చైర్మన్‌గా మీ బాధ్యతలు ఏంటి?

సినిమా వ్యాపారం సగం ఆంధ్రప్రదేశ్‌లో, మిగతా సగం తెలంగాణలో జరుగుతోంది. ఇక్కడా అక్కడా చిత్ర వ్యాపారం సమానంగా సాగుతున్నప్పుడు పరిశ్రమను ఎలా రమ్మనాలి. ఇక్కడ మౌలిక సదుపాయాలు లేవు. హైదరాబాద్‌లో మంచి సదుపాయాలున్నాయి. అలాంటి సదుపాయాలను ఇక్కడికి తీసుకురావటమే మా ముందున్న ప్రధాన కర్తవ్యం. ఇందుకు తగ్గట్టుగా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. ఇవన్నీ చేస్తే ఎపికి కూడా సినిమా పరిశ్రమ ఉంది అనే అభిప్రాయం కలుగుతుంది.

వస్తు సేవల పన్ను

తరచుగా అడిగే ప్రశ్నలు

ఒకే దేశం ఒకే పన్ను ఒకే మార్కెట్

వివిధ సెక్టార్ల నుండి వచ్చిన GST సంబంధిత విచారణలు పరిశీలించబడినవి మరియు వాటిని సంక్షిప్త FAQs లోనికి వృద్ధి చేయబడినవి.

50 ప్రశ్నలు కలిగిన నాల్గవ భాగం మరియు వాటి జవాబులు దిగువ ఇవ్వబడినవి.

భాగం - 4

కాంపోజిషన్

ప్రశ్న 1: రెంటల్ ఆదాయంపై సేవాపన్ను చెల్లించి గతంలో VAT కాంపోజిషన్ పథకంలో నమోదైన వ్యక్తి విక్రయ వ్యాపారం: రూ.25 లక్షలు (చిన్న రిటైల్ వ్యాపారస్తుడు, మరియు రెంటల్ ఆదాయం: రూ.12 లక్షల వంటి రెండు ఆదాయాలను అతను కల్గిఉన్నచో, చిన్నా రిటైల్ గూడ్స్ ట్రేడింగ్‌పై ఆవ్యక్తి కాంపోజిషన్ పథకాన్ని వినియోగించుకొనవచ్చా?

జవాబు: అద్దె ఒక సేవ మరియు రెస్టారెంట్ సర్వీసు కాకుండా సరఫరాదారు సర్వీసు కాంపోజిషన్ పథకం కొరకు ఐచ్ఛికం కాదు. వస్తుసేవల రెండింటిని మీరు సరఫరాచేస్తున్నట్లయితే మీరు కాంపోజిషన్ పథకం క్రింద అర్హులు కారు.

ప్రశ్న 2: వారి టర్నోవర్ 75 లక్షల కంటే తక్కువ ఉండి ఇ కామర్స్ పోర్టళ్లపై విక్రయించు వ్యాపారులు కాంపోజిషన్ పథకాన్ని వినియోగించుకోవచ్చా?

జవాబు: లేదు CGST చట్టం, 2017లోని సెక్షన్ 10 యొక్క సబ్‌సెక్షన్ (2) చూడగలరు.

ఎగుమతులు

ప్రశ్న 3: 30.06.2017న లేదా ఆలోగా జారీచేయబడిన మరియు ఇప్పటికీ అమలులో ఉండి ఒక సంవత్సరం కంటే పాతది కాకుండా కోరబడిన ఎగుమతి చేయుటకు ఉద్దేశిస్తున్న నమోదిత ప్రతివ్యక్తి ఇటీవలి బాండ్/ LUT కలిగి ఉండాలా?

జవాబు: సర్క్యులర్ నం.4/4/2017-GST తేది 07.07.2017 దీనిని స్పష్టం చేస్తుంది. పాత LUT/ బాండ్ 31.07.2017 వరకు చెల్లుబాటులో ఉంటుంది. తర్వాత ఇటీవలి LUT/ బాండ్‌ను అవసరమైనప్పుడు నూతన నమూనాలో దాఖలు చేయాలి.

ప్రశ్న 4: కొంతమంది అసెస్సీలు పాత విధానంలో బహుళ సెంట్రల్ ఎక్సైజ్ రిజిస్ట్రేషన్లు కలిగి ఉన్నారు మరియు వారి వివిధ ఆవరణలకు వివిధ LUT/ బాండ్‌లు కలిగి ఉన్నారు. GSTలో అట్టి అసెస్సీలకు ఒక రిజిస్ట్రేషన్ సరిపోతుంది. వ్యాపార ప్రధాన ప్రదేశం కొరకు ఇటీవలి బాండ్/ LUT వారు దాఖలు చేయాలా లేదా 30.06.2017కు ముందువారికి జారీ చేయబడిన ప్రస్తుత బాండ్/ LUT ఎగుమతి ప్రయోజనానికి వర్తిస్తుందా?

జవాబు: సర్క్యులర్ నం.4/4/2017-GST తేది 07.07.2017 దీనిని స్పష్టం చేస్తుంది. పాత LUT/ బాండ్ 31.07.2017 వరకు చెల్లుబాటులో ఉంటుంది. తర్వాత ఇటీవలి LUT/ బాండ్‌ను అవసరమైనప్పుడు నూతన నమూనాలో దాఖలు చేయాలి.

ప్రశ్న 5: Ntf నం.15/2017-సెంట్రల్ ట్యాక్స్ తేది 01 జూలై 2017(5) ప్రకారంగా CGST రూల్స్, 2017లోని రూలు 96A యొక్క క్లాజు 5కు నిర్దేశంగా బోర్డ్ నోటిఫికేషన్ రూపంలో బాండ్ స్థానంలో పొందుపరచనున్న అండర్ టేకింగ్ లెటర్ క్రింద నిబంధనలు మరియు రక్షణకు నిర్దిష్టపరచవచ్చును. ఈ కార్యాలయ ఎగుమతి కొరకు కొన్ని పార్టీలు దాఖలు చేసిన LUT తేదీ నాటికి బోర్డ్‌చే ఏవేని నిబంధనలు మరియు రక్షణ విధానాలను అది స్పష్టం చేస్తుందా?

జవాబు: అవును. నిబంధనలు, రక్షణ పద్ధతులు ప్రకటన నం.16/2017-సెంట్రల్ ట్యాక్స్ తేది 07.07.2017 ద్వారా తెలియజేయబడిన మరియు సర్క్యులర్ నం.4/4/2017-GST తేది 07.07.2017లో సవివరంగా ఇవ్వబడినవి. ఈ డాక్యుమెంట్ల మొత్తం మరియు సారాంశం (a) విదేశీ వ్యాపార విధానం 2015-2020లో నిర్దేశించిన విధానంగా స్టేటస్ హోల్డర్‌గాని లేదా (b) ఎగుమతి టర్నోవర్‌లో కనీసం 10%కు చెల్లించాల్సిన విదేశీ మొత్తానికి స్వీకరించువారు నమోదు చేసుకొన్నవ్యక్తికి బాండ్ స్థానంలో అండర్ టేకింగ్ లెటర్ సౌకర్యం లభ్యతలో ఉంటుంది. అది గత ఆర్థిక సంవత్సరంలో ఒక కోటి రూపాయల కన్నా తక్కువ ఉండరాదు. ఆ వ్యక్తి కేంద్ర వస్తు సేవల పన్ను చట్టం, 2017 (12 ఆఫ్ 2017) క్రింద ఏదేని నేరానికి పాల్పడి ఉండరాదు లేదా రెండువందల యాభై లక్షల రూపాయల కంటే ఎక్కువ పన్నును ప్రస్తుత చట్టాల ప్రకారం ఎగవేసి ఉండరాదు.

ప్రశ్న 6: ఎగుమతి సేవల విషయంలో భూటాన్, నేపాల్ మరియు బంగ్లాదేశ్ కొరకు సేవా పన్నును ఎవరు చెల్లించాలి?

జవాబు: భారతదేశం వెలుపల సరఫరా చేయు ప్రదేశాన్ని భారతదేశంలో ఉన్న సరఫరాదారుగా తెలియజేయాలి. అంతర్ రాష్ట్రాల సరఫరాల విషయంలో మరియు IGSTకి లోబడి ఉండాలి. విక్రయ విధానాలు జీరో రేటెడ్‌వి అయితే విడుదలకు విదేశీ మారకద్రవ్యంలోకి మళ్లించబడును.

ప్రశ్న 7: మర్చండైజ్ ఎక్స్‌పోర్ట్స్ ఫ్రమ్ ఇండియా స్కీమ్ (MEIS) మరియు సర్వీస్ ఎక్స్‌పోర్ట్స్ ఫ్రమ్ ఇండియా స్కీమ్ (SEIS) వంటి తగువిధమైన క్రెడిట్ విధానాలలో GST చెల్లించవచ్చా?

జవాబు: లేదు

ప్రశ్న 8: IGST చట్టం, 2017లోని సెక్షన్ 2(5)లో ఇచ్చిన 'ఎక్స్‌పోర్ట్ ఆఫ్ గూడ్స్' లోని నిర్వచనం దృష్ట్యా తయారీదారు నుండి మర్చంట్ ఎక్స్‌పోర్ట్‌కు తయారీదారుచే వస్తువుల సరఫరా భారతదేశం వెలుపల అతను చేస్తున్నారు అవి ఎగుమతులుగా పరిగణించబడును. అతను వస్తువులను మర్చంట్-ఎక్స్‌పోర్టర్‌కు సరఫరా చేయవచ్చును అతే, తయారీదారు-ఎగుమతిదారు అవరణ నుండి ఎగుమతి కొరకు కంటైనర్‌లో సీలువేసిన వస్తువుల ద్వారా మర్చంట్-ఎక్స్‌పోర్టర్ ద్వారా ఎగుమతుల అన్ని సందర్భాలలో CGST మరియు SGST తయారీదారు చెల్లించాలా? వస్తువుల వంటి ఎగుమతి కొరకు IGST చెల్లించుటకు లేదా బాండ్/ LUT ఇచ్చుటకు వినియోగించుకొనుటకు మర్చంట్-ఎక్స్‌పోర్టర్ ఇచ్చుటకు కలిగిఉన్నారా?

జవాబు: అవును. తయారీదారు CGST మరియు SGST ని చెల్లించాలి. అట్టి వస్తువుల ఎగుమతికి బాండ్/ LUT లేదా IGST చెల్లింపు ఇచ్చుటకు మర్చంట్-ఎక్స్‌పోర్టర్ కలిగి ఉంటారు. GST లో CST చట్టం క్రింద ఫారం H ట్రీట్‌పై ఎలాంటి నిబంధన లేదు.

ప్రశ్న 9: CGST రూల్స్, 2017లోని రూలు 96A ప్రకారం LUT పై GST era ఉదయపూర్ కమిషనర్ అధికారపరిధిలో ఆమోదించబడిందా మరియు అది డిప్యూటీ/ అసిస్టెంట్ అనుసరణీయంగా కమిషనర్ కోట అధికారపరిధిలో ఆమోదించబడిందా. పూర్వపు విధానానికి ప్రభావితం కాని విధంగా కోట నుండి 290 కి.మీల దూరంలో గల ఉదయపూర్ వద్ద కోట రీజియన్ కమిషనర్ కార్యాలయం ఉంది.

జవాబు: సర్క్యులర్ నం.2/2/2017-GST తేది 04.07.2017 దీనిని స్పష్టం చేస్తుంది. ఎగుమతి చేయుగోరు ఎగుమతిదారు చెల్లింపు లేకుండా ఇంటిగ్రేటెడ్ ట్యాక్స్ బాండ్/ LUT అంగీకారం కోసం AC/DC అధికార పరిధిని సంప్రదించవచ్చును. సర్క్యులర్ నం.4/4/2017-GST తేది 07.07.2017 ఎగుమతిదారు వ్యాపార ప్రధాన ప్రదేశంలోని అధికార పరిధి కలిగిన డిప్యూటీ/ అసిస్టెంట్ కమిషనర్ న్యాయపరిధి ద్వారా అంగీకరించబడును.

ప్రశ్న 10: CGST రూల్స్, 2017లోని రూలు 96A యొక్క సబ్-రూలు 5 ప్రకారం బాండ్ ప్రదేశంలో పొందుపరచనున్న LUTలో తెలుపబడును. బోర్డ్ తెలియచేయనిచో, ఇప్పుడు అన్ని విషయాలలో బాండ్ దృష్ట్యా ఈ కార్యాలయం పొందుపరుస్తుందా? తెలియజేయండి

జవాబు: ప్రకటన 16/2017-సెంట్రల్ ట్యాక్స్ తేది 07.07.2017 ప్రకారం బోర్డు బాండ్ బదులు LUT దాఖలు చేసిన ఎగుమతి దారు క్రింద నిబంధనలు మరియు రక్షణ పద్ధతులను తెలియజేస్తుంది.

ప్రశ్న 11: కేంద్ర ఎక్సైజ్ చట్టం, 1944పై LUT క్రింద ఎగుమతి కొరకు ఎగుమతి వస్తువుల అసెస్సీ విషయంలో LUT కాలంచెల్లినప్పటి నుండి సెంట్రల్ ఎక్సైజ్ చట్టం, 1944 క్రింద సదరు దాఖలు చేసిన LUT ప్రాతిపదికపై GST క్రింద 01.07.2017 తర్వాత వస్తువుల ఎగుమతి చేయవచ్చా?

జవాబు: 31 జూలై 2017 వరకు ప్రస్తుతమున్న LUTలు/ బాండ్ కింద సర్క్యులర్ నం.4/4/2017 తేది 07.07.2017లోని పేరా 6 రూపంలో ఎగుమతులు అనుమతించబడును. 31 జూలై 2017లోగా మార్పు చేసిన LUTలు/ బాండ్‌ను ఎగుమతిదారులు దాఖలు చేయాలి.

ప్రశ్న 12: ప్రకటన నం.16/2017-సెంట్రల్ ట్యాక్స్ ప్రకారం LUT/ బాండ్ కొరకు అర్హతా నిబంధనలకు సంబంధించి వ్యాపారంలో స్పష్టత లేనందున ఎక్స్‌పోర్ట్ టర్నోవర్‌లో కనీసం 10% మొత్తానికి చెల్లించు నిమిత్తం విదేశీయులు బకాయిలుగా స్వీకరించుటకు ఎగుమతిదారు సదరు ప్రకటనలోని పేర i(b) లో కోరబడుచున్నారు. అయితే అవి గత ఆర్థిక సంవత్సరంలో ఒక కోటి రూపాయలకు తక్కువ ఉండరాదు. ఎగుమతిదార్ల కొరకు ఇది అస్పష్టంగా ఉండి రూ.5 కోట్లకు ఎగుమతి టర్నోవర్ కలిగి ఉండాలి. ఎగుమతి టర్నోవర్‌లో 10% కల్గినట్టి ప్రజలు ఒక కోటి కంటే తక్కువ ఉన్నప్పుడు ఎలా అమలు చేయాలి? LUT సౌకర్యం వినియోగించుటకు అర్హతగా రూ.5 కోట్ల చెల్లింపు నిమిత్తం ఎగుమతిదారుల మొత్తం బకాయి ఎవరు స్వీకరిస్తారు.?

జవాబు: సదరు ప్రకటనలోని నిబంధన i(b) ఏమనగా: నమోదిత వ్యక్తి ఒక కోటి కంటే తక్కువ కాకుండా గత ఆర్థిక సంవత్సరంలో విదేశీ చెల్లింపు చేయాలి మరియు గత ఆర్థిక సంవత్సరంలో విదేశీ చెల్లింపుగా ఎగుమతి టర్నోవర్‌గా అతను/ఆమె కోసం 10% స్వీకరించాలి. అనగా నమోదిత వ్యక్తి FY 2016-17లో ఎగుమతి టర్నోవర్ రూ. ఒక కోటి మరియు అదే ఆర్థిక సంవత్సరంలో రూ.5 కోట్ల చెల్లింపు నిమిత్తం విదేశీ ద్రవ్యం స్వీకరించినట్లయితే, అతను నిబంధన i(b) ని సంతృప్తి పరచాలి మరియు అతను LUT నిర్వహణకు అర్హులు.

ఇన్వాయిస్ & రిటర్న్‌లు

ప్రశ్న 13: అసెస్సీ ఒక రిజిస్ట్రేషన్‌లో రెండు లేదా అంతకంటే ఎక్కువ రిజిస్ట్రేషన్‌లు కలిగి ఉన్నచో, ఇన్వాయిస్‌లు అనగా యూనిట్ వారీగా విడి ఇన్వాయిష్‌లు లేదా అన్ని యూనిట్లకు సింగిల్ ఇన్వాయిస్ ఎలా నిర్వహించాలి?

జవాబు: అతను యూనిట్ వారీగా ఇన్వాయిస్‌ను కూడా జారీ చేయాలి. అయితే నంబరింగ్ విధానంలో ఏదేని నకిలీ చేయరాదు.

ప్రశ్న 14: GSTN పై ఇన్వాయిస్ డాటా అప్‌లోడింగ్ చేయునప్పుడు మీరు స్పష్టత కలిగి ఉన్నారా?

జవాబు: ప్రభుత్వం ఇది ప్రారంభించడానికి సిద్ధంగా ఉంది. అయితే సాధారణ రిటర్న్‌లు దాఖలుకు పరిమిత సమయం పొడగింపు కోసం ట్రేడ్ మరియు ఇండస్ట్రీ నుండి విజ్ఞాపనల కారణంగా GSTR-3బిగా పిలువబడును సింప్లర్ రిటర్న్ కూడా అందుబాటులోకి తేబడింది.

ప్రశ్న 15: సెంట్రలైజ్డ్ HR ఏర్పాటు చేసిన ప్రధాన కార్యాలయాలు వాటి శాఖలకు ఫైనాన్స్ మరియు IT కార్యక్రమాలను కూడా చేయవచ్చా?

జవాబు: అవును, CGST చట్టం, 2017లోని సెక్షన్ 25(4)లో నిర్ధేశించిన విధంగా ప్రత్యేక వ్యక్తులు ప్రధాన కార్యాలయాలు మరియు శాఖలు అవసరమైన ఇన్వాయిస్‌ను జారీ చేయవచ్చు మరియు GST ని కూడా చెల్లించాలి.

ప్రశ్న 16: GST అమలు తర్వాత ఇన్వాయిస్ విడుదల సమయంలో క్రెడిట్ నోట్ యొక్క అకౌంటింగ్ ట్రీట్‌మెంట్‌కు స్పష్టత ఏంటి?

జవాబు: GST చట్టం ప్రయోజనానికి పన్ను చేయదగు విలువ తగ్గించుటకు లేదా చెల్లించుటకు పన్ను తగ్గించుటకు లేదా గూడ్స్ రిటర్న్ క్లెయిం చేయుటకు సంబంధిత ఇన్వాయిస్ ఇప్పటికే జారీ చేయబడింది మరియు పన్ను విలువ లేదా ట్యాక్స్ ఇన్వాయిస్‌లో చార్జ్ చేయదగిన పన్ను అధికంగా ఉంటుంది. తదుపరి వివరాలకు CGST చట్టం, 2017లోని సెక్షన్ 34 చూడగలరు.

ప్రశ్న 17: సముచితమైన ఇన్వాయిస్/ బిల్లింగ్‌పై అతని వస్తువులు విక్రయించుటకు రూ.20 లక్షల కంటే తక్కువ టర్నోవర్‌ను వ్యాపారి కలిగి ఉండవచ్చా?

జవాబు: రూల్స్‌తో చదువబడు CGST చట్టం, 2017లోని సెక్షన్ 31 ప్రొవిజన్ల ప్రకారం ట్యాక్స్ ఇన్వాయిస్‌లు నమోదిత వ్యక్తులు మాత్రమే జారీ చేయవచ్చు. నమోదు కాని వ్యక్తి ఆర్డినరి కమర్షియల్ ఇన్వాయిస్‌లపై వస్తువులు సరఫరా చేయవచ్చు మరియు అతను ట్యాక్స్ ఇన్వాయిస్ జారీ చేయలేరు.

ప్రశ్న 18: ఉచితంగా వినియోగదారులకు ఫ్రీ రిప్లేస్‌మెంట్ పంపుటకు అవసరమైన విధానం/ డాక్యుమెంట్లు ఏమిటి?

జవాబు: వారంటీ క్రింద పరిశీలన లేకుండా వినియోగాదారులకు ఉచిత రిప్లేస్‌మెంట్ ఏర్పాటు చేయబడును. అట్టి రిప్లేస్‌మెంట్‌పై GST చార్జ్ చేయబడదు. అట్టి సందర్భంలో CGST రూల్స్, 2017లోని రూలు 55లో ఏర్పాటు చేసిన విధంగా డెలివరీ చలాన్‌పై వస్తువులు పంపవచ్చును.

ప్రశ్న 19: మినహాయింపుగల ఐటంలను మాత్రమే మేము నిర్వహిస్తే, ఎలాంటి రకమయిన ఇన్వాయిస్‌లను మేము మా కొనుగోలుదార్లకు జారీ చేయాలి? అది సరఫరా బిల్ లేదా రెగ్యులర్ GST ఇన్వాయిస్ అవుతుందా?

జవాబు: అట్టి సందర్భాలలో కమర్షియల్ ఇన్వాయిస్‌ను మీరు జారీ చేయవచ్చు. ఐతే మీరు నమోదిత వ్యక్తి అయితే, మినహాయించబడిన సరఫరాలకు సరఫరా బిల్‌ను మీరు జారీ చేయవచ్చును

ప్రశ్న 20: పథకం క్రింద ఉత్పత్తుల కొరకు రివర్స్ చేయాల్సిన అవసరం లేనప్పుడు కరస్పాండింగ్ ఇన్‌పుట్ ట్యాక్స్ విక్రయంతోపాటు ఇచ్చిన ఉచిత వస్తువులకు ఇన్వాయిస్‌ను ఎలా చేయాలి?

జవాబు: ఉచితంగా సరఫరా చేసిన వాటితో సహా వస్తువులన్నింటి విలువతో ఇన్వాయిస్ విలువ ఉంటుంది. అట్టి సందర్భంలో ITC రివర్స్ చేయాల్సిన అవసరం లేదు.

ప్రశ్న 21: GST క్రింద, రిటర్న్‌చేయు ప్రాతిపదికపై భారతదేశంలోని వినియోగదారులు లేదా శాఖ కార్యాలయంకు డిమోనిస్ట్రేషన్ ఎక్విప్‌మెంట్ మరియు ఇన్‌స్ట్రుమెంట్‌లను ఎలా పంపాలి?

జవాబు: తిరిగి ఇచ్చు ప్రాతిపదికపై పంపు వస్తువులలో టైటిల్ ట్రాన్స్‌ఫర్ కలిసి ఉండదు. ఇది వస్తువుల సరఫరా కాదు. కొన్ని సర్వీసు విషయాలు కలిసి ఉన్నచో, అది పన్ను వేయదగిన సరఫరాగా ఉంటుంది. ఇన్వాయిస్ లేకుండా డెలివరీ చలాన్‌పై వస్తువులను పంపితే అది వస్తువుల సరఫరా కాదు.

ప్రశ్న 22: తిరిగి ఇవ్వబడు ప్రాతిపదికపై దేశంలోగల మరమ్మతుల మరియు క్రమాంకలనం కొరకు ఫ్యాక్టరీ తయారీదారులకు ఎక్విప్‌మెంట్ మరియు క్రమాంకలనం కొరకు ఫ్యాక్టరీ తయారీదారులకు ఎక్విప్‌మెంట్ మరియు వస్తువులు ఎలా పంపవచ్చు? విక్రయంతో సంబంధం లేకుండా?

జవాబు: సరఫరా లేకుండా వస్తువుల మూమెంట్‌కు చలాన్ CGST రూల్స్‌లోని రూలు 55 ప్రకారం జారీ చేయబడును.

ప్రశ్న 23: సర్టిఫికేషన్ దిగువ దానిపై ఎలా చూడవచ్చును: GSTR రిటర్న్‌లో డివిజన్

జవాబు: సవరణ పట్టిక (GSTR-1లోని ఉదాహరణ పట్టిక 11 కొరకు) ద్వారా దాఖలు చేయబడును తదనంతరం రిటర్న్‌లలో తప్పులు సరిచేయబడినవి. వారికి రిటర్న్‌దాఖలు లేదా సంవత్సరం ముగింపు తదనంతరం సెప్టెంబర్ నెలకు రిటర్న్ దాఖలు చేయుటకు గడువు తేదీ వరకు ఏదిముందైతే అంతవరకు అట్టి తప్పులు సరిదిద్దబడును.

ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్

ప్రశ్న 24: GST నుండి మినహాయించబడిన ట్రేడర్స్/ నమోదుకాని వారికి గూడ్స్ విక్రయించు/సర్వీసులు అందజేయు సమయంలో వర్తకుడు ఐటిసిను ఎలా పొందాలి?

జవాబు: వాస్తవమేమనగా నమోదైన వ్యక్తి నమోదు కానీ లేదా మినహాయించబడిన వ్యక్తికి గూడ్స్ సరఫరా చేయుటకు సరఫరాదారుచే ఐటిసి పొందుటకు ఎటువంటి తదుపరి పరిణామం లేదు.

ప్రశ్న 25: పొగాకు, కోక్, సిగరెట్స్ వంటి కొన్నింటిపై అదనపు ప్రతిఫలపు సెస్‌పై ఐటిసి పొందుటకు విధానాన్ని స్పష్టం చేయగలరు?

జవాబు: సెస్ ఐటిసి సెస్ చెల్లింపు కొరకు మాత్రమే ఉపయోగించవలెను.

ప్రశ్న 26: దిగువ స్థితి కొరకు ఐటిసి క్రెడిట్ స్టేటస్ స్పష్టం చేయగలరు: GST క్రింద నమోదు అయిన& రీసెల్లర్/ సరఫరాదారు రిసిపెంట్ (గూడ్స్ & సర్వీస్) అయితే మినహాయింపు లేదా కంపోజిషన్ పథకాల క్రింద ఉంటుందా?

జవాబు: నమోదు కాని డీలర్ల విషయంలో రిసిపెంట్ రివర్స్ చార్జీల ప్రాతిపదికన పన్ను చెల్లించవలసి ఉంటుంది. సిజిఎస్‌టి యాక్ట్ 2017 లోని సెక్షన్ 16 క్రింద తెలిపిన విధంగా ఇతర నిబంధనలను అతను నెరవేరిస్తే ఐటిసి ఏర్పాటును అతను పొందవచ్చును. కంపోజిషన్ పన్ను చెల్లింపు వ్యక్తి నుండి కొనుగోలు చేసినచో కంపోజిషన్ వ్యక్తి ఎటువంటి చార్జ్ వేయరాదు. అందువలన ఐటిసి చెల్లించే ప్రశ్నే రాదు.

ప్రశ్న 27: దిగువ స్థితి కొరకు ఐటిసి స్టేటస్ స్పష్టం చేయగలరు: GST పన్ను చెల్లింపుదారుని విషయంలో నమోదైన పంపిణీదారుని కొరకు కమిషన్ తగ్గించిన GSTపై?

జవాబు: సరఫరాదారునికి చెల్లించిన/ క్రెడిట్ చేసిన మొత్తం నుండి టిడిఎస్/టిసిఎస్ క్రింద ఏవేని తగ్గింపులు పన్ను చెల్లించుటకు ఉపయోగించేటటువంటి ఎలక్ట్రానిక్ క్యాష్ లెడ్జర్‌కు క్రెడిట్ చేయబడతాయి.

ప్రశ్న 28: దిగువ నిబంధన కొరకు ఐటిసి స్టేటస్ స్థితి స్పష్టం చేయగలరు: మినహాయింపు లేదా కంపోజిషన్ పథకం క్రింద పంపిణీదారుడైనట్టి కేసులలో జిఎస్‌టి తగ్గింపు లేకుండా అందిన కమిషన్‌పై.

జవాబు: GST డిడక్షన్‌కు సంబంధించిన సెక్షన్ (సిజిఎస్‌టి యాక్ట్ 2017 లోని సెక్షన్ 51) ఇప్పటి వరకు నిర్వహించబడలేదు. కానీ కంపోజిషన్ పథకం లేదా మినహాయింపు క్రింద ఉన్నట్టి పంపిణీదారుని విషయంలో GST తగ్గింపు కొరకు ఆవశ్యకత అనునది సరఫరాదారుని స్వభావం కన్నా కాంట్రాక్టరు విలువ మరియు పన్ను వేయదగిన సరఫరాపై ఆధారపడి ఉంటుంది.

ప్రశ్న 29: 30.06.2017 స్టాక్ గా ఉన్న గూడ్స్‌పై చెల్లించిన క్లీన్ ఎనర్జీ సెస్ క్రెడిట్ ఎగుమతిదారులు ఏ విధంగా చేసుకొనవలెను?

జవాబు: క్లీన్ ఎనర్జీ కొరకు ఎటువంటి సెస్ తీసుకొనబడదు.

ప్రశ్న 30: మా ప్రొడక్ట్ 0 % మరియు మేము టెలిఫోన్ వంటి సౌకర్యాలను ఉపయోగిస్తాము, ఇందుకొరకు ప్రొఫెషనల్ ట్యాక్స్ మా నమోదిత సర్వీస్ ప్రొవైడర్లకు జిఎస్‌టి చెల్లిస్తాము మరియు ఈ మొత్తం ఔట్‌వార్డ్ గూడ్స్ ఏదేని చెల్లింపు కొరకు వినియోగించము. దాని కొరకు GSTN చెల్లించుట మరియు సర్వీసులు పొందుటపై మీరు అర్హులయినచో మీ విధానం ఏమిటి ? లేకపోతే మీ విధానం ఏమిటి ?

జవాబు: ఔట్‌పుట్ సరఫరాపై అక్కడ ఎటువంటి పన్ను ఉండనందున ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ ఉపయోగించనిదానికి తిరిగి ఇచ్చుటకు మీరు అర్హులు కారు. సదరు సర్వీసులపై చెల్లించిన పన్ను ఖర్చులుగా బుక్ చేయబడిన పొందినటువంటి సర్వీసులతోపాటు పరిగణనలోనికి తీసుకొనబడుతాయి.

ప్రశ్న 31: ఎమ్మార్పీపై చెల్లించవలసినటువంటి పన్ను రాష్ట్రంలో కొనుగోలు చేయబడిన గూడ్స్‌పై ఐటిసి ట్రాన్సిషన్ ప్రొవిజన్లు 140(3) లేదా 140 (1) క్రింద కవర్ చేయబడతాయా? 140 (1) క్రింద కవర్ చేయబడితే క్రెడిట్ ఎలా క్లెయిమ్ చేయాలి ? ఇప్పుడు వ్యాట్ రిటర్న్ అమౌంట్ ప్రభావితమవుతుంది మరియు ఇది సర్దుబాటు చేయవచ్చా ?

జవాబు: ప్రస్తుతం ఉన్న చట్టాల క్రింద నమోదు అయిన వ్యక్తి కొరకు సిజిఎస్‌టి చట్టంలోని సెక్షన్ 140 (1) వర్తిస్తుంది (ఉదాహరణకు సెంట్రల్ ఎక్సైజ్, సర్వీస్ ట్యాక్స్, వాల్యూ యాడెడ్ ట్యాక్స్ క్రింద). మరియు అందువలన ఇన్‌పుట్స్‌పై చెల్లించిన పన్నుల క్రెడిట్ రిటర్న్ ఫైల్‌లో రికార్డ్ చేయబడతాయి. ప్రస్తుతం ఉన్న చట్టాల క్రింద నమోదైన దాని కొరకు బాధ్యత లేని వ్యక్తులు లేదా గూడ్స్/ సర్వీసుల నుండి మినహాయింపు, నాన్ ట్యాక్సబుల్ ఏర్పాటు/ విక్రయించని వారికి సిజిఎస్‌టి చట్టం లోని సెక్షన్ 140 (3) వర్తించదు. కానీ వారి సరఫరాలకు జిఎస్‌టి క్రింద పన్ను చెల్లించవలసి ఉంటుంది. మీ సంబంధిత రాష్ట్రంలోని ఎస్‌జిఎస్‌టి చట్టం లోని సెక్షన్ 140ను లేదా అసోసియేటెడ్ రూల్స్‌ను చూడగలరు.

ప్రశ్న 32: ప్యాకింగ్ బిజినెస్, మల్టీ మోడల్, సేఫెక్స్, జి.టి.ఎ బిజినెస్ కొరకు సాధారణంగా ఉపయెగించిన, ట్రక్స్‌పై చెల్లించిన జిఎస్‌టి ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పొందుటకు స్పష్టత ఏమిటి?

జవాబు: GTA సర్వీసుల ఏర్పాటు చేయుటలో ఉన్న జిటిఏకు అనుమతి లేని ఐటిసి అనునది జిటిఏ హ్యాండ్‌లో సరఫరా నుండి మినహాయించబడినవిగా పరిగణించబడతాయి. అయితే, సరఫరాదారునిగా ఫార్వర్డ్ చార్జ్ క్రింద జిటిఏ కూడా పన్ను చెల్లింపు ఉంటుంది. అతను 5% రాయితీ రేటును క్లెయిమ్ చేస్తున్నచో అతను ఐటిసికి అనుమతించబడరు. ఐటిసి క్లెయిమ్ చేసినచో జిటిఏ కొరకు జిఎస్‌టి రేటు ఫార్వర్డ్ చార్జ్‌గా 18% ఉంటుంది.

ప్రశ్న 33: 01.07.2017 తరువాత బిల్డింగ్ నిర్మాణంలో నూతనంగా ప్రాజెక్ట్ ప్రారంభించిన ఇన్‌పుట్ క్రెడిట్ ఏవిధంగా ఉంటుంది?

జవాబు: కన్‌స్ట్రక్షన్/ పని కాంట్రాక్ట్ సర్వీసులు ఔట్ ట్యాక్స్ చెలింపుకు ఐటిసి అనుమతించబడుతుంది. సిజిఎస్‌టి యాక్ట్ 2017 లోని సెక్షన్ 17 (5) (సి) మరియు (డి) చూడగలరు

ప్రశ్న 34: సర్వీస్ ట్యాక్స్ విధానం క్రింద అందుకొనబడిన సర్వీసుల కొరకు కేటాయించబడిన తేదీ తరువాత అందినట్టి ఇన్‌వాయిస్‌లపై సర్వీస్ ట్యాక్స్ CENVAT క్రెడిట్ అర్హత పొందు విధంగా సిజిఎస్‌టి క్రింద నిబంధనలు ఏమిటి?

జవాబు: CGST చట్టం 2017 లోని సెక్షన్ 140(5) ప్రకారం ఐటిసి అందుబాటులో ఉంటుంది.

ప్రశ్న 35: ఇన్‌పుట్ క్రెడిట్ క్రింద పూర్తిగా లేబర్ కాంట్రాక్ట్‌లో ఇన్‌పుట్ జిఎస్‌టి క్రెడిట్ ప్రయోజనమును సర్వీస్ ప్రొవైడర్ ఏవిధంగా పొందాలి?

జవాబు: CGST యాక్ట్ 2017 లోని సెక్షన్ 16లో తెలిపిన నిబంధనలను నెరవేర్చే వ్యాపారం కొరకు అతను ఇన్‌పుట్ ఉపయోగించవలసి ఉంటుంది. ఇన్‌పుట్ CGST యాక్ట్ 2017 లో సెక్షన్ 17 (5) లో ఏర్పాటు చేయబడిన నెగెటివ్ లిస్ట్‌లో ఉండదు.

ప్రశ్న 36: GSTR-1 (పాయింట్ 9)- GSTR-1 లో నాన్ జిఎస్‌టి సరఫరాలు/ మినహాయింపు రిపోర్టింగ్ నుండి బ్యాంకుల మినహాయింపు పరిశీలన ఇన్‌పుట్ క్రెడిట్‌లో 50 % మాత్రమే క్లెయిమ్ చేయుటకు బ్యాంకులు అర్హత కలిగి ఉంటాయా ?

జవాబు: రిటర్న్ రూల్స్ ఇప్పటికే తెలియజేయబడినవి. ఒక సెక్టార్ కొరకు మినహాయింపు సాధ్యం కాదు.

ప్రశ్న 37: దిగువ వాటి కొరకు స్పష్టీకరణ కావలెను : లోన్లు మరియు అడ్వాన్సులపై అపరాధ వడ్డీ

జవాబు: చట్టమును అమలు చేయుటకు అపరాధ వడ్డీ పరిశీలనలో ఉండును. ఇది సరఫరా సర్వీసు పన్ను వేయదగినది.

ప్రశ్న 38: ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ద్వారా భాగస్వామ్య సంస్థ అయితే ఎవరు ఐటిసి క్రెడిట్ పొందాలి? ఎవరు జిఎస్‌టి ట్రాన్-1 ఫైల్ చేయాలి?

జవాబు: ఒకవేళ వ్యాపారం బదిలీ చేయబడుతున్నదయినచో బకాయి మొత్తాలు బదిలీ చేయబడతాయి అప్పుడు ఐటిసి కంపెనీకి బదిలీ చేయబడుతుంది. కంపెనీ ట్రాన్-1 ను ఫైల్ చేయవచ్చును.

జాబ్ వర్కర్

ప్రశ్న 39: జాబ్ వర్కర్ (బార్లీని మాల్ట్‌లోకి మార్చేవారు) జాబ్ వర్క్ చార్జీలు లేదా వస్తువుల పూర్తి విలువ అనగా (ముడి సరుకు విలువ + జాబ్ వర్క్ చార్జీలు)పై మాత్రమే అసలు నుండి GST చార్జ్ చేయాలా?

జవాబు: జాబ్ వర్కర్ జాబ్‌వర్క్ చార్జీలపై మాత్రమే GST చెల్లించవలెను.

ప్రశ్న 40: నోటిఫికేషన్ 214/86-CE (అనగా ప్రస్తుతం ఎక్సైజ్ క్రింద నమోదైనది) క్రింద పనిచేయని జాబ్ వర్కర్ల విషయంలో, అసలు తయారీదారు నుండి వారికి సరఫరా చేసిన RM/PM పై పొందిన క్రెడిట్‌ను వారు కొనసాగించవచ్చా? క్రెడిట్ రూల్స్‌లోని రూల్ 7 క్రింద మరియు GST ఖరారు తేదీన మిగతా క్రింద ISD గా అసలు తయారీదారుచే వారికి పంపిణీ చేసిన ఇన్‌పుట్ సేవలపై క్రెడిట్‌ను కొనసాగించేందుకు ఏదైనా షరతు ఉందా?

జవాబు: అసలు తయారీదారుచే సరఫరా చేయబడిన RM/PM పై క్రెడిట్‌ను జాబ్‌వర్కర్ గాకుండా తయారీదారుచే పొందవచ్చును. CGST చట్టం, 2017లోని సెక్షన్ 141 చూడండి. తదుపరి ప్రస్తుత చట్టం క్రింద జాబ్ వర్కర్ నమోదైతే రిటర్న్‌లో చూపిన విధంగా ISD నుండి స్వీకరించిన ఇన్‌పుట్ సేవలకు సంబంధించి Cenvat Credit ను కొనసాగించవచ్చు.

లెవీ

ప్రశ్న 41: ఇన్వాయిస్‌లో లేబర్ చార్జీలపై GST చార్జ్ చేయవలెనా ?

జవాబు: అవును. పన్ను చెల్లించదగిన పని అయినపుడు.

ప్రశ్న 42: క్రెడిట్ క్లెయిమ్ చేసుకొని వ్యాపార ఆస్తుల అమ్మకంపై ట్యాక్స్ చెల్లించవలెనా ?

జవాబు: అవును. సరఫరాల స్థూల మొత్తం విలువ రూ.20 లక్షల (స్పెషల్ కేటగిరీ రాష్ట్రాలలో రూ.10 లక్షలు) కన్నా మించి ఏర్పాటు చేసినట్లయితే.

ప్రశ్న 43: ఉద్యోగికి సంస్థచే ఏర్పాటు చేయబడిన ఎలాంటి సౌకర్యాలకు GST చెల్లించవలెను? ప్రథమంగా కల్పించిన క్లబ్ మెంబర్‌షిప్ "సర్వీస్"గా పరిగణించబడుతుందా?

జవాబు: డబ్బు రూపంలో ఉద్యోగులకు ప్రతిఫలం సరఫరా కాదు. అయినప్పటికీ, మినహాయింపు కానట్టి వస్తువుల సరఫరా లేదా సేవల అదనపు ప్రయోజనాలు పన్ను చెల్లించదగినవి. ఇవి వ్యాపార తోడ్పాటులో లావాదేవీలు మరియు పరిశీలన లేకుండా సరఫరా చేసినా, అవి భావించిన సరఫరా.

ప్రశ్న 44: ఒక USA ఆధారిత కంపెనీ ప్రపంచవ్యాప్తంగా వ్యాపించి ఉన్న దాని ఖాతాదారులకు సేవలు ఏర్పాటు చేస్తుంది. ఆ కంపెనీ చేసిన సేవలు IGST చట్టంలోని సెక్షన్ 13 (8) క్రిందకి వస్తాయా ?

జవాబు: సరఫరా చేసే ప్రదేశం భారతదేశమైతే నమోదిత స్వీకర్త రివర్స్ చార్జ్ క్రింద పన్ను చెల్లించాల్సి ఉంటుంది మరియు స్వీకర్త నమోదు కానట్లయితే IGST చట్టంలోని సెక్షన్ 14కు అనుగుణంగా కంపెనీ GST చెల్లిస్తుంది.

ప్రశ్న 45: GST వర్తించే ట్రాన్స్‌పోర్ట్ సర్వీస్ ప్రొవైడర్‌కు మొత్తం రవాణా బిల్లుపై 5% చార్జ్ చేయాల్సి ఉంటుందా?

జవాబు: అది సెక్షన్ 15 నియమాల ప్రకారం నిర్ధారించిన GTA సేవల ఇన్వాయిస్ విలువపై ఉంటుంది.

ప్రశ్న 46: సంవత్సరానికి రూ.20 లక్షల కన్నా తక్కువ అద్దె ఆదాయానికి GST వర్తిస్తుందా ?

జవాబు: వర్తించదు. ఒక్క ఆస్తి నుండి అద్దె ఆదాయం రూ.20 లక్షల కన్నా తక్కువ ఉండి వివిధ ఆస్తుల నుండి స్థూల అద్దె ఆదాయం రూ.20 లక్షలకు మించితే నమోదు అవసరం మరియు GST చెల్లింపు ఉంటుంది.

ప్రశ్న 47: GST లోని సెక్షన్ 15కు నిర్దేశంతో ఆదాయ పన్ను క్రింద CTT మరియు STT లు చట్టబద్ధమైన విధింపు. వివిధ రాష్ట్ర ప్రభుత్వాల రేట్ల ప్రకారం ఇతర ప్రభుత్వ పన్ను, SEBI ఫీజు మరియు స్టాంప్ డ్యూటీపై ఏదేని GST పన్ను ఉంటుందా ?

జవాబు: సెక్షన్ 15 ప్రకారం CGST, SGST, UTGST మరియు IGST మినహా విలువ అన్ని పన్నులు సహా ఉంటుంది. CSGT రూల్స్, 2017లోని రూల్ 33లో ఏర్పాటు చేసిన విధంగా ప్యూర్ ఏజెంట్ ప్రయోజనం మినహా GST ప్రయోజనార్థం విలువలో అన్ని పన్నులు కలుపబడునో అది పొందవచ్చును.

ప్రశ్న 48: నోటిఫికేషన్ నం. 7/2017 ప్రొవిజన్ల ప్రకారం CGST క్రింద మాత్రమే సెంట్రల్ ట్యాక్స్ వర్తిస్తుంది. అయితే నోటిఫికేషన్ నం. 7/2017 ప్రొవిజన్ల ప్రకారం SGST చట్టం, IGST చట్టం మరియు UTGST చట్టానికి వర్తిస్తుందా ? స్పష్టీకరణ చేయండి ?

జవాబు: SGST చట్టం, IGST చట్టం మరియు UTGST చట్టం క్రింద విడివిడిగా నోటిఫికేషన్లు జారీచేయబడ్డాయి.

ప్రశ్న 49: GST తరువాత కాలంలో ప్రొవిజనల్ ఎక్సైజ్ అసెస్‌మెంట్ ఫైనలైజేషన్ పై చేసిన ఎక్సైజ్ సుంకం డిమాండ్ విషయంలో GST చెల్లించవలెనా ?

జవాబు: సదరు చట్టం క్రింద రాబట్టుకోని సెంట్రల్ ఎక్సైజ్ చట్టం క్రింద ప్రొవిజినల్ అసెస్‌మెంట్స్ ఫైనలైజేషన్ నుండి ఎదురయ్యే డిమాండ్లు GST చట్టం క్రింద పన్ను బకాయిలుగా రాబట్టుకొనబడును.

ప్రశ్న 50: ఫ్యాక్టరీ నుండి వేర్‌హౌజ్ ప్రదేశానికి శాంపిల్స్ క్లియర్ చేసేటప్పుడు ఏలాంటి ఆప్షన్ ఎంచుకోబడుతుంది ?

a) GST విధించబడదు కాని సరియైన ITC రివర్స్ చేయబడును.

b) GST విధించబడును కాని క్లియర్ చేసిన శాంపిల్స్‌పై చెల్లించిన GST (ITC) స్వీకరించే వేర్‌హౌజ్ ప్రదేశం వద్ద రివర్స్ చేయబడును.

జవాబు: అది ఫ్యాక్టరీ మరియు వేర్‌హౌజ్ ప్రదేశంపై ఆధారపడి ఉంటుంది. ఒకే రాష్ట్రంలో రెండూ ఉండి విడిగా నమోదైతే GST చార్జ్ చేయబడదు. ఏదేని ఇతర స్వీకర్తకు అంతిమంగా ఒక్కసారి సరఫరాచేస్తే GST చార్జ్ చేయబడదు కాని దానిపై ITC రివర్స్ చేయబడుతుంది.

డిస్‌క్లెయిమర్: పైన ఇవ్వబడిన సమాధానాలు అవగాహనకు మరియు మార్గదర్శకత్వం నిమిత్తం మాత్రమే ఇవ్వబడినవి మరియు దానికి ఎటువంటి చట్టబద్ధమైన చెల్లుబాటు ఉండదు.



కాకినాడ 33వ డివిజన్‌లో రోజా ప్రచారానికి అంతంతమాత్రంగా వచ్చిన జనం

స్మార్ట్ సిటీ బూటకం: రోజా

నాగమల్లితోట జంక్షన్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): కాకినాడను స్మార్ట్‌సిటీగా కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేస్తామని సీఎం చంద్రబాబుతో సహా టీడీపీ నాయకులు ప్రజలను మోసగించారని వైసీపీ నాయకురాలు, ఎమ్మెల్యే రోజా విమర్శించారు. ఉభయగోదావరి జిల్లాల్లో నాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి మినహా మరేమీ పురోగతి లేదన్నారు. కాకినాడ నగర పాలక సంస్థ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థుల గెలుపు కోరుతూ శనివారం ఆమె నగరంలోని పలు డివిజన్లలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ... స్మార్ట్‌సిటీల అభివృద్ధి పేరుతో టీడీపీ నాయకులు పెద్దఎత్తున అవకతవకలకు పాల్పడ్డారని రోజా ఆరోపించారు. ప్రజలకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు జగన్ సారథ్యంలో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించామని, కాకినాడ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

వైసీపీది దిగజారుడు రాజకీయం

- 'శ్రీమంతుడు' అందరివాడు: గల్లా



గుంటూరు, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): సినీనటుడు మహేష్ బాబు అందరివాడని, ఏ పార్టీకి చెందినవాడు కాదని గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్ స్పష్టం చేశారు. శనివారం గుంటూరులో మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికల్లో, కాకినాడ నగర పాలక సంస్థ ఎన్నికల్లో మహేష్‌బాబు మద్దతు తమ పార్టీకి ఉందని వైసీపీ నాయకులు ప్రచారం చేయడం దిగజారుడు రాజకీయంగా అభివర్ణించారు. టీడీపీ అభ్యర్థిగా గుంటూరులో పోటీ చేసిన సమయంలో తనకు వ్యక్తిగతంగా మాత్రమే మదతిచ్చారు తప్ప పార్టీకి కాదని వివరించారు. కృష్ణ, మహేష్ బాబు అభిమానులు ఈ విషయాన్ని గుర్తించాలని కోరారు. అభివృద్ధిని, సమర్థవంతమైన నాయకత్వాన్ని బేరీజు వేసుకొని టీడీపీకి అండగా నిలవాలని కోరారు.

ప్రచారానికి నేటితో తెర

29న కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల పోలింగ్

కాకినాడ, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల ప్రచారానికి ఆదివారం సాయంత్రం తెరపడనుంది. ఈ ఎన్నికలను కూడా టీడీపీ-బీజేపీ, వైసీపీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. 48 డివిజన్లలో 39 చోట్ల టీడీపీ, 9 చోట్ల బీజేపీ పోటీచేస్తున్నాయి. వైసీపీ మొత్తం 48 స్థానాల్లో పోటీ చేస్తోంది. మెజారిటీ వార్డుల్లో గెలుపొంది మేయర్ స్థానాన్ని కైవసం చేసుకోవాలని టీడీపీ, వైసీపీ తమ తమ ప్రధాన నేతలను ప్రచారానికి తీసుకొచ్చాయి. టీడీపీ, బీజేపీలకు చెందిన పది మంది మంత్రులు, నలభై మంది వరకు ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర నేతలు భారీగానే కాకినాడ ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. సీఎం చంద్రబాబు కూడా ప్రచారరంగంలోకి దిగారు. శనివారం ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. శనివారం రాత్రి పార్టీ ముఖ్యనాయకులతో ప్రత్యేకంగా సమావేశమై గెలుపు వ్యూహాలపై చర్చించారు. వైసీపీ అధ్యక్షుడు జగన్ ఆదివారం ప్రచారం నిర్వహించనున్నారు. ఆ పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డి పదిరోజులుగా కాకినాడలోనే మకాం వేశారు. రోజా, బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాదరావు, చెవిరెడ్డి భాస్కరరెడ్డి తదితర నేతలూ ప్రచారంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థుల తరపు ప్రచారానికి పీసీసీ చీఫ్ రఘువీరారెడ్డి ఆదివారం రానున్నారు.



బాహుబలులుగా మారండి

- అభివృద్ధి నిరోధకులకు ఓటుతో బుద్ధి చెప్పండి
- బెట్టింగ్‌లతో పిల్లల భవిష్యత్ పాడు చేస్తున్నారు
- కాపులకు త్వరలోనే న్యాయం
- కాకినాడలో చంద్రబాబు ప్రచారం

కాకినాడ, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): 'ప్రజాస్వామ్యాన్ని, శాంతి భద్రతలను పరిరక్షించాల్సింది పోలీసు వ్యవస్థ. ఆ వ్యవస్థను నిర్దేశించేది సీఎం. అలాంటి సీఎంనైన నన్నే జగన్.. ఉరితీయాలి, కాల్చి చంపాలి అంటున్నాడంటే ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటి?' అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. అభివృద్ధిని అడ్డుకునే చీడ పురుగులకు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కాకినాడ ప్రజలు బాహుబలులుగా మారి ఎన్నికల్లో టీడీపీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన సభల్లో శనివారం సీఎం పాల్గొన్నారు. 'ఈ ఎన్నికల ఫలితాల వల్ల పెద్ద మార్పు రాదు. కానీ అరాచక రాజకీయాలకు చరమగీతం పాడాలంటే వైసీపీని ఓడించాలి' అన్నారు. నేరం చేశాడని డేరాబాబాపై కోర్టు తీర్పిస్తే అక్కడ ఆయన అనుచరులు హింసాకాండకు పాల్పడి అనేకమంది ప్రాణాలు తీశారు.. జగన్, ఆయన అనుచరులు కూడా అలాంటివారేనన్నారు. 'వైసీపీకి ఓట్లేస్తే కాకినాడను పులివెందుల చేస్తామంటున్నారు. పులివెందులనే నేను కాకినాడలా మారుస్తా' అని అన్నారు. వైసీపీ నేతలు డబ్బు కోసం క్రికెట్ బెట్టింగులకు పాల్పడి పిల్లల భవిష్యత్‌ను పాడు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్ 2004, 2009లో కాపులను బీసీల్లో చేరుస్తామని హామీ ఇచ్చి మాట తప్పారని, తాను ఇచ్చిన హామీ మేరకు కమిషన్ వేశానని, త్వరలోనే కాపులకు న్యాయం చేస్తామని సీఎం ప్రకటించారు. ఇప్పటికే ఏటా వెయ్యికోట్లు కాపు కార్పొరేషన్‌కి ఇస్తున్నామన్నారు. టీడీపీ నుంచి టికెట్ దక్కక రెబల్‌గా బరిలో దిగిన వాళ్లు వెనక్కి తగ్గాలని, గెలిచి మళ్లీ పార్టీలోకి రావాలనుకుంటే కుదరదని సీఎం స్పష్టం చేశారు. సాయంత్రం 4.30 కి నాగమల్లితోట సెంటర్ సభలో ఆయన మాట్లాడుతుండగా, మసీదులో నమాజు ప్రారంభమైంది. 'ముస్లిం సోదరుల నమాజు జరుగుతోంది.. కొద్దిసేపు ఆగుదాం' అంటూ సీఎం తన ప్రసంగాన్ని రెండు నిమిషాలు ఆపారు. కాగా చంద్రబాబు కృషి వల్లే కాకినాడను కేంద్రం స్మార్ట్‌సిటీగా ఎంపిక చేసిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కంభంపాటి హరిబాబు అన్నారు. సీఎంతో కలసి ఆయన ప్రచార సభల్లో పాల్గొన్నారు.





కాకినాడలో శనివారం రాత్రి సీఎం చంద్రబాబు ఎన్నికల ప్రచారం

'ద్వారంపూడి' భూదోపిడీపై చర్యలు !

- 'ఆంధ్రజ్యోతి' కథనంపై స్పందించిన సీఎం

వైఎస్ సీఎంగా ఉన్నపుడు వైసీపీ నేత ద్వారంపూడి కుటుంబం రూ.50 కోట్ల విలువైన భూమిని కొట్టేసిన వైనంపై చర్యలు తీసుకుంటామని సీఎం స్పష్టం చేశారు. గృహనిర్మాణ పథకం కోసం కారుచౌక భూమిని ప్రభుత్వానికి ఇచ్చి ప్రతిఫలంగా ఖరీదైన భూమిని ద్వారంపూడి కుటుంబం కాజేసిన వైనాన్ని ఇటీవల 'ఆంధ్రజ్యోతి' వెలుగులోకి తీసుకొచ్చిన విషయం విదితమే. దీనిపై శనివారం నాటి ప్రచారంలో సీఎం స్పందించారు.

44 గంటల్లో వైసీపీ క్లోజ్

- మంత్రి ఆదినారాయణరెడ్డి

ప్రొద్దుటూరు, ఆగస్టు 26: నంద్యాలలో ఓటమి భయంతోనే వైసీపీ దాడులకు పాల్పడుతోందని మంత్రి ఆదినారాయణరెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో మరో 44 గంటల్లో వైసీపీ క్లోజ్ కాబోతోందన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఏహెచ్‌పీ పక్కాగృహాల భూమిపూజ సందర్భంగా కడప జిల్లా ప్రొద్దుటూరులోని ఎన్టీఆర్ నగర్‌లో 35.15 ఎకరాల విస్తీర్ణంలో 2,150 గృహాలకు భూమి పూజ చేసేందుకు ఏర్పాట్లు చేశారు. కానీ వర్షం కారణంగా మున్సిపల్ కార్యాలయంలో శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. 44 గంటల్లో నంద్యాల ఎన్నికల ఫలితాలు రానున్నాయని, టీడీపీ భారీ మెజార్టీతో గెలుస్తుందని అన్నారు. అక్కడ ఓడిపోవడంతో వైసీపీ పని పూర్తయినట్లేనని, భవిష్యత్తులో ప్రతిపక్ష హోదా కూడా లేకుండా లాక్కుంటామని అన్నారు. కాగా, 'రోజా వచ్చిందంటే మా గెలుపు ఖాయమైనట్టే. మొన్న నంద్యాల వెళ్లింది. అక్కడా గెలుస్తున్నాం. ఇప్పుడు కాకినాడలో కాలుపెట్టింది. ఇక్కడా గెలుస్తాం' అని టీడీపీ ఎమ్మెల్యే అనిత వ్యాఖ్యానించారు. కాకినాడ అభివృద్ధికే డబ్బు వెదజల్లామని.. చేసిన అభివృద్ధికి కృతజ్ఞత తీర్చుకునేందుకు ఓటర్లు సిద్ధంగా ఉన్నారని శనివారం కాకినాడలో చెప్పారు.

నంద్యాలలో టీడీపీదే గెలుపు: సునీత

తిరుమల: నంద్యాలలో టీడీపీకి భారీ మెజారిటీ వస్తుందని మంత్రి పరిటాల సునీత పేర్కొన్నారు. శుక్రవారం ఆమె తిరుమల స్వామివారిని దర్శించుకున్నారు. మీడియాతో మాట్లాడుతూ తన కుమారుడు శ్రీరామ్ వివాహం అక్టోబరు 1న జరగనుందని, ఆహ్వాన పత్రికను స్వామివారి పాదాల చెంత ఉంచి ఆశీర్వాదం పొందామని చెప్పారు.

లోకం తీరు



ఉష్ణోగ్రతలు

కేంద్రం	కనిష్ఠం	గరిష్ఠం
హైదరాబాద్	21.1	29.5
కర్నూలు	24.0	32.1
గుంటూరు	25.0	32.0
విజయవాడ	25.2	32.6
చిత్తూరు	26.0	35.5
విశాఖపట్నం	27.0	32.0



మరో 'విమోచనం' తప్పదు

ప్రజా తీర్పును గౌరవించకుంటే 1971 నాటి 'విమోచన' యుద్ధాన్ని మళ్లీ చవిచూడక తప్పదు. నా అనర్హతపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ప్రజలు ఆమోదించడం లేదు. ఉమ్మడి దర్యాప్తు సంస్థ సభ్యులుగా ఐఎస్ఐ, మిలటరీ ఇంటెలిజెన్స్ ప్రతినిధులు ఉండటం ఇదే తొలిసారి. 70 ఏళ్ల దేశ చరిత్రలో 18 మంది ప్రధానులను పూర్తి కాలం పనిచేయకుండానే ఇంటికి సాగనంపారు.

- పాక్ పదవీచ్యుత ప్రధాని నవాజ్ షరీఫ్

విజయవాడలో

నేటి పెట్రో ధరలు (లీ.)

పెట్రోల్	డీజిల్
పాత ధర రూ.74.59	పాత ధర 63.70
కొత్త ధర రూ.74.63	కొత్త ధర 63.72
పెరుగుదల 4 పైసలు	పెరుగుదల 2 పైసలు





బెజవాడ పురవీధుల్లో పూలుచల్లి వెంకయ్యకు స్వాగతం పలుకుతున్న జనం
గౌరవ వందనం స్వీకరిస్తున్న ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు(పై ఫొటో)

జయహో వెంకయ్య!

ఉపరాష్ట్రపతికి ఘనస్వాగతం

అమరావతి, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యాక తొలిసారి సొంతగడ్డపై అడుగుపెట్టిన ఉషాపతి వెంకయ్యనాయుడికి ఘన స్వాగతం లభించింది. పౌర సన్మానానికి విచ్చేసిన ప్రజా నాయకుడికి పూల జల్లులు, డప్పులు, తప్పెట గుళ్లు, కోలాట నృత్యాలు... భేతాళ నృత్యాలతో సంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు. అన్నిటికీ మించి సుమారు లక్ష మంది ప్రజలు, విద్యార్థులు, కార్మికులు... లక్ష జాతీయ జెండాలతో రాష్ట్ర చరిత్రలో మరెవ్వరికీ దక్కని రీతిలో 'జయహో వెంకయ్య' అంటూ నినదించారు. గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రకాశం బ్యారేజీ వరకూ సుమారు 26 కిలోమీటర్ల మేర ప్రభుత్వం స్వాగత ఏర్పాట్లు చేసింది. ఉదయం తొమ్మిది గంటలకు ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయంలో దిగిన ఆయనకు గవర్నర్ నరసింహన్ పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం సీఎం చంద్రబాబు, సీఎస్ దినేశ్‌కుమార్, డీజీపీ సాంబశివరావు, కేంద్ర మంత్రులు అశోక్ గజపతిరాజు, సుజనా చౌదరి, రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు పుష్పగుచ్ఛాలు అందించారు. పోలీసు గౌరవ వందనం అందుకున్నాక.. పూలతో అలంకరించిన ప్రత్యేక వాహనంలో విమానాశ్రయం నుంచి ఆయన బయటకు వచ్చారు. వాహనంపై ఆయన ముందు నిలబడగా.. ఆయన వెనుక గవర్నర్ నరసింహన్, సీఎం చంద్రబాబు నిల్చున్నారు. స్వాగత ర్యాలీ సుమారు రెండు గంటల పాటు సాగింది. ప్రజల అభిమానం చూసి ఆనందించిన వెంకయ్య ఆద్యంతం చిరునవ్వుతో అభివాదం చేస్తూ ముందుకు సాగారు.



ఈ నేలను మరవను

రాజకీయాలు చేయను.. అభివృద్ధి చేస్తా!.. అసమానతలు తొలగితేనే సురాజ్యం

• అదే పంచ్.. మరింత హుందాగా

అనర్గళ ప్రసంగం.. ఆకట్టుకునే ప్రాసలు. అక్షరాల నీరసం వదిలించి.. ప్రజల్లో ఉత్సాహం రేకెత్తించే మాటలు వెంకయ్యనాయుడి సొంతం. చెప్పాల్సిన విషయాన్ని సూటిగా, సుతిమెత్తగా, మాటల మంత్రం జతచేసి చెప్పడం ఆయన నైజం. ఉపరాష్ట్రపతి అయ్యాక కూడా ఆయన మాటల మూటలు అలాగే ఉన్నాయి. 'నాకు వారసత్వం లేదు. జవసత్వమే!'.. ఉపరాష్ట్రపతి అవుతున్నారటగా అని కొందరు ఎంపీలు అడిగేవారు.. నేను మాత్రం ఏ పతినీ కాను..నేనెప్పటికీ ఉషాపతినే అని చెప్పాను'.. 'బీడీవో, వీడీవో, డీపీవో, యాక్టర్, డాక్టర్, ట్రాక్టర్.. ఏదైనా, ఎవరైనా రోడ్డు ఉంటేనే గ్రామానికి రాగలరని ఎంపీలకు చెప్పా'.. 'జనం..జనం..జనం..కలుస్తూ పోతుంటే మనమే జనం. అదే నాకు రాగి మాల్ట్. అదే నాకు ఎనర్జీ టానిక్.. మంచిని పెంచుకోవాలి..పెంచుకుని పంచుకోవాలి'.. 'ఉపరాష్ట్రపతి అయ్యారు.. ఇక మీ డ్రెస్ కోడ్ మార్చేస్తారా? అని తెలుగు ఎంపీలు అడిగారు.. డ్రస్ మార్చను...అడ్రస్ మారుతుందంతేనని చెప్పా'.. 'ఆంగ్లం వద్దు.. తెలుగే ముద్దు.. మమ్మీ, డాడీ, బీడీ, జాడీలు వద్దు.. అమ్మా, నాన్నలే ముద్దు'.. '70 ఏళ్లు వచ్చాక రాజకీయాల నుంచి రిటైరవ్వాలనుకున్నా.. దానికి రెండేళ్లముందే ఉపరాష్ట్రపతి పదవి వచ్చింది.. అయామ్ రిటైర్డ్.. బట్ నాట్ టైర్డ్' అంటూ ప్రాసలు, చమక్కులతో ఆయన ప్రసంగం సాగింది.

• ఇక ఆ కోరిక తీరదు..

జీవితంలో ఊహించినవీ వచ్చాయి. ఊహించనివీ లభించాయి. సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చి ఉపరాష్ట్రపతినయ్యా. నాకేమీ వారసత్వం లేదు. జవసత్వం, ప్రజల అభిమానంతోనే ఈ స్థాయికి వచ్చా. జనం..జనం..జనం.. జనమే మనం. ఎప్పుడూ జనంలోనే. అదే నాకు రాగి మాల్ట్. అదే నాకు ఉత్సాహం. నాకొక్కటే కోరిక. అది ప్రధాని మోదీకి కూడా చెప్పా. 2019లో మన ప్రభుత్వం రెండోసారి గెలిచాక.. ఇక మంత్రివర్గంలో చేరను.. రాజకీయాల నుంచి వైదొలగి సొంతూరు వెళ్లిపోతా.. సామాన్యంగా జీవిస్తూ ప్రజలకు సేవ చేస్తా.. అదే నా కోరికని చెప్పా. నా భార్యకు కూడా చెప్పా. ఆమెనూ సిద్ధం చేయాలిగా! 2019 ఎన్నికలయ్యాక.. 2020 జనవరిలో వచ్చే సంక్రాంతిని ఊర్లో జరుపుకోవాలి. ఇక అక్కడే మకాం. అన్నీ సర్దేయమన్నా.. కానీ ఇప్పుడు రాజ్యాంగబద్ధ పదవి వచ్చింది. ఇక నా కోరిక తీరదు.



వెంకయ్యనాయుడికి రాష్ట్ర ప్రభుత్వం తరపున సన్మానపత్రం అందజేస్తున్న గవర్నర్ నరసింహన్, సీఎం చంద్రబాబు, స్పీకర్ కోడెల తదితరులు

అమరావతి, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగపరంగా ఉన్నత పదవిలో ఉన్నా తెలుగు నేలను, తెలుగు ప్రజలను ఎప్పటికీ మరచిపోనని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. అవసరమైనప్పుడు సలహా, సంప్రదింపులకు అందుబాటులో ఉంటానన్నారు. రాజకీయాలు చేయనని, అభివృద్ధి మాత్రం చేస్తానని ఉద్ఘాటించారు. తెలుగును పాలనా భాషగా చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. తాను ఏ పదవి చేపట్టినా బాగానే చేశానన్న సంతృప్తి ఉందని.. ఉపరాష్ట్రపతి పదవి గౌరవం కూడా పెంచేందుకు ప్రయత్నం చేస్తానన్నారు. ఉపరాష్ట్రపతికి రాష్ట్రప్రభుత్వం శనివారం అమరావతిలోని సచివాలయ ప్రాంగణంలో పౌరసన్మానం చేసింది. ఉదయం గన్నవరం విమానాశ్రయంలో దిగిన ఆయనను.. అక్కడి నుంచి విజయవాడ కనకదుర్గ వారధి వరకు 26 కిలోమీటర్ల మేర ఊరేగింపుగా తీసుకెళ్లారు. రోడ్డుకు ఇరువైపులా జాతీయ జెండాలు చేబూని వేల మంది ప్రజలు, విద్యార్థులు అపూర్వరీతిలో స్వాగతం పలికారు. వారధి నుంచి సచివాలయ ప్రాంగణానికి చేరుకున్న ఆయనకు పోలీసులు గౌరవవందనం సమర్పించారు. గవర్నర్ నరసింహన్, ముఖ్యమంత్రి చంద్రబాబు, శాసనసభాపతి కోడెల శివప్రసాదరావు, శాసనమండలి ఉపాధ్యక్షుడు రెడ్డి సుబ్రమణ్యం ఆయన వెంట ఉన్నారు. వెంకయ్యను ఘనంగా సన్మానించి సన్మానపత్రం అందజేశారు. సీఎం శాలువా కప్పి శ్రీవేంకటేశ్వరస్వామి ప్రతిమను బహూకరించారు. అనంతరం పౌర సన్మాన వేదిక నుంచి వెంకయ్య ప్రసంగించారు. ప్రసంగం ఆయన మాటల్లోనే.. ఇంత పెద్దఎత్తున స్వాగతం పలికిన మీ అందరినీ చూస్తుంటే ఒకపక్క సంతోషం. ఇంకోపక్క విచారం. విచారం ఎందుకంటే ముమ్ముందు ఇలా తరచూ ప్రజలను కలిసే అవకాశం ఉండదు. మనసువిప్పి మాట్లాడడమూ కుదరదు. ఉపరాష్ట్రపతి పదవి ప్రోటోకాల్, నిబంధనలు, నియమాల బంధనాల్లో ఉంటుంది. అయినా సంతోషంగానే ఉంది. రాజ్యాంగ ఉన్నత పదవిని అలంకరించిన నాకు గన్నవరం విమానాశ్రయం నుంచి అమరావతి సచివాలయం వరకు అపూర్వస్వాగత సత్కారాలు ఏర్పాటుచేశారు. ఎన్నో ఉద్యమాలు చూశాను. రాజకీయ ఉద్యమాలు చేశాను. కానీ ప్రజలు, విద్యార్థులు, ప్రముఖులు, మేధావులు నాకు పలికిన ఈ స్వాగతాన్ని జీవితకాలంలో మరవలేను. ఈ తెలుగు గడ్డపై పుట్టి, పోరాడి, అనేక పోరాటాల్లో పాల్గొని.. క్రమక్రమంగా హస్తిన చేరాను. నాడు జై ఆంధ్రా ఉద్యమంలో ఇదే విజయవాడలో చేసిన ఉద్యమం కేంద్రాన్ని కదిలించింది. 1972లోనే ఆంధ్రప్రదేశ్ రెండుగా అయ్యుంటే ఆంధ్ర ఇప్పుడు ఎక్కడో ఉండేది. తెలంగాణ కూడా అభివృద్ధి చెందేది. కానీ అది చరిత్ర. గుర్తుచేసుకుని ఉపయోగం లేదు. ఈ సన్మానం నా బాధ్యతను గుర్తుచేస్తోంది. చిన్న వయసు నుంచే శరీరాన్ని వంచాను. ఏ పదవిలో ఉన్నా, ప్రతి పనిని సొంత పనిగా భావించి చేశాను. అదే క్రమంగా అలవాటైపోయింది. ఇప్పుడిచ్చిన ఉపరాష్ట్రపతి పదవికి కూడా గౌరవం తీసుకొచ్చే ప్రయత్నం చేస్తా. రాజ్యసభను వాస్తవంగా పెద్దల సభగా, ఆలోచన చేసే సభగా చేస్తా. ప్రజాస్వామ్యంలో చట్టసభలకు ఔన్నత్యం ఉంది. అవి ఘర్షణలకు వేదిక కాకూడదు. అభివృద్ధికి ఆటంకం కారాదు. ప్రస్తుతం చట్టసభల తీరుతో ప్రజలు అసంతృప్తిగా ఉన్నారు. ఇదే అసంతృప్తి కొనసాగితే ప్రజాస్వామ్యం విఫలమయ్యే ప్రమాదం ఉంది. బుల్లెట్ కన్నా బ్యాలెట్ శక్తిమంతమైంది. పార్లమెంటులో సత్సంప్రదాయాలు నెలకొల్పేలా చర్చలు జరగాలి. రాజకీయ పార్టీలు శత్రువులు కాదు. ప్రత్యర్థులు మాత్రమే. మహాత్మాగాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్, సుభాష్‌చంద్రబోస్‌లాంటి పలువురి పోరాటంతో స్వాతంత్ర్యం సాధించాం. స్వరాజ్యం సురాజ్యంగా మారాలంటే చట్టసభలు పద్ధతిగా పనిచేయాలి. మంచిని పెంచుకుని, పంచుకుని ముందుకు సాగాలి.

కింద ఉన్నవాడిని పైకి తీసుకెళ్లడమే సమానత్వం

స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లయింది. దేశం అభివృద్ధి చెందలేదా అంటే చెందింది. కానీ ఆకలి, అవిద్య, అవినీతి, అసమానతలు ఇంకా ఉన్నాయి. దేశంలో 25% కుటుంబాలు పేదరికంలో ఉన్నాయి. అవినీతి పెరిగింది. ప్రధాని, ముఖ్యమంత్రి, మంత్రి నిజాయితీగా ఉంటే చాలదు. చేయి తడపాల్సిన అవసరం లేకుండా పనులైతేనే అభివృద్ధి. ఆఖరి వరుసలో కూర్చున్న వ్యక్తి ఆకలి కూడా తీరాలి. నా దేశంలో ఆఖరి కుక్క కూడా ఆకలి లేకుండా సంతోషంగా తోక ఊపుతుంటే చూడాలని ఉందని వివేకానందుడు చెప్పాడు. సమానత్వం అంటే పైనున్నవాడిని కిందకు లాగేయడం కాదు. కిందనున్నవాడిని పైకి తీసుకెళ్లడం. స్వరాజ్యం సురాజ్యం అవ్వాలంటే ఆర్థిక అసమానతలు, ఇతర రుగ్మతలు తొలగిపోవాలి. ఇది మనకో సవాల్!

అమరావతి అసలుందా..

నేడు కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్ర రాజధాని అమరావతిని స్మార్ట్‌సిటీగా ఖరారు చేసే సమయంలో.. అసలా నగరం ఉందా అని అధికారులు నాతో అన్నారు. ఏం.. మీకు అనుమానమా అని అడిగాను. ఏ రాజధానీ నిర్మించకుండా రాత్రికి రాత్రే రాదు.. దాని నిర్మాణానికి అద్భుత ప్రణాళిక ఉందని చెప్పి ఖరారు చేయించాను. ఇద్దరు సీఎంలూ తరచూ మాట్లాడుకోవాలి.. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు తరచూ మాట్లాడుకోవాలి. అన్నదమ్ములన్నాక గొడవలుండవా? కానీ వీలైనంత తరచుగా మాట్లాడుకోవాలి. పోట్లాడుకోవద్దు. ఇచ్చిపుచ్చుకోవడంలో, అభివృద్ధిలో తెలుగు రాష్ట్రాలు ఆదర్శమన్న గౌరవం సంపాదించుకోవాలి. తెలంగాణ సీఎం కేసీఆర్‌కు ఇదే చెప్పా. ఇప్పుడు చంద్రబాబుకూ వేదిక పైనుంచే చెబుతున్నాను.

• ఆ రెండు పనులూ సంతోషమిచ్చాయి..

నా జీవితంలో రెండు పనులు సంతోషాన్నిచ్చాయి. వాజపేయి హయాంలో గ్రామీణాభివృద్ధి మంత్రిగా.. మోదీ హయాంలో ఇటీవలి వరకు పట్టణాభివృద్ధి మంత్రిగా పనిచేశా. అన్ని గ్రామాలకు రోడ్లు వేయాలన్నది నా సంకల్పం. ఇదే విషయాన్ని నాటి ఎంపీలకు చెప్పా. జాతీయ రహదారులకైతే టోల్ వసూలుచేస్తారని, గ్రామాల రోడ్లకు నిధులు ఎక్కడినుంచి వస్తాయని కొందరు ఎంపీలు వాదించారు. కానీ గ్రామాలకు రోడ్లు వేయాలన్న నా తపన చూసిన వాజపేయి.. వారికి అర్థమయ్యేటట్లు చెప్పాలన్నారు. అప్పుడు.. గ్రామాలకు రోడ్లు వేస్తేనే.. బీడీవో, డీపీవో, యాక్టర్, డాక్టర్, ట్రాక్టర్ అన్నీ వస్తాయని చెప్పా. అందరికీ అర్థమైంది. ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన ప్రారంభమైంది. ప్రతి ఒక్కరికీ కూడు, గూడు, గుడ్డ కావాలి. నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు.. ఎమ్మెల్యేలకు ఇళ్లిస్తామంటే తీసుకోలేదు. ఎమ్మెల్యేలకు ఇల్లేంటని దానికి వ్యతిరేకంగా వాదించాను. ఎంపీగా ఉన్నప్పుడూ అదే పద్ధతి పాటించాను. ప్రతి సామాన్యుడికీ సొంతింటి కల ఉంటుంది. పల్లెలకు వీపు చూపి పట్టణాలకు వచ్చేస్తున్నారు. ఇళ్లు కొనే స్తోమత లేక రోడ్ల పక్క, గట్లపైనా ఆక్రమణలు. అందుకే 26 లక్షల ఇళ్లు మంజూరు చేశాను. అందులో ఒక్క ఆంధ్రప్రదేశ్‌కే 5.35లక్షల ఇళ్లిచ్చా.

రాజకీయాల్లో ధనం కాదు.. గుణం కావాలి

తెనాలి, ఆగస్టు 26: నేటి రాజకీయానికి అర్థం మారాలని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అభిప్రాయపడ్డారు. గుంటూరు జిల్లా తెనాలిలో శనివారం జరిగిన స్వాతంత్ర్య సమరయోధుడు, రాజకీయవేత్త స్వర్గీయ ఆలపాటి వెంకట్రామయ్య శతజయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఆయన విగ్రహాన్ని, జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజకీయాల్లో కులం, మతం, ధనం ప్రభావం చూపుతున్నాయన్నారు. వాటికంటే గుణం నేటి రాజకీయాలకు అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభాపతి కోడెల శివప్రసాదరావు, మంత్రులు ఆనందబాబు, కామినేని శ్రీనివాస్, మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి, గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్, తెనాలి ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్, మాజీ ఎమ్మెల్యే గోగినేని ఉమ పాల్గొన్నారు.

ఆ సమయంలో 3 రోజులు ఆలోచించా..

రాష్ట్ర విభజన సమయంలో నా మనసులో ఒక అనుమానం ఉండేది. నేను ఏపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నానా? అని మూడురోజులు ఆలోచించా. ఒక జాతీయ పార్టీకి అధ్యక్షుడిగా పనిచేసిన నాకు అన్ని ప్రాంతాలకు సమన్యాయం జరిగేలా చూడాల్సిన బాధ్యత ఉందనిపించింది. అందుకే రాజ్యసభలో వాదించి తగిన న్యాయం చేశా. తర్వాత కూడా వీలైన ప్రతి సందర్భంలో, ప్రతి మంత్రి నుంచీ రాష్ట్రానికి అవసరమైనవి తెచ్చేందుకు కృషిచేశా. ఐఐఎం, ఐఐటీ, ఎయిమ్స్, డిఫెన్స్ అకాడమీలు.. ప్రతిష్ఠాత్మక సంస్థలన్నీ వచ్చాయి. ఇదంతా రాష్ట్రానికి న్యాయంగా రావలసిందే. రాష్ట్రానికి చేసిన సాయంపై కొన్ని విమర్శలూ వచ్చాయి. ఏపీకి సంబంధించిన అంశాల్లో నాయుడు వేగంగా నిర్ణయాలు తీసుకునేలా చేస్తున్నారని ఒక్కోసారి కేంద్ర కేబినెట్ భేటీ వెలుపల తోటి మంత్రులు అనేవారు. ఒకసారి ప్రధాని మోదీ కూడా.. ఏపీకి ఇబ్బంది వస్తే వెంకయ్య ఉన్నారు. గుజరాత్‌కు వస్తే ఎవరున్నారని అన్నారు. రాష్ట్ర విభజనపై చింతించి, ఎవరినీ నిందించి ఉపయోగం లేదు. రాష్ట్రానికి 1000 కిలోమీటర్ల సుదీర్ఘ సముద్ర తీరం ఉంది. నదులున్నాయి. ఇటీవల గోదావరి-కృష్ణా నదులను చంద్రబాబు అనుసంధానం చేశారు. ఇప్పుడు వస్తూ చూశా. కృష్ణాలో గోదావరి నీరు చేరడంతో రంగు మారింది. నీరే ప్రాణం. చరిత్ర చూస్తే నీరున్నచోటే అభివృద్ధి, తెలివితేటలు ఉన్నాయి. తెలుగువాడికి తెలివికి లోటు లేదు. కేంద్రం-రాష్ట్రం కలిసి పనిచేస్తే అభివృద్ధి చేసుకోవచ్చు.



ఇప్పుడలా కుదరదేమో!

• ఢిల్లీలో ఏ పనికైనా వెంకయ్య సాయం ఉండేది: సీఎం

అమరావతి, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): తెలుగువాడైన వెంకయ్యనాయుడు ఉపరాష్ట్రపతిగా ఎన్నికవడం అరుదైన గౌరవమని సీఎం చంద్రబాబు అన్నారు. శనివారమిక్కడ వెంకయ్యనాయుడికి పౌరసన్మాన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. 'దేశంలో అత్యున్నత పదవులు రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి. అందులో ఒకదానిలో తెలుగు వ్యక్తిగా వెంకయ్య ఉండడం గర్వకారణం. అయితే ఒకవైపు బాధ కూడా ఉంది. ఢిల్లీలో ఏపీకి సంబంధించి ఏ పని ఉన్నా.. ఆయన సాయం ఉండేది. ఇప్పుడు ఉపరాష్ట్రపతి కావడంతో న్యాయం జరగదేమో! కొందరు బహిరంగంగానే ఈ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రాభివృద్ధి, రాష్ట్ర పరిస్థితులు అన్నీ తెలిసిన వ్యక్తి వెంకయ్య. భవిష్యత్‌లోనూ ఆయన ఆశీస్సులు రాష్ట్రానికి ఉండాలని కోరుకుంటున్నాను' అని తెలిపారు. వెంకయ్య సుదీర్ఘ రాజకీయ జీవితానికి పెట్టుబడి విశ్వసనీయతేనన్నారు. ఏ పదవిని అలంకరిస్తే ఆ పదవికి వెంకయ్య వన్నె తెచ్చారని కితాబిచ్చారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నామినేషన్ వేయడానికి ఒకరోజు ముందు రాష్ట్రానికి 2.25లక్షల ఇళ్లు మంజూరు చేస్తూ వెంకయ్య సంతకం చేశారని.. దేశం మొత్తం 26 లక్షల ఇళ్లు ఇస్తే.. అందులో గత ఏడాది, ఈ సంవత్సరం కలిపి 5.35 లక్షలు ఒక్క ఏపీకే ఇవ్వడం వెంకయ్య వల్లే సాధ్యమైందని వివరించారు. ఈ ఏడాది మంజూరైన 2.25 లక్షల ఇళ్ల నిర్మాణానికి వెంకయ్య చేతులమీదుగా సన్మాన వేదికపై నుంచే శంకుస్థాపన చేయించారు. వేదిక ముందు ఏర్పాటు చేసిన మోడల్ గృహాలను ఉపరాష్ట్రపతి పరిశీలించారు కూడా. ఈ ఇళ్ల నిర్మాణానికి రూ.33వేల కోట్లు ఖర్చు చేస్తామని సీఎం తెలిపారు. దిల్లీకి రాజైనా.. తల్లికి కొడుకేనన్నది వెంకయ్యకు జరిగిన సన్మానం చూస్తే అర్థమైందని గవర్నర్ నరసింహన్ ఈ సందర్భంగా అన్నారు. పదుల కిలోమీటర్లు నిలబడి స్వాగతం చెప్పడం తానెక్కడా చూడలేదన్నారు. 1978లో వెంకయ్యతో పాటే తాను కూడా శాసనసభలో అడుగుపెట్టానని, అప్పటినుంచే ఆయనతో తనకు పరిచయమని కేంద్ర మంత్రి అశోక్‌గజపతిరాజు గుర్తుచేసుకున్నారు. వెంకయ్య నైతిక విలువలను పాటించే వ్యక్తి అని కేంద్ర మంత్రి సుజనా చౌదరి కితాబిచ్చారు. ఆయన ఉపరాష్ట్రపతి అయ్యాక ఒకసారి అల్పాహారానికి వెళ్లానన్నారు. 'ఉపరాష్ట్రపతి సొంతగా పిలుచుకునే అతిథులకు ఆయనే బిల్లుకట్టాలన్న నిబంధనలున్నట్లు వెంకయ్య చెప్పారు. దానికి అనుగుణంగా తనకోసం వచ్చే అతిథుల కోసం సొంత ఖర్చుతో ప్రత్యేక కిచెన్ ఏర్పాటుచేసుకున్నారు. రాష్ట్ర విభజన సమయంలో ఎంతవరకు వెళ్లాలి? ఎంతవరకు పోరాడాలి? అన్న విషయాలపై ఎప్పటికప్పుడు సూచనలు ఇచ్చేవారు. ఏపీకి తక్కువ సమయంలో ఎక్కువ సాయం రావడానికి కేంద్రమంత్రిగా ఆయన ఉండడమే కారణం' అని తెలిపారు.



ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఉపరాష్ట్రపతి, సీఎం



వెంకయ్యకు జ్ఞాపికను అందజేస్తున్న సీఎం చంద్రబాబు

రామ్ రహీమ్ దోషే!

సీబీఐ కోర్టు సంచలన తీర్పు.. రేపు శిక్ష ఖరారు చేయనున్న కోర్టు

- 7 ఏళ్ల నుంచి గరిష్ఠంగా..జీవిత ఖైదు పడే అవకాశం
- ఇద్దరు భక్తురాళ్లపై డేరా బాబా అత్యాచారం
- 2002లో గుర్తు తెలియని మహిళ లేఖ

పంచకుల (హరియాణా), ఆగస్టు 26: స్వయం ప్రకటిత దేవుడు.. డేరా బాబా.. గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్‌ను అత్యాచారం కేసులో దోషిగా కోర్టు నిర్ధారించింది. 2002 నాటి రేప్ కేసులో 50 ఏళ్ల డేరా బాబా దోషి అని పంచకుల సీబీఐ ప్రత్యేక కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఈమేరకు ప్రత్యేక కోర్టు జడ్జి జగదీప్ సింగ్ శుక్రవారం తీర్పు చెప్పారు. అత్యాచారం, నేర పూరిత బెదిరింపులకు పాల్పడినందుకు ఐపీసీ సెక్షన్లు 376, 506 కింద బాబాను దోషిగా నిర్ధారిస్తున్నట్లు జడ్జి పేర్కొన్నారు. బాబాకు విధించే శిక్షను ఈనెల 28న సీబీఐ ప్రత్యేక కోర్టు ఖరారు చేయనుంది. ఆయనకు కనీసం 7 ఏళ్ల నుంచి గరిష్ఠంగా జీవిత ఖైదు పడే అవకాశం ఉందని సీబీఐ న్యాయవాది హెచ్‌పీ ఎస్ వర్మ తెలిపారు. తీర్పు వెలువడే సమయంలో డేరా బాబా ప్రశాంతంగా ఉన్నారు. ఆ సమయంలో బాబా కూతురు కూడా కోర్టు ప్రాంగణంలోనే ఉన్నారు. జైలుకు తరలించే సమయంలో మాత్రం బాబా కన్నీటిపర్యంతమయ్యారు.

హరియాణాలోని సిర్సాలో ఉన్న డేరా సచ్చా సౌదా ప్రధాన కేంద్రంలో డేరా బాబా పలువురు అమాయక మహిళలపై అత్యాచారాలకు పాల్పడుతున్నారంటూ 2002లో ఓ గుర్తు తెలియని మహిళ అప్పటి ప్రధాని వాజ్‌పేయి, పంజాబ్, హరియాణా హైకోర్టు చీఫ్ జస్టిస్‌కు లేఖలు రాశారు. దీనిపై స్పందించిన ప్రధాన న్యాయమూర్తి సిర్సా జిల్లా సెషన్స్ కోర్టు జడ్జిని లేఖలోని ఆరోపణలపై విచారణ జరపాలని ఆదేశించారు. ఆయన విచారణలో లేఖలోని ఆరోపణలు వాస్తవమని తేలడంతో కేసును సీబీఐకి అప్పగిస్తూ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. డేరా బాబా తమపై అత్యాచారం జరిపాడంటూ ఇద్దరు బాధితురాళ్లు సీబీఐకి ఫిర్యాదు చేయడంతో చీఫ్ జస్టిస్‌కు లేఖ అందిన 8 నెలలకు డేరా బాబాపై సీబీఐ అత్యాచారం కేసు నమోదు చేసింది. ప్రత్యేక సీబీఐ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసింది. ఇందులో 1999 నుంచి 2001 వరకు ఇద్దరు సాధ్వీల(డేరా బాబా మహిళా భక్తులు)పై డేరా బాబా అత్యాచారానికి పాల్పడ్డారని పేర్కొంది. 2008లో ప్రత్యేక సీబీఐ కోర్టు విచారణ ప్రారంభించింది. ఈ ఏడాది జూలైలో ఈ కేసులో రోజువారీ విచారణ జరగాలని కోర్టు ఆదేశించింది. ఆగస్టు 17న విచారణ ముగించి తీర్పును రిజర్వ్ చేసింది. శుక్రవారం తీర్పు వెలువరించింది. తీర్పు సమయంలో డేరా బాబా స్వయంగా కోర్టుకు హాజరుకావాలని కోర్టు ఆదేశించింది.



కోర్టు తీర్పు తర్వాత హెలికాప్టర్‌లో బాబాను తరలిస్తున్న దృశ్యం

200 కార్లతో కోర్టుకు.. హెలికాప్టర్‌లో జైలుకు!



పంచకుల(హరియాణా), ఆగస్టు 26: భారీగా కార్ల కాన్వాయ్.. ఓవైపు జెడ్ ప్లస్ భద్రత.. మరో వైపు ప్రైవేటు సైన్యం.. ఇదీ శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో సీబీఐ ప్రత్యేక కోర్టుకు చేరుకున్న డేరా బాబా వైభోగం. సిర్సాలోని డేరా సచ్చా సౌధా ప్రధాన కేంద్రం నుంచి శుక్రవారం ఉదయం 9 గంటలకు డేరా బాబా 260 కిలో మీటర్ల దూరంలోని పంచకుల సీబీఐ కోర్టుకు బయలుదేరారు. దారి పొడవునా ఆయన అభిమానులు కాన్వాయ్‌ను అడ్డుకుంటూ నినాదాలు చేశారు. మధ్యాహ్నం 2గంటలకు ఆయన కోర్టు ప్రాంగణానికి చేరుకున్నారు. అప్పటికే డేరా బాబా అనుచరులు వేలాదిగా కోర్టు వద్దకు చేరుకున్నారు.

తీర్పు వెలువడిన తర్వాత పోలీసులు బాబాను పంచకులలోని ఆర్మీ అతిథిగృహానికి తరలించారు. అక్కడి నుంచి ఆర్మీ హెలికాప్టర్ ద్వారా రోహతక్ జైలుకు తరలించారు. ఆయన వెంట ఆయన కూతురు హనీప్రీత్ కూడా రోహతక్ వెళ్లారు. రోహతక్‌లో పోలీసు అతిథిగృహంలో బాబాను ఉంచారు. అక్కడ ఆయనకు 5 స్టార్ సౌకర్యాలు కల్పించారు. దీనిపై మీడియాలో వార్తలు వెల్లువెత్తడంతో రాత్రి 9.30 గంటలకు ఆయన్ను రోహతక్ జిల్లా జైలుకు తరలించారు.

రెండు బ్రెడ్డు ముక్కలు.. టీ

జైలులోనూ ఆయనకు సకల సౌకర్యాలు కల్పించారు. అధికారులు ఆయనకు మినరల్ వాటర్ బాటిళ్లను సరఫరా చేశారు. పడుకొనేందుకు పరుపు ఏర్పాటు చేశారు. అయితే వీటిని జైలు అధికారులు ఖండించారు. బాబాను సాధారణ ఖైదీలానే చూస్తున్నామని హరియాణా జైళ్ల డీజీపీ కేపీ సింగ్ వివరణ ఇచ్చారు. డేరా బాబా శనివారం ఉదయం జైలులో యోగాతో తన దినచర్యను ప్రారంభించారని, యోగా అనంతరం రెండు బ్రెడ్డు ముక్కలు తిని, టీ సేవించారని జైలు అధికారులు తెలిపారు. శుక్రవారం రాత్రి అంతా ఆయన మెలకువగానే ఉన్నారని, తన గదిలో అటుఇటు తిరుగుతూ గడిపారని చెప్పారు.

కేసు పరిణామ క్రమం

ఏప్రిల్, 2002: సిర్సాలోని డేరా ఆశ్రమంలో సాధ్వీలపై గుర్మీత్ బాబా అత్యాచారానికి పాల్పడుతున్నాడంటూ ప్రధానికి, పంజాబ్, హర్యానా హైకోర్టు చీఫ్ జస్టిస్‌కు ఓ అజ్ఞాత బాధితురాలి లేఖ

మే,2002: ఆ లేఖను సుమోటోగా తీసుకుని నివేదిక ఇవ్వాలంటూ జిల్లా జడ్జిని ఆదేశించిన హైకోర్టు

జూలై, 2002: డేరా ఆశ్రమంలోని సభ్యుడైన రంజిత్ సింగ్ హత్యకు గురయ్యాడు. ఆ రహస్య లేఖ రాయడానికి సహకరించినందు వల్లే అతడిని బాబా చంపించివేసినట్లు ఆరోపణలున్నాయి.

సెప్టెంబరు, 2002: జిల్లా జడ్జి నివేదిక ఆధారంగా కేసును సీబీఐకి అప్పగించిన హైకోర్టు

అక్టోబరు 2002: రాంచందర్ ఛత్రపతి అనే జర్నలిస్టు హత్యకు గురయ్యారు. డేరా ఆశ్రమంలో జరుగుతున్న అక్రమాలపై పరిశోధన చేస్తున్నందునే ఆయనను హత్య చేశారన్న ఆరోపణలున్నాయి.

డిసెంబరు 2002: అత్యాచార ఆరోపణలతో గుర్మీత్ బాబాపై కేసు నమోదు చేసిన సీబీఐ

జూలై 2007: ఇద్దరు సాధ్వీలపై 1999-2001 మధ్య కాలంలో గుర్మీత్ బాబా అత్యాచారానికి పాల్పడ్డారంటూ సీబీఐ చార్జిషీట్

సెప్టెంబరు 2008: గుర్మీత్‌బాబాపై ఐపీసీ సెక్షన్లు 376(అత్యాచారం), 506(నేరపూరిత ఉద్దేశం)ప్రకారం కేసు నమోదు.

2009-2010: ఫిర్యాదు చేసిన ఇద్దరు బాధితులు కోర్టులో తమ వాంగ్మూలం ఇచ్చారు.

జూలై 2017: ఈ కేసు విచారణ ప్రతి రోజూ జరగాలని ప్రత్యేక కోర్టు ఆదేశం

ఆగస్టు 17, 2017: ప్రాసిక్యూషన్, డిఫెన్స్ వాదనలు పూర్తి

ఆగస్టు 25, 2017: అత్యాచారం కేసులో గుర్మీత్ బాబాను దోషిగా తేలుస్తూ సీబీఐ ప్రత్యేకోర్టు న్యాయమూర్తి జగ్దీప్‌సింగ్ తీర్పు

మీ రాజకీయ ప్రయోజనాల కోసం..

పంచకులను తగలెట్టేశారు

- ఓటు బ్యాంకు కోసం ఇది రాజకీయ లొంగుబాటు
- హరియాణా సర్కార్‌పై హైకోర్టు ఆగ్రహం
- మోదీ బీజేపీకి కాదు.. దేశానికి ప్రధాని అని వ్యాఖ్య
- ఆస్తి నష్టాన్ని బాబా నుంచే వసూలు చేయండి

చండీగఢ్, ఆగస్టు 26: "మీ రాజకీయ ప్రయోజనాల కోసం పంచకుల పట్టణాన్ని తగలెట్టేశారు. ఆందోళనకారులకు ప్రభుత్వం దాసోహమైనట్లు కనిపిస్తోంది" అంటూ హరియాణా ప్రభుత్వాన్ని పంజాబ్, హరియాణా హైకోర్టు తీవ్రస్థాయిలో తప్పుబట్టింది. ప్రధాని మోదీని సైతం వదలకుండా ఘాటు వ్యాఖ్యలు చేసింది. డేరా బాబాపై తీర్పు నేపథ్యంలో అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చూడాలని దాఖలైన పిల్‌పై హైకోర్టు చీఫ్ జస్టిస్ ఎస్. సింగ్‌సరోన్, జస్టిస్ అవినాశ్ ఝింగాన్, జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ఫుల్ బెంచ్ శనివారం ప్రత్యేకంగా సమావేశమై విచారించింది. ఈ సందర్భంగా హరియాణా సర్కార్ అసమర్థతను హైకోర్టు ఎండగట్టింది. "ఒక చిన్న డీసీపీని బలి తీసుకోవడానికి మీరు ప్రయత్నిస్తున్నారు. మరి, తప్పుడు ఆదేశాలు ఇచ్చిన రాజకీయ మాస్టర్ల సంగతి ఏమిటి?" అని నిలదీసింది. 'ఇది ఓటు బ్యాంకును ఆకర్షించడానికి జరిగిన రాజకీయ లొంగుబాటు' అని తీవ్రంగా వ్యాఖ్యానించింది. కేంద్రం తరఫున వాదనలు వినిపించిన అదనపు సొలిసిటర్ జనరల్ సత్యపాల్ జైన్.. "హింసాత్మక ఘటనలను అదుపు చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాని"దని వ్యాఖ్యానించారు. దీనిపై హైకోర్టు ఘాటుగా స్పందించింది. "హరియాణా ఇండియాలో భాగం కాదా!? హరియాణా, పంజాబ్‌ను సవతి పిల్లలుగా చూస్తారా? మోదీ కేవలం బీజేపీకి మాత్రమే కాదు. ఆయన దేశం మొత్తానికి ప్రధాన మంత్రి" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఆస్తుల నష్టానికి సంబంధించి ఫిర్యాదులు స్వీకరించి.. ఆ నష్టాన్ని డేరా బాబా ఆస్తులను జప్తు చేయడం ద్వారా రికవరీ చేయాలని ప్రకటించింది. రాజకీయ, మత, సామాజిక నేతలు ఎవరూ రెచ్చగొట్టే ప్రకటనలు చేయవద్దని, అలా చేస్తే వారిపై కేసు నమోదు చేయాలని ఆదేశించింది.

రేపు రోహ్‌తక్ జైలుకు సీబీఐ జడ్జి

- అక్కడే డేరా బాబాకు శిక్ష ఖరారు

చండీగఢ్, ఆగస్టు 26: అత్యాచారం కేసులో గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్‌కు శిక్ష ఖరారు చేసేందుకు సీబీఐ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి సోమవారం రోహ్‌తక్ జైలుకు వెళ్లనున్నారు. అక్కడే ఇరు పక్షాల వాదనలను విని శిక్ష ఖరారు చేయనున్నారు. ఈ విషయాన్ని హరియాణా డీజీపీ బీఎస్ సంధు తెలిపారు. విచారణకు తగిన ఏర్పాట్లు చేయాలని హైకోర్టు ఆదేశించింది.



కేసు నమోదైన రోజే బెదిరింపు

"2002 డిసెంబర్ 12న గుర్మీత్‌పై కేసు నమోదైంది. ఆ వెంటనే నా గదిలోకి సీబీఐ సీనియర్ అధికారి ఒకరు వచ్చారు. కేసు మూసేయాలంటూ హుకుం జారీ చేశారు. ఆతర్వాతా చాలామంది బడా రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు నేరుగా సీబీఐ హెడ్‌క్వార్టర్స్‌కు వచ్చి కేసు మూసేయాలంటూ ఒత్తిడి చేసేవారు. 1999లో గుర్మీత్ అత్యాచారానికి పాల్పడిన బాధితురాలు డేరా విడిచి వెళ్లిపోయి పెళ్లి చేసుకున్నారు. ఆమెను, ఆమె కుటుంబ సభ్యులను ఒప్పించి వాంగ్మూలం ఇప్పించగలిగా'

– అప్పటి సీబీఐ డైరెక్టర్ ములింజ నారాయణన్

గురూజీ ఇల్లు 'గుఫా'

అందులో రోజూ 'పితాజీ మాఫీ'

- డేరాలో మహిళలపై గుర్మీత్ అకృత్యాలు
- చూసేవారికి దేవతల్లా ఉంటాం.. కానీ, వ్యభిచారుల్లా బతుకుతున్నాం
- మూడేళ్ల నుంచి రేప్ చేస్తున్నాడు
- ప్రతిఘటిస్తే తాను దేవుడిని అన్నాడు
- నాలానే ఇతర సాధ్వీలపై అత్యాచారం
- అప్పటి ప్రధాని వాజ్‌పేయికి ఓ బాధితురాలి లేఖ

గుర్మీత్‌కు ఓ గుఫా (ప్రత్యేక నివాసం) ఉంది. అది అతని రాసలీలల చోటు! అక్కడ డేరా బాబా నీలిచిత్రాలు చూస్తుంటాడు. అప్పుడే అతని కన్నుపడిన మహిళకు కబురు వెళుతుంది. గుఫాలోకి వెళ్లిన మహిళలను గన్‌తో బెదిరించి.. కోరిక తీర్చుకుంటాడు. లైంగిక దాడికి 'పితాజీ మాఫీ' అనే పేరు పెట్టాడు గుర్మీత్! బయటపడినవి రెండు అత్యాచార ఘటనలే కానీ..'గుఫా'లో.. 'పితాజీ మాఫీ'లు నిత్యకృత్యమట. అక్కడి దారుణాలను లైంగిక దాడికి గురైన బాధితురాలు బయటపెట్టింది.

న్యూఢిల్లీ, ఆగస్టు 26: ఒకే ఒక్క లేఖ.. అజ్ఞాత బాధితురాలు రాసిన లేఖ.. డేరా చీఫ్ గుర్మీత్ రామ్ రహీమ్ దారుణాలను బయటపెట్టింది. 2002లో అప్పటి ప్రధాని వాజ్‌పేయికి ఆమె లేఖ రాసింది. తనను గుర్మీత్ ఏ రకంగా లోబర్చుకున్నాడో అందులో వివరించింది. ఇదీ ఆమె రాసిన లేఖ..



"నేను పంజాబ్ నుంచి వచ్చిన ఓ యువతిని. మా తల్లి దండ్రులు గుర్మీత్ బాబా భక్తులు. వారి ఒత్తిడితో నేనూ ఆశ్రమంలో చేరా. ఒక రోజు రాత్రి 10 గంటల సమయంలో బాబా ప్రధాన భక్తురాలు గురుజోత్ నా దగ్గరకు వచ్చి.. గుఫాకు వెళ్లాలని చెప్పింది. నేను ఆ గదిలోకి వెళ్లే సరికి గుర్మీత్ టీవీలో నీలి చిత్రం చూస్తున్నాడు. తలగడ కింద రివాల్వర్ ఉంది. నన్ను చూసి ఆయన టీవీని ఆఫ్ చేశాడు. తన పక్కన కూర్చోమని ఆదేశించాడు. నన్ను కౌగిలించుకోబోయాడు. తాను దేవుడినన్నాడు. దేవుడు ఇటువంటి పనులు చేస్తాడా అని అడిగా. 360 మంది గోపికలతో శృంగారం సాగించిన శ్రీకృష్ణుడిని మనం దేవుడిగానే చూస్తాం కదా అన్నాడు. తన కోరిక తీర్చకపోతే రివాల్వర్‌తో కాల్చి చంపుతానని, నా కుటుంబ సభ్యులనూ చంపేస్తానని బెదిరించాడు. హరియాణా, పంజాబ్ ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు తన కాళ్ల మొక్కుతారని చెప్పాడు. నాపై అత్యాచారానికి పాల్పడ్డాడు. గడచిన మూడు నెలల్లో 25-30 రోజులకు ఒకసారి నా వంతు వచ్చేది. దీనిని బట్టి ఇతర మహిళలపై కూడా గుర్మీత్ అత్యాచారానికి పాల్పడుతున్నాడని నాకు అర్థమైంది. డేరాలో నివసించేవారిలో 35-40 సంవత్సరాల మధ్య వయసున్న అవివాహిత మహిళలు 40 మంది వరకు ఉన్నారు. పెళ్లి వయసు దాటిపోవడం.. వారి తల్లిదండ్రులు బాబాకు మూఢ భక్తులు కావడం వల్ల వారంతా రాజీపడి బతుకుతున్నారు. మేమంతా తెల్లటి దుస్తులు ధరించాలి. ముఖానికి స్కార్ఫ్ కట్టుకోవాలి, మగవారికి 10 అడుగుల దూరంలో ఉండాలి. ఇవన్నీ గుర్మీత్ ఆదేశాలు. చూసేవారికి మేం దేవతల్లా జీవిస్తున్నట్లు కనిపిస్తుంది. కానీ మావి వ్యభిచారి బతుకులు అయిపోయాయి. ఆశ్రమంలోని సాధ్వీలందరికీ వైద్య పరీక్షలు నిర్వహిస్తే మేము కన్యలమో కాదో తెలుస్తుంది. గుర్మీత్ అక్రమాలు వెలుగులోకి వస్తాయి. అందుకే ఈ లేఖ రాస్తున్నా. దయచేసి చర్యలు తీసుకోండి."

డేరాను ఏలేదెవరు?

న్యూఢిల్లీ, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): వందల కోట్ల ఆస్తులున్న డేరా సచ్చా సౌధా చీఫ్ గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్ స్థానంలో డేరా సామ్రాజ్యాన్ని ఏలేది ఎవరు? గుర్మీత్‌కు అత్యంత సన్నిహితులైన ఇద్దరు మహిళలు డేరా చీఫ్ పదవికి పోటీ పడుతున్నట్లు తెలిసింది. 35 ఏళ్ల గురుబ్రహ్మాచారి విపాసన అనే మహిళ చీఫ్ అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ప్రస్తుతం ఆమె డేరా సంస్థకు నంబర్‌దార్ (సంస్థ పెద్ద)గా పని చేస్తున్నారు. డేరా సంస్థ నిర్వహిస్తున్న మహిళా కాలేజీలో డిగ్రీ పూర్తి చేసిన విపాసన..సంస్థ నిర్వహణలో భాగమయ్యారు. 28 ఏళ్ల హనీ ప్రీత్ అనే మహిళ కూడా డేరా చీఫ్ పోటీలో ఉన్నారు. ఈమె ఏడేళ్ల నుంచి గుర్మీత్‌కు అత్యంత సన్నిహితురాలిగా ఉంటున్నారు. గుర్మీత్ తీసిన అన్ని సినిమాల్లో ఈమె కీలక పాత్రలో నటించారు.

రాముడే రావణుడైతే!

గుర్మీత్ జీవితంలో మలుపులు.. పసిప్రాయంలోనే ఆధ్యాత్మిక జీవితం



- 23 ఏళ్లకే మత గురువుగా ప్రతిష్ఠ

న్యూఢిల్లీ, ఆగస్టు 26: అత్యంత వివాదాస్పద మత గురువు గుర్మీత్ రాంరహీం సింగ్ ఏడేళ్ల పసి వయస్సులోనే ఆధ్యాత్మిక జీవితంలోకి అడుగు పెట్టాడు. వివక్షాపూరితమైన పంజాబీ సమాజంలో ఆశ్రయం కోరివచ్చిన వారందర్నీ ఆదరించి దళిత సిక్కుల ఆపద్బాంధవుడిగా అవతరించాడు. సేవా కార్యక్రమాలకు మారు పేరుగా నిలిచాడు. రికార్డులతో గిన్నిస్‌బుక్కును కొల్లగొట్టాడు. క్రమంగా అత్యంత విలాసవంతమైన మత గురువుగా ఎదిగాడు. పంజాబ్, హర్యానా రాజకీయాలను శాసించాడు. తన ఆశ్రమంలో జరిగే ఘోరాల వైపు కన్నెత్తి చూసే సాహసం పోలీసులకు లేకుండా చేశాడు. 2014 ఎన్నికల్లో బీజేపీకి మద్దతిచ్చి పాపాలను మాఫ్ చేసుకుందామనుకుని చివరకు చట్టం చేతిలో చిక్కి జైలు పాలయ్యాడు. రాంరహీంసింగ్ 1967 ఆగస్టు 15న రాజస్థాన్‌లోని శ్రీగంగానగర్ జిల్లాలో శ్రీ గురుసర్ మోడియా గ్రామంలో భూస్వామ్య కుటుంబంలో జన్మించాడు. చిన్న వయస్సులో తండ్రితో పొలం పనికి వెళ్లేవాడు. ఏడేళ్ల వయస్సులో ఉండగా డేరా గురువు షా సత్నామ్‌సింగ్ ఆయన్ను తన వారసుడిగా స్వీకరించారు. వెంట తీసుకెళ్లి రాంరహీమ్ అని పేరు పెట్టారు. 1990లో కేవలం 23 ఏళ్ల వయస్సులో గుర్మీత్ అధికారికంగా డేరా బాధ్యతలు అప్పగించారు. గుర్మీత్‌కు వివాహమైంది. భార్య, ముగ్గురు సంతానం ఉన్నారు. ఇద్దరు కుమార్తెలకు వివాహాలయ్యాయి. గుర్మీత్ మరో బాలికను దత్తత తీసుకున్నాడు. గుర్మీత్ 2014 నుంచి మెసెంజర్ ఆఫ్ గాడ్ పేరుతో నాలుగు పంజాబీ సినిమాలు తీశాడు. అన్నింట్లో ఆయనే హీరో. నాలుగు సినిమాలూ ఒక్కోటి వంద కోట్ల వ్యాపారం చేశాయని చెబుతున్నారు. ఐదో సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. ఆయన రెండేళ్ల క్రితం ఎంఎస్‌జీ బ్రాండ్‌తో స్వదేశీ, ఆర్గానిక్ ఉత్పత్తుల పేరుతో ఆహార ఉత్పత్తుల వ్యాపారాన్ని ఆరంభించాడు. ఆయన కంపెనీల్లో బిస్కట్లు, టాఫీలు లాంటివి ఉత్పత్తి చేస్తారు. ఆన్‌లైన్‌లో 99 ఆయిల్, 77 షాంపూ అమ్ముతున్నారు. ఆయన వ్యాపారాలన్నీ సంస్థ వెబ్‌సైట్లో కనిపిస్తాయి. మొత్తం 151 రకాల ఉత్పత్తులు అమ్ముతున్నట్లు పోలీసులు తేల్చారు. చండీగఢ్‌కు 260 కిలోమీటర్ల దూరంలోని సిర్సా ఆశ్రమంలో ఉంటున్న కుటుంబ సభ్యులు ఈ వ్యాపారాన్ని చూస్తున్నారు. చదివింది పదో తరగతే అయినా 11 బడులు, రెండు కళాశాలలు నిర్వహిస్తున్నాడు. సిర్సాలోని వెయ్యి ఎకరాల ఆశ్రమం ఒక పట్టణమే. అందులోనే విద్యా సంస్థలు, క్రీడా మైదానాలు, ఆసుపత్రులు, ఆయుర్వేద, ప్రకృతి వైద్య శాలలు, సినిమా హాళ్లు, భారీ సమావేశ మందిరాలు ఉన్నాయి. నామమాత్రపు ధరల్లో సేవలు అందిస్తుంటారు. గుర్మీత్ తళుకులీనే దుస్తుల్లో రోజూ వేలమంది భక్తులకు సత్సంగ్‌లలో సందేశాలిస్తుంటారు. సన్యాసుల మఠం గుర్మీత్ చేతికి వచ్చాక స్వచ్ఛంద సంస్థగా రూపుదిద్దుకుంది. రక్తదానం, అవయవదానం, అన్నదానం, మొక్కలు నాటడం లాంటి కార్యక్రమాలు ఎన్నో నిర్వహించి దాదాపు 19 ప్రపంచ రికార్డులు నెలకొల్పారు.

2002 నుంచి వివాదాలు

గుర్మీత్‌కు 2002 నుంచి కష్టాలు మొదలయ్యాయి. 2002లో కొన్ని హత్యాయత్నం కేసుల్లో, 2014లో బలవంతపు వృషణాల తొలగింపు కేసులో ఆయన నిందితుడు. మరో 400 మంది ఆశ్రమవాసులకు దేవుడిని చేరుకొనే మార్గమంటూ వృషణాలు తొలగించారని అంటున్నారు. వాటిపై ఫిర్యాదులు రాలేదు. సీబీఐ దర్యాప్తు చేయగా సన్యాసినులపై అత్యాచారాలు జరగకుండా ఈ జాగ్రత్తలు తీసుకున్నట్లు ఆశ్రమ వాసులు చెప్పారు. తర్వాత గుర్మీతే సన్యాసినులపై అత్యాచారానికి పాల్పడ్డట్లు తేలింది.2007లో గుర్మీత్‌ను గురు గోబింద్ సింగ్‌తో పోల్చుతూ పత్రికల్లో వచ్చిన ప్రకటనలతో సంప్రదాయ సిక్కులు భగ్గుమన్నారు.



బలూచిస్థానీ పెట్టిన డేరా!

సన్యాసి మఠంగా ప్రారంభం

'డేరా సచ్చా సౌదా' అంటే 'నిజమైన ప్రతిఫలం లభించు చోటు'. రాజస్థాన్‌లో గ్రామంలో నలుగురు కలిచి కూర్చొని మాట్లాడుకొనే స్థలాన్ని డేరా అంటారు. సౌదా అంటే వ్యాపారంలో ప్రతిఫలం. నిజానికి డేరా సచ్చా సౌదా ఒక సన్యాసుల మఠంలా ప్రారంభమైంది. దేశ విభజన అనంతరం ప్రస్తుత పాకిస్థాన్‌లోని బలూచిస్థాన్ నుంచి వలస వచ్చిన మస్తానా బలూచిస్థానీ 1948లో ఈ సంస్థను ఏర్పాటు చేశారు. ఇక్కడ సన్యాసుల ధార్మిక చర్చ జరిగేది. హరియాణాలోని సిర్సాలో దీని కేంద్ర కార్యాలయం ఉంది. వ్యవస్థాపకుడు మస్తానాను బేపర్వా మస్తానా జీ మహరాజ్‌గా పిలిచేవారు.

అసలు పేరు అముకురేజుదీన్ ఖాన్. ఆయన నిరాడంబర జీవితానికి మారుపేరు. 1960లో మస్తానా మరణించారు. ఆయన వారసుడు షా సత్నామ్‌సింగ్. 1919లో జన్మించారు. 41 ఏళ్ల వయస్సులో డేరాకు అధిపతి అయ్యారు. 1990 వరకూ ఆయనే డేరాకు అధిపతి. 1991 డిసెంబరు 13న మరణించారు. ఆయన మరణానికి ఏడాది ముందే గుర్మీత్ రాంరహీం సింగ్‌కు బాధ్యతలను అప్పగించారు. డీఎస్ఎస్ స్వచ్ఛంద సంస్థగా నమోదైంది. 37 ఏళ్ల క్రితం డేరా బాధ్యతలను గుర్మీత్ స్వీకరించే వరకూ దానికి మంచిపేరే ఉంది. దేశ విదేశాలలో డీఎస్ఎస్‌కు 46 ఆశ్రమాలున్నాయి. ఆరు కోట్ల మంది భక్తులు ఉన్నట్లు చెబుతున్నారు.

త్వరలో నకిలీ 'గాడ్‌మేన్‌ల' జాబితా

భారతీయ అకారా పరిషత్ తీర్పుపై ధార్మిక సంస్థల హర్షం

అలహాబాద్, ఆగస్టు 26: గాడ్‌మేన్ ముసుగులో మనీలాండరింగ్‌కు పాల్పడుతున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ధార్మిక సంస్థలు సూచించాయి. డేరా చీఫ్ గుర్మీత్ రామ్ రహీం సింగ్‌ను దోషిగా నిర్ధారిస్తూ న్యాయస్థానం తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఆయా సంస్థల సారథులు స్పందించారు. "ఒకేసారి సామ్రాజ్యాలు పెరిగిపోయిన గాడ్‌మేన్‌లపై దర్యాప్తు జరపాలని ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నామని అఖిల భారతీయ అకారా పరిషత్ అధ్యక్షుడు స్వామి నరేంద్ర గిరి అన్నారు. గాడ్‌మేన్ ముసుగులో చాలా మంది మనీలాండరర్లు ఉన్నారు. కోట్లకు పడగలెత్తిన వాళ్లు నల్లధనాన్ని మార్చుకోవడానికి ఈ గాడ్‌మేన్‌ల అనుచరులుగా మారుతున్నారు" అని గిరి చెప్పారు. త్వరలో ఇటువంటి నకిలీ గాడ్‌మేన్‌ల జాబితాను రూపొందించి ప్రభుత్వానికి పుంపుతాని చెప్పారు. శారదా దేవి ఆలయం ప్రధాన పురోహితుడు దేవి ప్రసాద్ మాట్లాడుతూ మతం, విశ్వాసం పేరుతో మోసగించే వారు తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని అన్నారు.

ఓ ఆశతో ఇన్నాళ్లూ పోరాడా

న్యాయం కోసం చాన్నాళ్లుగా పోరాడుతున్నా. న్యాయవ్యవస్థపై పూర్తి నమ్మకం ఉంది. భారత్‌లో న్యాయం దొరకడం అంత సులువు కాదని చాలా మంది అన్నారు. అందునా శక్తిమంతుడైన వ్యక్తితో పోరాటం చేయడమన్నది అంత సులువు కాదని చెప్పారు. కానీ, న్యాయవ్యవస్థ మీద నమ్మకంతో, ఇన్నాళ్లూ ఆగా. నిందితుడికి శిక్ష పడాలన్న ఓ ఆశతో పోరాటం చేశా.

\- బాధితురాలు







బాబా భక్తుల విధ్వంసంతో తగులబడుతున్న వాహనాలు; సిర్సాలో సైన్యం ఫ్లాగ్ మార్చ్

పంచకులలో కురుక్షేత్రం

గుర్మీత్ అనుచరుల వీరంగం, విధ్వంసం.. రేప్ కేసులో దోషిగా తేల్చడంతో మారణకాండ.. 36 మంది మృతి

- రెండు రైల్వే స్టేషన్లు అగ్నికి ఆహుతి
- మీడియాపై దాడి.. వాహనాలు, కెమెరాలు ధ్వంసం
- కర్రలు పట్టుకుని మరీ హల్‌చల్ చేసిన మహిళలు
- అట్టుడికిన పంజాబ్, హరియాణా.. కర్ఫ్యూ

పంచకుల, సిర్సా, ఆగస్టు 26: వాళ్లంతా 'ప్రేమీలు'! ప్రేమ భావనను మదినిండా నింపుకొన్న వాళ్లు! శ్రీకృష్ణుడి భక్తులు! కానీ, వాళ్లే హింసాకాండకు పాల్పడ్డారు. పంచకులలో కురుక్షేత్రం సృష్టించారు! తుపాకులతో కాల్పులు జరిపారు. పెట్రోలు బాంబులు విసిరారు. ఆస్తి, గృహ దహనాలకు పాల్పడ్డారు. వాహనాలను ధ్వంసం చేశారు. రెండు రైల్వే స్టేషన్లకు నిప్పుపెట్టారు. ఈ హింసా కాండలో ఏకంగా 36 మంది మరణించారు. మరో 250 మందికిపైగా గాయపడ్డారు. వీరిలో పలువురి పరిస్థితి విషమంగా ఉంది. ఇద్దరు సాధ్వీలపై అత్యాచారం కేసులో సీబీఐ కోర్టు దోషిగా తేల్చిన డేరా సచ్చా సౌదా అధినేత రాం రహీమ్ గుర్మీత్ సింగ్ అనుచరులు సృష్టించిన విధ్వంసమిది. శుక్రవారం ఉదయం నుంచి శనివారం సాయంత్రం వరకూ హరియాణాలోని సిర్సా, పంచకులల్లో హింస రాజ్యమేలింది. మృతుల్లో 32 మంది విధ్వంస కేంద్రమైన పంచకులలో; మరో నలుగురు గుర్మీత్ సింగ్ స్థావరమైన సిర్సాలో మరణించారని అడ్వొకేట్ జనరల్ బల్దేవ్ రాజ్ మహాజన్ కోర్టుకు తెలిపారు. అయితే, చనిపోయిన 36 మంది డేరా బాబా అనుచరులు అని బీజేపీ అంటుంటే, అవునా కాదా అనేది తేల్చాల్సి ఉందని పోలీసులు చెప్పారు. కాగా, హింసా కాండతో పంజాబ్, హరియాణా రాష్ట్రాలు అట్టుడికాయి. డేరా అభిమానులు ఎక్కువగా ఉన్న పంచకుల, సిర్సా, మన్సా, భటిండా, ఫిరోజ్‌పూర్, పటియాలా, సంగ్రూర్, బర్నాలా, ఫరీద్‌కోట్ తదితర ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించారు. పంజాబ్‌లోని మలౌట్, బల్లొన్నా రైల్వే స్టేషన్లకు ఆందోళనకారులు నిప్పు పెట్టారు. ఆదాయ పన్ను శాఖ భవనాన్ని కూడా తగులబెట్టారు. పోలీసులు, మీడియా లక్ష్యంగా డేరా అనుచరుల దాడి కొనసాగింది. మూడు టీవీ చానళ్లకు చెందిన మూడు ఓబీ వ్యాన్లను ధ్వంసం చేశారు. కర్రలు పట్టుకుని మహిళలు సైతం హల్‌చల్ చేశారు. "తీర్పు ఇలా వస్తుందని మేం ఊహించలేదు. బాబా మాకోసం చాలా కష్టపడ్డారు. పోరాటం ఇప్పుడే మొదలైంది" అని గుర్మీత్ అనుచరులు నినాదాలు చేశారు. ఇప్పటి వరకూ 8 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఒక్క పంచకులలోనే 550 మందిని అరెస్టు చేశారు. 24 వాహనాలను సీజ్ చేశారు. వారి నుంచి ఒక ఏకే47 సహా ఐదు పిస్టల్స్, 79 రౌండ్లు; 2 రైఫిల్స్, 52 రౌండ్లను స్వాధీనం చేసుకున్నారు. కాగా, హరియాణాలోని పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నామని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. జాతీయ భద్రతా సలహాదారు, పారా మిలటరీ చీఫ్‌లతో హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ శనివారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. పంజాబ్, హరియాణా సీఎంలతో మాట్లాడారు. మరోవైపు, గుర్మీత్ అనుచరులుగా భావిస్తున్న ఆరుగురు కమాండోలు ఆయుధాలు కలిగి ఉండగా చండీగఢ్‌లో అరెస్టు చేశారు. కాగా, రోహ్‌తక్‌లో వెయ్యి మంది పారా మిలటరీని మోహరించగా, మరో 1800 మంది కావాలని రాష్ట్రప్రభుత్వం విన్నవించింది.

భయం గుప్పిట్లో...

గుర్మీత్ అనుచరుల హింసతో పంజాబ్, హరియాణాల్లో జనజీవనం పూర్తిగా స్తంభించింది. ప్రశాంతంగా ఉండే పంచకుల పట్టణంలో ఎక్కడ చూసినా దట్టమైన పొగ.. మంటలు! కొంచెం ధైర్యంగా ఉండేవాళ్లు కూడా భయపడేలా రోడ్లు. దాంతో, ప్రజలంతా తలుపులు బిడాయించుకుని ఇళ్లల్లోనే ఉన్నారు. బస్సుల్లేవు. రైళ్లు లేవు. దుకాణాల్లేవు. స్కూళ్లు, ప్రభుత్వ కార్యాలయాల్లేవు. సిర్సా, పంచకులలోని సాధారణ జన జీవితం తీవ్రంగా స్తంభించింది. రైలు, బస్సు సర్వీసులను వరుసగా రెండో రోజు కూడా నిలిపి వేశారు. హరియాణాలోని రోహ్‌తక్ వెళ్లే 250 రైళ్లను శనివారం రద్దు చేశారు.

ఢిల్లీలో హై అలర్ట్

తీర్పు వెలువడిన వెంటనే తొలుత పంచకులలో మొదలైన విధ్వంసం ఆ తర్వాత పంజాబ్, హరియాణా, ఢిల్లీ, రాజస్థాన్‌లకూ పాకింది. పంజాబ్‌లోని పది జిల్లాల్లో కర్ఫ్యూ విధించారు. శనివారం సాయంత్రానికి 3 జిల్లాల్లో ఎత్తేసినా, మిగిలిన జిల్లాల్లో కొనసాగుతోంది. అలాగే, ఘజియాబాద్, నోయిడాల్లోనూ హై అలర్ట్ ప్రకటించారు. ఢిల్లీలో సెప్టెంబరు ఎనిమిదో తేదీ వరకూ నిషేధాజ్ఞలు కొనసాగుతాయని ప్రభుత్వం ప్రకటించింది. రాజస్థాన్‌లో ఒక జిల్లాలో, యూపీలో 9 జిల్లాల్లో, ఢిల్లీలోని 11 జిల్లాల్లో నిషేధాజ్ఞలు విధించారు.



ఢిల్లీ ఆనంద్‌విహార్ రైల్వే స్టేషన్‌లో బాబా భక్తులు తగులబెట్టిన బోగీ

'డేరా' ఖాళీ!

- బయటకు వస్తున్న గుర్మీత్ అనుచరులు

పోలీసులు, ఆర్మీ వినతులు ఫలించాయి. రెండు రోజుల తర్వాత ఎట్టకేలకు గుర్మీత్ అనుచరులు డేరా సచ్చా సౌదా ప్రధాన కార్యాలయాన్ని ఖాళీ చేస్తున్నారు. దాని నుంచి బయటకు రావడం ప్రారంభించారు. దాంతో, పోలీసులు, ప్రభుత్వ పెద్దలు కాస్త ఊపిరి పీల్చుకుంటున్నారు. హరియాణా పోలీసు అధికారి ఒకరు ఈ విషయం తెలిపారు. తీర్పు వెలువడడానికి ముందు నుంచే సిర్సాలోని డేరా బాబా ప్రధాన కార్యాలయంలో లక్ష మంది అనుచరులు ఉన్నారు. ఇక, వివిధ ఆశ్రమాలతోపాటు రోడ్లపై ఏకంగా నాలుగు లక్షల మందికిపైగా ఉన్నారని అంచనా. హింసా కాండ చెలరేగిన వెంటనే ఆర్మీ రంగంలోకి దిగి చెదరగొట్టింది. డేరా బాబా ఆశ్రమాల లోపలికి ఎవరూ వెళ్లకుండా మూడు కిలోమీటర్ల బయటే భారీ బారికేడ్లు ఏర్పాటు చేసింది. ఆశ్రమాన్ని ఖాళీ చేయాల్సిందిగా డేరా అనుచరులకు విజ్ఞప్తి చేసింది. శనివారం ఉదయం నుంచీ మైకుల్లో పెద్దఎత్తున వినతులు చేశారు. రాత్రికి వారి వినతులు ఫలించాయి. చిన్న చిన్న గ్రూపులుగా డేరా అనుచరులు ప్రధాన కార్యాలయాన్ని వీడుతున్నారని పోలీసులు తెలిపారు.

శాంతియుతంగా ఉండాలి

- హింసను ఖండించిన రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి
- ఆ సంఘటనలు తీవ్రంగా బాధించాయి: మోదీ



న్యూఢిల్లీ, ఆగస్టు 26: గుర్మీత్‌ను సీబీఐ కోర్టు దోషిగా ప్రకటించడంతో హింస చెలరేగి పదుల సంఖ్యలో ప్రాణనష్టం, భారీగా ఆస్తి నష్టం జరగడంపై రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనలు అత్యంత గర్హణీయమన్నారు. ప్రజలందరూ శాంతియుతంగా ఉండాలని ట్విట్టర్ ద్వారా ఆయన విజ్ఞప్తి చేశారు. ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు కూడా పలు ప్రాంతాల్లో చోటుచేసుకున్న హింసాత్మక సంఘటనలను ఖండించారు. మతం, భాష లేదా ప్రాంతం పేరుతో కొందరు ఉద్దేశపూర్వకంగానే హింసను ప్రేరేపిస్తున్నారని అన్నారు. కాగా, పలు ప్రాంతాల్లో చెలరేగిన హింస తనను తీవ్రంగా బాధించిందని ప్రధాని మోదీ అన్నారు. ప్రతి ఒక్కరూ శాంతియుతంగా ఉండాలని, సాధారణ పరిస్థితులను తీసుకొచ్చేందుకు శాంతిభద్రతలను నిశితంగా పరిశీలిస్తున్నామని, కేంద్ర ప్రభుత్వం ద్వారా కావాల్సిన సహాయం చేస్తామని ట్విట్టర్ ద్వారా ప్రకటించారు. ప్రజలు, ముఖ్యంగా గుర్మీత్ అనుచరులు సహనంతో వ్యవహరించాలని హోం మంత్రి రాజ్‌నాథ్ విజ్ఞప్తి చేశారు.

పాత్రికేయులపై దాడి తగదు: సంఘాలు

పాత్రికేయులపైన, ప్రసార సంస్థల ఓబీ వాహనాలపైన గుర్మీత్ అనుచరులు దాడి చేయడాన్ని ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(పీసీఐ) తీవ్రంగా ఖండించింది. బ్రాడ్‌కాస్ట్ ఎడిటర్స్ అసోసియేషన్(బీఈఏ), నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్(ఎన్‌యూజే) కూడా పాత్రికేయులపై దాడిని ఖండించాయి.

కోర్టుకూ సగం బాధ్యత ఉంది

- గుర్మీత్ అనుచరుల విధ్వంసంపై సాక్షి మహరాజ్



న్యూఢిల్లీ, ఆగస్టు 26: గుర్మీత్ రామ్ రహీం సింగ్ వ్యవహారంలో బీజేపీ ఎంపీ సాక్షి మహరాజ్ వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. "ఒక వ్యక్తిపై లైంగిక వేధింపుల ఆరోపణలు మోపారు. కానీ వేలాది మంది జనం డేరా చీఫ్‌కు మద్దతుగా నిలిచారు. వాళ్ల గొంతు ఎందుకు వినరు?" అని ప్రశ్నించారు. పంజాబ్ హరియాణాలలో ప్రస్తుత పరిస్థితి కోర్టు కూడా సగం బాధ్యత వహించాలని అన్నారు. "ఇంకా పెద్ద సంఘటనలు చోటు చేసుకుంటే.. డేరా జనమే కాదు.. కోర్టుకు కూడా బాధ్యత ఉంటుంది" అని వ్యాఖ్యానించారు.

ఖట్టర్‌ను గద్దెదింపండి!: కాంగ్రెస్

న్యూఢిల్లీ, ఆగస్టు 26: డేరా సచ్ సౌదా చీఫ్ గుర్మీత్ రామ్ రహీం సింగ్‌ను అత్యాచార కేసులో సీబీఐ కోర్టు దోషిగా నిర్ధారించిన నేపథ్యంలో చెలరేగిన హింసను అణిచివేయడంలో విఫలమైన హరియాణా సీఎం మనోహర్‌లాల్ ఖట్టర్‌ను తక్షణమే గద్దె దింపాలని, రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ఇదే విషయంపై స్పందించిన జేడీయూ, సీపీఎం, బీఎస్పీ సహా అన్ని పక్షాలూ సీఎం ఖట్టర్‌ను తక్షణమే గద్దెదింపాలని డిమాండ్ చేశాయి. పార్టీ శ్రేయస్సుకన్నా.. ప్రజాక్షేమం ముఖ్యమని ప్రధాని నరేంద్ర మోదీ గుర్తించాలని, తక్షణమే సీఎంతో రాజీనామా చేయించాలని కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ ట్విట్టర్‌లో నిప్పులు చెరిగారు.

పార్టీలన్నీ 'డేరా'వైపే!

- మోదీ, సోనియా సహా డేరా అకృత్యాలపై నోరు మెదపని నాయకులు

న్యూఢిల్లీ, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): ఆ పార్టీ..ఈ పార్టీ అన్న తేడా లేకుండా అన్ని పార్టీలతో డేరా సచ్చ సౌధ చీఫ్ గుర్మీత్ రామ్ రహీం సింగ్ (డేరా బాబా)కు సన్నిహిత సంబంధాలున్నాయి. కేంద్రంలోని అధికార పక్షం బీజేపీతో పాటు కాంగ్రెస్‌తోనూ ఆయనకు సఖ్యత ఉంది. ఎన్నికల సమయంలో ఆయా పార్టీలకు విరివిగా విరాళాలివ్వడమే కాదు.. లక్షల్లో ఉన్న తన భక్తుల ఓట్ బ్యాంకుతో రాజకీయ నేతలను గుప్పిట్లో ఉంచుకున్నాడు డేరా బాబా. ఆగస్టు 15న డేరా బాబా పుట్టిన రోజు వేడుకలకు హర్యానా విద్యా శాఖ మంత్రి రామ్ విలాస్ శర్మ.. హాజరయ్యారు. తన శాఖ తరఫున రూ.51 లక్షల విరాళాన్ని డేరాకు అందజేశారు. డేరాలో ఆటల ప్రోత్సాహానికి గానూ ఈ విరాళాన్ని ఇస్తున్నట్టు పేర్కొన్నారు. కాగా, సరిగ్గా ఏడాది క్రితం డేరాను సందర్శించిన మరో మంత్రి అనిల్ విజ్ కూడా రూ.50 లక్షల విరాళం అందించారు. ఇటు కాంగ్రెస్ పార్టీ నుంచి కూడా ఆయనకు మద్దతిచ్చే వారున్నారు. అందుకే దోషి అయిన డేరా బాబాకు వ్యతిరేకంగా ప్రకటన చేయడానికి రాజకీయ నేతలెవరూ సాహసం చేయలేదు. ప్రధాని మోదీ, కాంగ్రెస్ అద్యక్షురాలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ కూడా కోర్టు తీర్పు తరువాత చెలరేగిన అల్లర్లను మాత్రమే ఖండించారు గానీ, డేరా బాబాను మాత్రం విమర్శించలేదు. డేరా సచ్చ సౌధాలో దళితులు, సిక్కులు, ముస్లింలు, క్రిస్టియన్లతో పాటు అన్ని వర్గాలకు చెందిన వారు లక్షల సంఖ్యలో ఉన్నారు. అందుకే డేరా బాబా అకృత్యాలపై మాట్లాడడానికి రాజకీయ పార్టీలు సుముఖత చూపలేదు. డేరా బాబా.. 2007లో రాజకీయ వ్యవహారాల విభాగాన్ని (పీఏడబ్ల్యు)ని ఏర్పాటు చేశారు. దీని ద్వారా ఎన్నికల్లో ఏఏ పార్టీలకు ఓటేయాలన్న సందేశాన్ని తన భక్తులకు డేరా బాబా పంపుతూ ఉంటారు. 2014 సార్వత్రిక ఎన్నికల్లో, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి డేరా బాబా మద్దతు పలికారు. 2015లో ఢిల్లీలో జరిగిన ఎన్నికల్లోనూ బీజేపీకే మద్దతు పలికారు. స్వచ్ఛ భారత్‌లో పాల్గొన్న డేరా బాబా ఫొటోను కూడా ప్రధాని మోదీ తన ట్విట్టర్‌లో పోస్ట్ చేశారంటే బీజేపీ నేతలపై ఆయన ప్రభావం ఎంత ఉందో అర్థం అవుతుంది.



సిర్సాలోని డేరా ఆశ్రమంలోకి దూసుకెళ్తున్న జవాన్లు



డేరా బాబా అనుచరులు తగలబెట్టిన వాహనాలు

36 డేరా ఆశ్రమాలకు సీల్

- గుర్మీత్ అనుచరుల కార్లలో ఏకే, పిస్టళ్లు.. హరియాణా సర్కార్

చండీగఢ్: హింసాకాండ అణచివేతకు పటిష్ఠ చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర ప్రభుత్వం శనివారం వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా 36 డేరా ఆశ్రమాలకు సీల్ వేసినట్లు ప్రకటించింది. 9 డేరా ఆశ్రమాల్లో పోలీసుల తనిఖీల్లో 2500లాఠీలు, పదునైన ఆ యుధాలు, పెట్రోల్ బాంబులను స్వాధీనం చేసుకున్నామని, 550 మంది గుర్మీత్ అనుచరులను అరెస్టు చేశామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దీపేందర్‌సింగ్ ఢేసీ వెల్లడించారు. పంచకుల హింసకు బాధ్యుడిని చేస్తూ అక్కడి డీసీపీ అశోక్‌కుమార్‌ను సస్పెండ్ చేసినట్లు ప్రకటించారు. గుర్మీత్ వెంట సీబీఐ కోర్టుకు వచ్చిన డిప్యూటీ అడ్వొకేట్ జనరల్ గురుదాస్ తల్వార్‌ను కూడా తొలగించామని చెప్పారు. గుర్మీత్ అరెస్టు కావడంతోనే జడ్ ప్లస్ భద్రతను తొలగించామని చెప్పారు. జైల్లో ఆయనకు వీఐపీ సదుపాయాలు కల్పిస్తున్నామన్న వార్తలను ఖండించారు.

క్లరికల్ తప్పిదం వల్లే..

పంచకుల డీసీపీ అశోక్‌కుమార్ చేసిన క్లరికల్ తప్పిదం వల్లే అక్కడ హింసాకాండ అధికంగా జరిగినట్లు తెలిసింది. అక్కడ సెక్షన్ 144 విధించేటప్పుడు.. నలుగురైదుగురు కూడా గుమిగూడరాదని స్పష్టంగా ఆదేశించాలి. కానీ, ఈవిషయాన్ని ఆయన ఉత్తర్వులో ప్ర స్తావించలేదు. ఆయుధాలతో తిరగకూడదని మాత్రమే పేర్కొన్నారు.



విఫలమయ్యాం..!

- దాడులను సమర్థంగా ఎదుర్కోలేకపోయాం
- లోపాలను గుర్తించి చర్యలు తీసుకుంటున్నాం: ఖట్టర్

న్యూఢిల్లీ, ఆగస్టు 26: డేరా బాబాను సీబీఐ కోర్టు దోషిగా తేల్చడంతో తలెత్తిన పరిస్థితిని ఎదుర్కోవడంలో లోపాలున్నాయని హర్యానా సీఎం ఖట్టర్ అంగీకరించారు. రాష్ట్రంలోని పరిస్థితిపై జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విధంగా స్పందించారు. ముం దుగానే బాబా అనుచరులపై చర్యలు తీసుకొని ఉంటే పంచకులలో పరిస్థితి ప్రస్తుతం కంటే మరింత ఉద్రిక్తంగా ఉండేదని వ్యాఖ్యానించారు. రెండు రోజుల క్రితమే బస్సు, రైలు సర్వీసులు రద్దు చేసినా బాబా అభిమానులు కొందరు రాష్ట్రంలోకి ప్రవేశించినట్లు ఖట్టర్ చెప్పారు. ఈ హింసాత్మక సంఘటనలు చోటుచేసుకోకుండా ఉండాల్సిందన్నారు. నష్టాన్ని అంచనా వేస్తున్నామని, హైకోర్టు చెప్పినట్లుగా నష్ట పరిహారాన్ని బాబా ఆస్తుల నుంచే రికవరీ చేస్తామని ప్రకటించారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్న కొందరు దోషులను గుర్తించినట్లు చెప్పారు. డేరా బాబా పట్ల ప్రభుత్వం సానుభూతితో ఉందన్న ఆరోపణలను ఆయన కొట్టిపారేశారు. ఇదిలావుండగా, సీబీఐ కోర్టు సోమవారం తీర్పు వెల్లడించనున్న నేపథ్యంలో పంజాబ్‌లో భద్రతను భారీగా పెంచారు.

ఖట్టర్ కుర్చీ పదిలం!

న్యూఢిల్లీ, ఆగస్టు 26: హింసాకాండ నేపథ్యంలో హర్యానా ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌పై అన్నివైపుల నుంచీ ఒత్తిడి పెరుగుతోంది. అయితే బీజేపీ ఆయనకు బాసటగా నిలిచింది. ఖట్టర్ రాజీనామా కోరే అవకాశాలు లేనట్టు తెలుస్తోంది. హింస ప్రజ్వరిల్లిన మూడుగంటల్లోనే రాష్ట్ర ప్రభుత్వం.. పరిస్థితిని అదుపులోకి తెచ్చిందని బీజేపీ ప్రధాన కార్యదర్శి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి అనిల్ జైన్ తెలిపారు.

అవినీతికి శిక్ష!

విశాఖ జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సిబ్బంది మొత్తం బదిలీ

విశాఖపట్నం/విజయనగరం, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): విశాఖ నగరంలోని వన్‌టౌన్ సూపర్‌బజార్ ఆవరణలో ఉన్న జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ప్రక్షాళన చేశారు. ఇక్కడ మొత్తం పది మంది సిబ్బంది విధులు నిర్వహిస్తుండగా, వారిలో తొమ్మిది మందిని బదిలీ చేస్తూ రిజిస్ట్రేషన్ శాఖ డీఐజీ సరోజ నిర్ణయం తీసుకున్నారు. జాయింట్-1 సబ్ రిజిస్ట్రార్ సెలవులో ఉండటంతో ఆ పోస్టుపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. మిగిలిన తొమ్మిది మందిని బదిలీ చేశారు. గురువారం సాయంత్రం వీరికి ఉత్తర్వులు అందించారు. ఈ కార్యాలయంపై తీవ్రమైన అవినీతి ఆరోపణలు రావడంతో ఈ నెల 9న ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కార్యాలయంలో సిబ్బంది, ఇతర వ్యక్తుల వద్ద రూ.2.21 లక్షల నగదు లభించింది. జాయింట్-1 సబ్ రిజిస్ట్రార్ రత్నకుమార్ డాక్యుమెంట్లు భద్రపరిచే పెట్టెలో లంచాలు ఇవ్వకపోవడంతో రిజిస్టర్ చేయకుండా ఆపేసిన డాక్యుమెంట్లతోపాటు నగదు కూడా లభించింది. అటెండర్ వద్ద రూ.70 వేలు, స్టాంపు వెండర్ సత్యనారాయణ వద్ద రూ.50 వేలు లభించాయి. ఈ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రారే కాకుండా అటెండర్ నుంచి సీనియర్ అసిస్టెంట్ వరకు అంతా ప్రతి పనికీ ఓ రేటు పెట్టి వసూలు చేస్తున్నారనే విషయం వెల్లడి కావడంతో వారిపై రిజిస్ట్రేషన్ శాఖ డీఐజీ చర్యలు తీసుకున్నారు.

అక్కడ పనిచేయలేను..!

లంచం తీసుకుంటూ ఏసీబీకి దొరికిపోయిన సబ్ రిజిస్ట్రార్ రత్నకుమార్ ఒకటి రెండు రోజులు కార్యాలయానికి వచ్చి ఆ తర్వాత 10 రోజులు సెలవు పెట్టేశారు. తాజాగా సెప్టెంబరు 10 వరకు సెలవు పొడిగించినట్లు సమాచారం. ఆయన స్థానంలో డిప్యుటేషన్‌పై జాయింట్-2గా పనిచేస్తున్న బసవేశ్వరరావును నియమించారు. అయితే.. తాను అక్కడ విధులు నిర్వహించలేనంటూ ఆయన కూడా సెలవు పెట్టేశారు.

సర్వే ఇన్‌స్పెక్టర్‌పై వేటు

విశాఖపట్నం భూ రికార్డుల ట్యాంపరింగ్‌లో ముఖ్య సూత్రధారిగా భావిస్తున్న పార్వతీపురం సర్వే ఇన్‌స్పెక్టర్ గేదెల గణేష్‌ను సస్పెండ్ చేస్తూ కమిషనర్ ఆఫ్ లాండ్ రికార్డ్స్ ఉత్తర్వులు జారీ చేశారు. గణేష్‌ను పోలీసులు అరెస్టు చేసిన తర్వాత 48 గంటల పాటు కోర్టు కస్టడీలో ఉన్న కారణంగా సస్పెండ్ చేశారు. ఈయనను హైదరాబాద్‌లో ఈనెల 13న అదుపులోకి తీసుకుని అనంతరం అరెస్టు చూపించారు.

ఆంధ్రజ్యోతి స్పోర్ట్స్
విజయవాడ ఆదివారం 27 ఆగస్టు 2017

క్వార్టర్స్‌లో శ్రీకాంత్ ఓటమి



పురుషుల సింగిల్స్‌లో పతకంపై ఆశలు రేపిన 8వ సీడ్ కిడాంబి శ్రీకాంత్ క్వార్టర్స్‌లోనే నిష్క్రమించాడు. క్వార్టర్స్ మ్యాచ్‌లో శ్రీకాంత్ 14-21, 18-21తో టాప్ సీడ్ సన్ వాన్ హో (కొరియా) చేతిలో పరాజయం పాలయ్యాడు. ఈ ఓటమితో శ్రీకాంత్ 13 మ్యాచ్‌ల వరుస విజయాలకు బ్రేక్ పడింది.

మెరుగైన ప్రదర్శనే చేశా

మొదటి గేమ్ నెగ్గినా.. మ్యాచ్‌ను చేజార్చుకోవడం బాధగా ఉంది. మొత్తం మీద గాయం నుంచి కోలుకుని రీఎంట్రీ తర్వాత సెమీస్ చేరడమంటే సంతోషంగానే ఉంది. నా వరకు నేను మెరుగైన ప్రదర్శన చేశా. నా ఆట తీరుతో సంతృప్తిగా ఉన్నా. తొలి గేమ్ తర్వాత ఒకుహరా సుదీర్ఘ ర్యాలీలు ఆడి పాయింట్లు నెగ్గడంతోపాటు మ్యాచ్‌లోకి వచ్చింది.

- సైనా నెహ్వాల్

వరల్డ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్స్‌లో మరోసారి ఫైనల్‌కు చేరాలన్న సైనా నెహ్వాల్ కల నెరవేరలేదు. గతంలో రజతం సాధించిన సైనా.. ఈసారి కాంస్యంతోనే సరిపెట్టుకుంది. సెమీస్‌లో జపాన్ షట్లర్ ఒకుహరా చేతిలో సైనా పోరాడి ఓడింది. రియో రజత పతక విజేత పీవీ సింధు కూడా సెమీస్ చేరి మరో పతకాన్ని ఖాయం చేసుకుంది. కాగా, పురుషుల సింగిల్స్‌లో భారత షట్లర్ల కథ ముగిసింది. ఇండోనేసియా, ఆస్ట్రేలియన్ ఓపెన్ సూపర్ సిరీస్‌లు నెగ్గి మంచి ఫామ్‌లో ఉన్న శ్రీకాంత్ క్వార్టర్స్‌లో ఓడి ఇంటిముఖం పట్టాడు.

ఈ సారి కాంస్యమే!

సెమీస్‌లో ఓడిన సైనా..
అయినా కాంస్యం సొంతం
ప్రపంచ బ్యాడ్మింటన్‌లో రెండో పతకం



సైనా నెహ్వాల్

గ్లాస్గో: ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్స్‌లో భారత ఏస్ షట్లర్ సైనా నెహ్వాల్ కాంస్యంతో సంతృప్తి పడింది. మహిళల సింగిల్స్ సెమీఫైనల్ మ్యాచ్‌లో జపాన్ ప్లేయర్ నజొమి ఒకుహరా చేతిలో సైనా ఓడింది. రెండేళ్ల క్రితం జకర్తాలో రజతం సాధించిన సైనా.. ఈ మ్యాచ్‌లో స్వరశక్తులనూ ధారపోసింది. కానీ క్వార్టర్స్‌లో డిఫెండింగ్ చాంప్ కరోలినా మారిన్ (స్పెయిన్)కు షాకిచ్చిన ఒకుహరా.. మరోసారి తన పోరాటపటిమతో మ్యాచ్‌ను మలుపుతిప్పి ఫైనల్‌కు దూసుకెళ్లింది. అంతేకాకుండా వరల్డ్ చాంపియన్‌షిప్‌లో తుదిపోరుకు చేరిన తొలి జపాన్ షట్లర్‌గా రికార్డు సృష్టించింది. శనివారం జరిగిన సెమీఫైనల్లో సైనా 21-12, 17-21, 10-21తో ఒకుహరా చేతిలో పోరాడి ఓడింది. గంటా 14 నిమిషాల పాటు సాగిన మ్యాచ్‌లో తొలి గేమ్‌ను అలవోకగా నెగ్గిన నెహ్వాల్.. రెండో గేమ్ చివర్లో తడబడి ఆ గేమ్‌ను చేజార్చుకుంది. గతంలో ఏడు ముఖాముఖి పోరుల్లో సైనా 6 సార్లు ఒకుహరాపై పైచేయి సాధించింది. ఇదే ఆత్మవిశ్వాసంతో నెహ్వాల్ బరిలోకి దిగింది. కానీ జపాన్ ప్లేయర్ వేగవంతమైన ర్యాలీలతోపాటు క్రాస్ కోర్టు షాట్‌లు, స్మాష్‌లతో విరుచుకుపడింది. వీటన్నింటికీ తన రిటర్న్‌లతో నేర్పుగా సమాధానమిచ్చిన సైనా తొలి గేమ్‌లో 9-3తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. అదే జోరుతో 11-5తో బ్రేక్‌కు వెళ్లింది. సుదీర్ఘ ర్యాలీలతో వరుసగా పాయింట్లు సాధించిన సైనా 17-10తో మరింత ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. 18-10తో ఉన్న సమయంలో ఒకుహరా రెండు నెట్ పాయింట్లు సాధించి గేమ్‌లోకి వచ్చేందుకు ప్రయత్నించింది. కానీ ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశం ఇవ్వని సైనా బాడీ స్మాష్‌తో 21-12తో తొలి గేమ్‌ను తన ఖాతాలో వేసుకుంది.

రెండో గేమ్‌లో తడబాటు..

కోర్టులు మారిన తర్వాత సైనా కొంత వెనుకబడడంతో నజొమి 4-0తో ముందంజ వేసింది. వరుసగా పాయింట్లు సాధిస్తూ 8-4తో ఆధిక్యంలోకి దూసుకెళ్లే ప్రయత్నం చేసింది. కానీ కొన్ని వైడ్‌షాట్లు ఆడడంతో పుంజుకున్న సైనా 9-9తో స్కోరు సమం చేసింది. తర్వాత ఆటలో వేగాన్ని పెంచిన నజొమి 14-11తో పైచేయి సాధించింది. అయితే పట్టువదలని నెహ్వాల్ 15-15తో స్కోరు సమం చేసింది. ఆపై 17-16తో ముందంజ వేసిన ఒకుహరా వరుసగా పాయింట్లు సాధిస్తూ రెండో గేమ్‌ను నెగ్గింది. నిర్ణాయక మూడో గేమ్‌ను ఆశావహంగా ఆరంభించిన సైనా 3-1తో ఆధిక్యం సాధించింది. కానీ ర్యాలీలతో విరుచుపడిన ఒకుహరా.. వరుసగా ఐదు పాయింట్లతో 6-3తో దూసుకెళ్లింది. ఈ దశలో నియంత్రణ కోల్పోయిన సైనా వైడ్ షాట్లతోపాటు నెట్ వద్ద తప్పిదాలతో పాయింట్లు సాధించిన నజొమి 10-3తో నిలిచింది. ఆపై 16-7తో భారీ ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఈ దశలో సైనా పోరాడాలని ప్రయత్నించినా.. సాధ్యం కాలేదు. నెహ్వాల్ వైడ్‌షాట్‌తో మ్యాచ్ పాయింట్‌పై నిలిచిన ఒకుహరా.. బేస్‌లైన్ వద్ద మరో పాయింట్ నెగ్గి మ్యాచ్‌ను ముగించింది. కాగా, క్వార్టర్స్‌లో సైనా 21-19, 18-21, 21-15తో క్రిస్టి గిల్మోర్ (స్కాట్లాండ్)పై చెమటోడ్చి నెగ్గింది.

చెన్ లాంగ్‌కు షాక్..

పురుషుల సింగిల్స్‌లో సెమీఫైనల్లో రియో చాంపియన్ చెన్ లాంగ్ పరాజయం పాలయ్యాడు. సెమీస్‌లో చెన్ లాంగ్ 9-21, 10-21తో విక్టర్ అక్సెల్సన్ (డెన్మార్క్) చేతిలో ఓడాడు.

సెమీస్‌లో సింధు..

రియో ఒలింపిక్ పతక విజేత పీవీ సింధు సెమీస్ చేరి భారత్‌కు కనీసం కాంస్యాన్ని ఖరారు చేసింది. క్వార్టర్స్‌లో సింధు 21-14, 21-9తో సన్ యూ (చైనా)పై వరుస గేముల్లో విజయం సాధించింది. సింధు మ్యాచ్ ఆరంభం నుంచే దూకుడు ప్రదర్శించింది. తొలి గేమ్‌లో 5-4తో ముందంజ వేసిన సింధు.. బ్రేక్ సమయానికి 11-4తో నిలిచింది. అదే జోరులో 21-14తో తొలి గేమ్ నెగ్గింది. ఇక రెండో గేమ్‌లో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించి 21-9తో గెలిచి సెమీస్‌కు దూసుకెళ్లింది. 2013, 2014ల్లో వరుసగా కాంస్యాలు నెగ్గిన సింధు.. మూడో పతకాన్ని కూడా ఖాయం చేసుకుంది. అయితే, ఈసారి ఫైనల్ చేరాలని ఆమె పట్టుదలతో ఉంది.



గుజరాత్ కింగ్స్‌కు టైటిల్



అహ్మదాబాద్: తొలి అంచె క్యూ స్లామ్ 'ఇండియన్ క్యూ మాస్టర్స్ లీగ్'లో గుజరాత్ కింగ్స్ విజేతగా నిలిచింది. శుక్రవారం జరిగిన ఫైనల్లో గుజరాత్ కింగ్స్ 3-0తో ఢిల్లీ డాన్స్‌పై విజయం సాధించి.. టైటిల్ ఎగరేసుకుపోయింది. గుజరాత్ తరఫున సింగిల్స్‌లో ఆండ్రూ పెజెట్, అలోక్ కుమార్ గెలవగా.. డబుల్స్‌లో పెజెట్-డారియా సిరోతినా జోడీ విజయం సాధించింది. విజేత గుజరాత్ రూ.20 లక్షల ప్రైజ్ మనీ దక్కించుకుంది.

జోష్నకు టైటిల్



గ్రేటర్ నోయిడా: భారత ఏస్ స్క్వాష్ క్రీడాకారిణి జోష్న చిన్నప్ప జాతీయ చాంపియన్‌గా అవతరించింది. శనివారం జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్లో టాప్ సీడ్ జోష్న 11-6, 8-11, 11-2, 11-4తో లక్ష్య రవీంద్రన్‌పై గెలిచి.. కెరీర్‌లో 15వ జాతీయ టైటిల్ కైవసం చేసుకుంది. ఇక పురుషుల సింగిల్స్ తుది పోరులో సౌరవ్ ఘోషల్ 11-8, 11-13, 11-9, 11-6తో మహేష్ మంగౌన్కర్‌పై విజయం సాధించాడు. సౌరవ్‌కు కెరీర్‌లో ఇది 12వ జాతీయ టైటిల్ కావడం విశేషం.

బ్రాత్‌వైట్, హోప్ సెంచరీలు

విండీస్‌కు తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం

లీడ్స్: వెస్టిండీస్ ఆటతీరు గాడినపడినట్టే కనిపిస్తోంది. ఇంగ్లండ్‌తో ఇక్కడ జరుగుతున్న రెండో టెస్ట్‌లో ఆ జట్టు 71 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం సంపాదించింది. ఇంగ్లండ్‌ను మొదటి ఇన్నింగ్స్‌లో 258 పరుగులకే ఆలౌట్ చేసిన వెస్టిండీస్..అనంతరం బ్రాత్‌వైట్ (134), షై హోప్ (147 బ్యాటింగ్) సెంచరీలతో కదం తొక్కడంతో తొలి ఇన్నింగ్స్‌లో శనివారం ఆట ఆఖరికి 5 వికెట్లకు 329 పరుగులు చేసింది. 35 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన విండీస్‌ను బ్రాత్‌వైట్, హోప్ 4వ వికెట్‌కు 246 పరుగులు జోడించి ఆదుకున్నారు. అంతకుముందు.. శుక్రవారం టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్ రోచ్ (4/71), గాబ్రియెల్ (4/51) దెబ్బకు 300 పరుగులలోపే ఆలౌటైంది. బెన్‌స్టోక్స్ (100), కెప్టెన్ జో రూట్ (59) రాణించడంతో ఇంగ్లండ్‌కు ఆ స్కోరైనా సాధ్యమైంది. ఆపై మొదటి ఇన్నింగ్స్ చేపట్టిన వెస్టిండీస్ తొలిరోజు ఆట ఆఖరికి వికెట్ నష్టానికి 19 పరుగులు చేసింది.



షై హోప్

తొలి వన్డేలో ఘన విజయం సాధించిన టీమిండియా రెండో మ్యాచ్‌లో ఓటమి అంచుల్లోంచి అద్భుతంగా గట్టెక్కింది...! అదే జోరులో వన్డే సిరీస్‌నూ ఖాతాలో వేసుకునేందుకు మరో విజయం దూరంలో నిలిచింది..! మూడో మ్యాచ్‌లోనూ నెగ్గి సిరీస్ పట్టేస్తే.. మిగిలిన రెండు మ్యాచ్‌ల్లో మరిన్ని ప్రయోగాలు చేసుకోవచ్చు..! మరోవైపు ఆతిథ్య లంకకు ఇది చావోరేవో పోరు! సిరీస్ ఆశలు సజీవంగా ఉంచుకోవాలంటే.. ఆ జట్టు ఈ మ్యాచ్‌లో గెలిచి తీరాల్సిందే..! మరి గత పోరులో భారత్‌ను ఓడించినంత పనిచేసి.. ఏకపక్షంగా సాగుతున్న ఆటలో ఆసక్తి రేపిన ఆ జట్టు.. గెలిచి సిరీస్‌లో నిలుస్తుందో లేదో చూడాలి..!

సిరీస్‌పై గురి



సోనీ సిక్స్, డీడీ నేషనల్‌లో మ. 2:30 నుంచి

- ఉత్సాహంలో భారత్
- శ్రీలంకకు చావోరేవో
- నేడు మూడో వన్డే

పల్లెకెలె: వరుసగా రెండు వన్డేలు నెగ్గిన ఉత్సాహంలో ఉన్న టీమిండియా సిరీస్‌ను ఖాతాలో వేసుకునేందుకు రెడీ అయింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా ఆతిథ్య శ్రీలంకతో ఆదివారం జరిగే మూడో వన్డేలో భారత్ ఫేవరెట్‌గా బరిలోకి దిగనుంది. ఇప్పటికే 2-0తో ఆధిక్యంలో ఉన్న కోహ్లీసేన ఇక్కడే సిరీస్ పట్టేసి మిగతా రెండు మ్యాచ్‌ల్లో కుర్రాళ్లకు అవకాశం ఇవ్వాలని చూస్తోంది. ఇదే మైదానంలో జరిగిన రెండో మ్యాచ్‌లో భారత్ 131/7 స్కోరుతో ఓటమి ప్రమాదాన్ని తప్పించుకొని పర్యటనలో అజేయంగా కొనసాగుతోంది. ఇక లంక కెప్టెన్ తరంగ, ఓపెనర్ గుణతిలక సేవలు కోల్పోయింది. గుణతిలకకు గాయం కాగా, స్లో ఓవర్‌రేట్ కారణంగా కెప్టెన్ తరంగపై ఐసీసీ రెండు మ్యాచ్‌ల సస్పెన్షన్ వేటు వేయడం ఆతిథ్య జట్టును దెబ్బ తీసింది.

ప్రయోగం కొనసాగిస్తారా..

రెండు రోజుల విరామం అనంతరం మళ్లీ ఇదే మైదానంలో బరిలోకి దిగుతున్న భారత్ విజయ జోరు కొనసాగించాలని చూస్తోంది. అయితే, గత మ్యాచ్‌లో లాగే ప్రయోగాలు కొనసాగిస్తుందా లేదా చూడాలి. ఫీల్డింగ్ కోచ్ ఆర్ శ్రీధర్ అయితే ప్రయోగాలు కొనసాగిస్తామని స్పష్టం చేశాడు. ఈ మ్యాచ్‌లో నెగ్గితే తర్వాతి రెండు వన్డేల్లో స్వేచ్ఛగా ప్రయోగాలు చేసుకునే వీలుంటుంది. ఇక, తుది జట్టు విషయానికొస్తే మోకాలి గాయంతో గత మ్యాచ్ మధ్యలోనే మైదానాన్ని వీడిన హార్దిక్ పాండ్యా ఆడేది అనుమానంగా మారింది. గాయం చిన్నదే అని, అతను ఫిట్‌నెస్‌తో ఉన్నాడని మేనేజ్‌మెంట్ చెబుతోంది. అయినా.. అతణ్ణి ఆడించి రిస్క్ తీసుకోకూడదని భావిస్తే మాత్రం కుల్దీప్ యాదవ్, శార్దూల్ ఠాకూర్‌లో ఒకరు తుది జట్టులోకి వచ్చే చాన్స్ ఉంది. మనీష్ పాండే మరోసారి బెంచ్‌కు పరిమితం కాక తప్పదు. **గాడిలో పడేనా..**

గత మ్యాచ్‌లో భారత్‌కు గట్టి పోటీ ఇవ్వడం లంక జట్టులో ఆత్మవిశ్వాసం నింపేదే. తక్కువ స్కోరును కాపాడుకునే ప్రయత్నంలో ధనంజయ అసాధారణ స్పెల్ మ్యాచ్ గమనాన్ని మార్చేసింది. లంక అదే ఊపు కొనసాగించి ఉంటే ఫలితం వారికి అనుకూలంగా వచ్చి ఉండేది. అయితే ఓడినా.. పోటీ ఇచ్చామన్న సంతృప్తితో ఈ మ్యాచ్‌కు సిద్ధమైన ఆ జట్టుకు అంతలోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. గత మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తూ భుజానికి గాయం కావడంతో ఓపెనర్ గుణతిలక కనీసం పది రోజులు ఆటకు దూరమయ్యాడు. ఇక, స్లో ఓవర్ రేట్ కారణంగా కెప్టెన్ తరంగపై రెండు వన్డేల నిషేధం పడింది. దాంతో, దూకుడుగా ఆడే దినేష్ చాందిమల్ జట్టులోకి వచ్చాడు. తరంగ లేకపోవడంతో వైస్ కెప్టెన్ చమర కపుగెదర జట్టును నడిపించనున్నాడు. ఇక, గుణతిలక స్థానంలో జట్టులోకొచ్చిన లాహిరు తిరిమన్నె.. మరో ఓపెనర్ నిరోషన్ డిక్‌వెలాతో ఇన్నింగ్స్ ఆరంభించే అవకాశం ఉంది. మాజీ సారథి మాథ్యూస్ నుంచి లంక భారీ ఇన్నింగ్స్ ఆశిస్తోంది. ఇక, రెండో వన్డేలో అద్భుత ప్రదర్శన చేసిన ధనంజయపై ఇప్పుడు అందరి దృష్టి ఉంది. కానీ, సీనియర్ పేసర్ మలింగతో పాటు మిగతా బౌలర్లు పూర్తిగా విఫలమయ్యారు. ఏ ఒక్కరి ప్రదర్శనతోనో విజయం సాధించలేమని లంకకు గత మ్యాచ్‌లో తెలిసొచ్చింది.

జట్లు (అంచనా)

భారత్: రోహిత్, ధవన్, కోహ్లీ, రాహుల్, కేదార్, ధోనీ (కీపర్), హార్దిక్/ కుల్దీప్/ శార్దూల్, అక్షర్, భువనేశ్వర్, చాహల్, బుమ్రా.

శ్రీలంక: డిక్‌వెలా (కీపర్), తిరిమన్నె, కుశాల్ మెండిస్, చాందిమల్, మాథ్యూస్, సిరివర్దన, కపుగెదర (కెప్టెన్), చమీర, ధనంజయ, విశ్వ , మలింగ.

పిచ్/వాతావరణం

పల్లెకెలె పిచ్‌లో ఎలాంటి మార్పులు కనిపించడం లేదు. గత మ్యాచ్‌లో మాదిరిగా పేస్‌తో పాటు స్పిన్నర్లకూ అనుకూలిస్తుంది. క్రీజులో నిలిస్తే పరుగులూ వస్తాయి. ఇక, ఈ మ్యాచ్‌కూ వర్షం అంతరాయం కలిగించే అవకాశం ఉంది. ఆదివారం కొద్దిపాటి వర్షం కురుస్తుందని వాతావరణ శాఖ చెబుతోంది.

నిలుస్తాడా?

- మేవెదర్ X మెక్‌గ్రెగర్ బౌట్ నేడు
- నేటి ఉదయం 9 గంటలకు



మేవెదర్, మెక్‌గ్రెగర్

లాస్‌వెగాస్: పోటీలపరంగా చూసినా, అనుభవం పరంగా చూసినా ఫ్లాయిడ్ మేవెదర్, కానర్ మెక్‌గ్రెగర్‌ల నడుమ ఏమాత్రం పోలికలేదు. అందరి ఫేవరెట్ మేవెదరే. కానీ ఈ పోరుకోసం విశ్వవ్యాప్తంగా కోటాను కోట్లమంది ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అమెరికా మేటి బాక్సర్ ఫ్లాయిడ్ మేవెదర్ జూనియర్, ఐర్లాండ్‌కు చెందిన కానర్ మెక్‌గ్రెగార్‌ల మధ్య లాస్‌వెగాస్‌లో భారత కాలమానం ప్రకారం ఆదివారం ఉదయం 9 గంటలకు 12 రౌండ్ల ఈ సూపర్ వెల్టర్‌వెయిట్ బౌట్ ప్రారంభంకానుంది. 29 ఏళ్ల మెక్‌గ్రెగర్ ప్రస్తుతం అల్టిమేట్ ఫైటింగ్ చాంపియన్‌షిప్ (యూఎఫ్‌సీ) లైట్ వెయిట్ చాంపియన్. మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్ (ఎంఎంఏ)లో తలపడిన అనుభవం ఉంది. ఇక మేవెదర్ జూనియర్ ఐదు వెయిట్ కేటగిరీల్లో ప్రపంచ చాంపియన్. ఈ బౌట్‌తో ఇరువురు బాక్సర్లకు కళ్లు చెదిరే మొత్తం అందనుంది. ఈ ఫైట్ ద్వారా మేవెదర్ రూ. 1200 కోట్లకుపైగా ఆర్జించనుండగా మెక్ గ్రెగర్ రూ.400 కోట్లు దక్కనున్నాయి. కాగా.. పీపీవీ (పే పర్ వ్యూ) ద్వారానే దాదాపు రూ. 640 కోట్ల ఆదాయం రానుందని అంచనా.

ఆన్‌లైన్‌లోనే: ఈ ఫైట్‌ను భారత్ లో ఆన్‌లైన్‌లో మాత్రమే వీక్షించే అవకాశం ఉంది.

website- https://veqta.in/, Android- https://play.google.com/store/apps/details?id=com.app.veqta&hl=en, iOS- https://itunes.apple.com/in/app/veqta.

చేదు అనుభవాలను అధిగమిస్తా

(సానియా మీర్జా)

ఈ ఏడాది ఆఖరి గ్రాండ్‌స్లామ్‌కు సిద్ధమయ్యాను. ప్రొఫెషనల్ టెన్నిస్‌లోకి అడుగుపెట్టి 15 ఏళ్లు అయినా.. ఒక్కసారి వెనుదిరిగి చూస్తే నిన్నగాక మొన్నే ప్రొఫెషనల్‌గా మారాననిపిస్తోంది. 2005నుంచి ఇప్పటివరకూ 49 గ్రాండ్‌స్లామ్‌ల్లో పాల్గొన్నా.. వచ్చేవారం యూఎస్ ఓపెన్ బరిలో దిగనున్న నాలో ఇంకా మునుపటి ఉత్సాహమే కనిపిస్తోంది. టోర్నీ ఆరంభాల్లో ఎదురయ్యే క్లిష్ట పరిస్థితులను ఎలా అధిగమించాలో అనుభవంతో తెలుసుకున్నా. అయినా తీవ్ర పోటీ ఉండే ప్రొఫెషనల్ టెన్నిస్‌లో విజయాలకు గ్యారెంటీ లేదు. ఫలితాల కోణంలో చూస్తే 2017నాకు పెద్దగా అచ్చిరాలేదు. సుదీర్ఘ కెరీర్‌లో అపురూపమైన క్షణాలతోపాటు ఎత్తుపల్లాలూ ఉన్నాయి. ఫ్లషింగ్ మెడోస్‌లో నాకు చక్కటి అనుభూతులే ఉన్నాయి. చైనా పార్ట్‌నర్ షువాయ్ పెంగ్‌తో ఈసారి ఇక్కడ ఉత్తమ ఫలితం సాధించి ఈ సీజన్ చేదు అనుభవాలను అధిగమించగలనని ఆశిస్తున్నా. -(టీసీఎం)





తరంగపై 2 వన్డేల నిషేధం

పల్లెకెలె: స్లో ఓవర్ రేటు కారణంగా శ్రీలంక వన్డే కెప్టెన్ ఉపుల్ తరంగ రెండు మ్యాచ్‌ల నిషేధానికి గురయ్యాడు. భారత్‌తో రెండో వన్డేలో శ్రీలంక నిర్ణీత సమయానికి మూడు ఓవర్లు వెనకబడింది. దీంతో ఐసీసీ తరంగపై రెండు వన్డేల నిషేధం విధించింది. ఇటీవల చాంపియన్స్ ట్రోఫీలోనూ తరంగ స్లో ఓవర్ రేటు కారణంగా రెండు మ్యాచ్‌ల సస్పెన్షన్‌కు గురయ్యాడు.

ముంబా పరాజయం

ముంబై: ప్రొ కబడ్డీ లీగ్‌లో సొంతగడ్డపై యు ముంబాకు వరుసగా రెండో పరాజయం ఎదురైంది. శనివారం ఉత్కంఠ భరితంగా జరిగిన మ్యాచ్‌లో పుణెరి పల్టన్ 26-24తో యు ముంబాపై నెగ్గింది. పుణెరి ప్లేయర్ దీపక్ నివాస్ హుడా 7 రైడ్ పాయింట్లు సాధించాడు. ఇరు జట్లూ చెరోసారి ఆలౌటయ్యాయి. ఆరంభం నుంచి ముంబా ఆధిక్యంలో కొనసాగినా.. పుణె అద్భుతంగా పుంజుకుని విజయం సాధించింది. దీపక్ రైడ్‌తో పుణె ఖాతా తెరిచింది. కానీ ఫస్టాఫ్ 10 నిమిషాలు ముగిసే సరికి ముంబా 6-4తో ఆధిక్యంలో నిలిచింది. చివరి ఏడు నిమిషాల్లో కెప్టెన్ అనూప్ కుమార్ రైడ్‌తో ముంబా 11-4 మంచి ఆధిక్యం సాధించింది. అదే జోరుతో 15-9తో ఫస్టాఫ్ ముగించింది. అయితే సెకండాఫ్‌లో పుణె పుంజుకుంది. ముంబా రైడర్లు ఎక్కువగా ఖాళీ చేతులతో రాగా.. పుణె ఒక్కొక్క పాయింట్ సాధిస్తూ అంతరాన్ని తగ్గించింది. దీపక్ రైడ్‌తో స్కోరు 23-23తో సమమైంది. ముంబా ప్లేయర్ కాశీలింగ్‌ను పట్టేయడంతో పుణె 24-23తో తొలిసారి పైచేయి సాధించింది. చివర్లో పుణె రెండు పాయింట్లు సాధించి మ్యాచ్‌లో నెగ్గింది. మరో మ్యాచ్‌లో పట్నా పైరేట్స్ 35-24తో తమిళ్ తలైవాస్‌పై గెలిచింది. పట్నా రైడర్ మోనూ గోయత్ 11 పాయింట్లతో అదరగొట్టాడు.



ప్రొ కబడ్డీలో నేటి మ్యాచ్‌లు

బెంగాల్ X బెంగళూరు
రాత్రి 8.గం

యు ముంబా X ఢిల్లీ
రాత్రి 9.గం

*Printed and Published by **Koganti Venkata Seshagiri Rao** on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda Press, Andhra Jyothi Buildings, Survey No: 70/1 & 2, Vedurupavuluru Village, Mustabad Gramapanchayathi, Gannavaram Mandal, Krishna District, PIN : 521 107*
Editor : K. Srinivas,** RNI No:3470/1960, **Managing Director : Vemuri Radha Krishna, Founder : K.L.N. Prasad.